జ్ఞాన సిద్ధాంతం
రూ॥200/-
పేజీలు:210

నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
PRAJAPAKSHAM ★

నీట్ కేసులో మరొకరి అరెస్టు
ఐదేళ్ళలో రెట్టింపు వాణిజ్యమే లక్ష్యం 07
సాంకేతిక రంగంలో భారత్– స్వీడన్ బృహత్తర ప్రణాళిక
బిజెపికి దూరదృష్టి లోపించింది

సంపుటి 09, సంచిక: 169 | మంగళవారం | 19-05-2026 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00



## వర్షాలు... వడగాలులు

- రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, ఈదురు గాలులతో వానలు
- 44 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం : ఐఎండి

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందన్నారు. ఈనెల 18 నుంచి 21 వరకు భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, రంగారెడ్డి, హైదరాబాద్, తరువాయి 12లో



## అప్పు ఇచ్చిన 8 మంది హత్యకు ప్లాన్!

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ జంట హత్యల కేసులో విస్తుపోయే విషయాలు

హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ జంట హత్యల కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. నిందితుల విచారణలో పలు విస్తుగొలిపే విషయాలు వెలుగులోకి వచ్చాయి. తమకు అప్పు ఇచ్చిన 8 మందిని చంపేందుకు కరీమా బేగం ప్లాన్ చేసింది. చంపాలని ప్లాన్ చేసిన 8 మందిలో ఇద్దరిని కరీమా బేగం దంపతులు ఇప్పటికే చంపేశారు. మరో ఆరుగురిని కూడా మర్డర్ చేసేందుకు ఫామ్‌హౌస్‌కు పిలిచారు. వారు అక్కడికి వెళ్లకపోవడంతో ప్రాణాలు దక్కాయి. ఇద్దరు మహిళల హత్య ఘటన తరువాయి 8లో

## ధాన్యం కొనుగోళ్లలో
# మందగమనం



- గత ఏడాది మే రెండవ వారానికి 54.18 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు
- ఈ ఏడాది మాత్రం 40.03 లక్షల మెట్రిక్ టన్నులే సేకరణ
- లారీలు రాక దిగుమతి కాక నిలిచిన కొనుగోళ్లు
- అకాల వర్షంతో రైతులకు కష్టాలు
- ధాన్యం త్వరగా సేకరించాలని రోడ్డెక్కిన అన్నదాత

ప్రజాపక్షం/హైదరాబాద్

గత ఏడాదితో రబీ సీజన్‌తో పోల్చితే ఈసంవత్సరం ధాన్యం కొనుగోళ్లు ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. 2024–25 రబీలో మే 18 నాటికి 54.18 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు కాగా, ఈ ఏడాది ఇదే తేదీ నాటికి కేవలం 40.03 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. ఇది గత ఏడాది పోల్చితే 14.45 లక్షల మెట్రిక్ టన్నులు కావడం గమన్హారం. ఈ ఏడాది 30 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలు, 60 మెట్రిక్ లక్షల టన్నులు దొడ్డు రకం, మొత్తం 90లక్షల మెట్రిక్ టన్నులను ధాన్యాన్ని సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ధేశించుకుంది. ఈ లక్ష్యం మేరకు కొనుగోళ్ళు ప్రక్రియ మరింత వేగవంతంగా కొనసాగాల్సి ఉండగా ఆ దిశగా మా త్రం ముందుకు సాగడం లేదు. ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యంలో కేవలం 45 శాతం మాత్రమే ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూరైంది. కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో రాష్ట్రంలో పలు చోట్ల రైతులు రోడ్డెక్కి ధర్నాలు, నిలరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఆకాల వర్షాలతో ధాన్యాన్ని రక్షించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. లారీలు రాక కొనుగోళ్లు నిలిచిపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి తరువాయి 8లో

## దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులే వెన్నెముక

- వారిని ఓటు బ్యాంకుగా చూడొద్దు
- ధాన్యం సేకరణలో బిజెపి వ్యాఖ్యలపై మంత్రి తుమ్మల మండిపాటు



ప్రజాపక్షం/హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపై అవలంబిస్తున్న విధానాలు రైతుల పాలిట శాపంగా మారుతున్నాయని,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి నాయకుల వ్యాఖ్యల పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం స్పందించారు. రైతులను ఓటు బ్యాంకుగా కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా చూడాల్సిన అవసరముందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, మార్కెట్ భరోసా,దిగుమతుల నుంచి రక్షణ, ఉత్పత్తి వ్యయాల నియంత్రణ వంటి అంశాల్లో కేంద్రం సమగ్ర దృష్టితో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ఒక్క వరి ధాన్యానికి మాత్రమే పరిమితం చేస్తూ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి కేంద్ర మంత్రులు పదేపదే కేంద్రమే ధాన్యం సేకరిస్తోంది, అందుకు అయ్యే ఖర్చు మొత్తాన్ని కేంద్రమే భరిస్తోంది అంటూ ప్రచారం చేయడం తరువాయి 8లో

## ఉపా కేసుల్లోనూ
# బెయిలే రూల్...

జైలు మినహాయింపు: సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ : ఉగ్రవాద నిరోధక చట్టం యుఎపిఎ (ఉపా) కేసుల్లో కూడా బెయిలే రూల్, జైలు మినహాయింపు అనే రాజ్యాంగ సూత్రం వర్తిస్తుందని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. జమ్ముకశ్మీర్‌కు చెందిన నార్కో టెర్రర్ కేసు నిందితుడు సయ్యద్ ఇఫ్తిఖార్ అంద్రాబీకి బెయిల్ మంజూరు చేస్తూ ఆ వ్యాఖ్యలు చేసింది. ఉపా కింద కఠిన నిబంధనలు ఉన్నప్పటికీ, విచారణ ఆలస్యం పేరుతో వ్యక్తిని నిరవధికంగా జైలులో ఉంచలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. అంద్రాబీ తన పాస్‌పోర్ట్‌ను సమర్పించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి స్థానిక పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) 2020లో నమోదు చేసింది. ఉపాతో పాటు ఐపిసి వివిధ సెక్షన్ల కింద కేసు నమోదైంది. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు పెట్టుకుని, డ్రగ్స్ స్మగ్లింగ్ ద్వారా వచ్చిన డబ్బును ఉగ్ర కార్యకలాపాలకు వినియోగించారనే ఆరోపణలు తరువాయి 12లో




## ప్రపంచస్థాయి సాంకేతికతతో..
## విపత్తు రక్షణ వ్యవస్థ బలోపేతం

- ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్' కీలకం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, ఆస్తి నష్టాన్ని తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ హెచ్‌ఎండిఏ గ్రౌండ్స్ వద్ద నిర్వహించిన భారీ మాక్ డ్రిల్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న తరువాయి 12లో



## యాదగిరిగుట్ట దేవస్థానానికి
# 'పాలక' గ్రహణం!

● ప్రజా ప్రభుత్వం ఏర్పడి 30 నెలలవుతున్నా పూర్తి స్థాయి పాలక మండలిపై అడుగు ముందుకు పడని వైనం ● టిటిడి తరహా బోర్డు ఏర్పాటుపై నివేదికలొచ్చినా నిర్ణయం శూన్యం? ● గత బిఆర్ఎస్‌ప్రభుత్వ హయాంలోనూ అదే నిర్లక్ష్యం..

ప్రజాపక్షం/యాదాద్రి

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి 'పాలక' కష్టాలు వీడటం లేదు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరి దాదాపు 30 నెలలు కావస్తున్నా.. ఇంతవరకు ఆలయానికి పూర్తిస్థాయి పాలకమండలిని నియమించకపోవడంపై భక్తులు, స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. తిరుమల తిరుపతి దేవస్థానం ( టిటిడి ) తరహాలో యాదగిరిగుట్టకు స్వతంత్ర హోదా కలిగిన శక్తివంతమైన పాలకమండలిని ఏర్పాటు చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించినప్పటికీ.. ఆ దిశగా ఇప్పటివరకు ఎలాంటి ముందడుగు పడకపోవడం గమనార్హం. కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్ట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. టిటిడి బోర్డు తరహాలోనే ఇక్కడ కూడా పాలకమండలిని ఏర్పాటు చేసేందుకు వీలుగా.. ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ దేవాలయాల నిర్వహణ తీరును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. దీనిపై సమగ్ర అధ్యయనం చేసిన అధికారులు ముఖ్యమంత్రికి నివేదికలు కూడా అందజేసినట్లు సమాచారం. అయితే, నివేదికలు చేతికి అందినా, బోర్డు ఏర్పాటు ప్రకటన మాత్రం కాగితాలకే పరిమితమైంది.

### గత ప్రభుత్వంలోనూ అదే తీరు..

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యాదగిరిగుట్టను 'యాదాద్రి'గా మార్చి, సుమారు 1200 కోట్ల రూపాయల భారీ వ్యయంతో ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టారు. అయితే, ఆ సమయంలోనూ అప్పటి ప్రభుత్వం శాశ్వత పాలకమండలిని ఏర్పాటు చేయలేదు. యాదాద్రి టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ ( వైటిడిఏ) ని ఏర్పాటు చేసి, దానికి అప్పటి సిఎం కెసి ఆర్ చైర్మన్‌గా వ్యవహరిస్తూ పనులను పర్యవేక్షించారు. నిర్మాణం పూర్తయినా నిరంతర పర్యవేక్షణ, భక్తుల సౌకర్యార్థం నిర్ణయాలు తీసుకునే 'పాలకమండలి' లేకపోవడం అప్పట్లోనూ, ఇప్పట్లోనూ పెద్ద లోటుగా మారింది. దీంతో పాలకుల నిర్లక్ష్యం, బోర్డు లేకపోవడం వల్ల కొండపై మౌలిక సదుపాయాల కల్పన అస్తవ్యస్తంగా మారింది. శని, ఆదివారాలు, సెలవు దినాల్లో వేలాదిగా తరలివచ్చే భక్తులు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రతకు తరువాయి 12లో

## దేశ రక్షణ కోసం
# పోరుకు క్యూబన్లు సిద్ధం



దౌర్జన్యానికి దిగితే అమెరికాతో చర్చలుండవు
పోరాటం,ప్రాణ త్యాగాలకు సిద్ధం : సిఎన్ఎన్ కథనం

హవానా: క్యూబా రిపబ్లిక్ మాజీ అధ్యక్షుడు, క్యూబా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ మొదటికార్యదర్శి (2011–2021) రౌల్ కాస్ట్రో (94)పై క్రిమినల్ కేసులు మోపి అరెస్టు చేసేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తే అమెరికాను ప్రతిఘటించేందుకు, దేశ రక్షణపోరుకు క్యూబన్లు సన్నద్ధమవుతున్నారని సిఎన్ఎన్ వార్తాసంస్థ ఒక కథనం ప్రచురించింది. "క్యూబా వృద్ధనేత, ఫైడల్ కాస్ట్రో సోదరుడు రౌల్ కాస్ట్రోపై అమెరికా అభియోగ పత్రాలను సిద్ధం చేస్తుందని ఇటీవలికాలంలో వస్తున్న వదంతుల నేపథ్యంలో అనేకమంది క్యూబా ఉన్నతాధికారులు నాతో మాట్లాడారు, వారు చెప్పిన సమాచారం ప్రకారం ఒకవేళ నిజంగా రౌల్ కాస్ట్రోపై అభియోగపత్రాలు మోపి, వెనిజులా అధ్యక్షుడు నికొలస్‌పట్ల ప్రవర్తించిన విధంగా ఏదైనా చేయాలనుకుంటే ఇక చర్చల ప్రక్రియ తరువాయి 12లో

### క్యూబా–, ఉక్రేన్ సమస్యలపై నేడు
## పుతిన్–జిన్‌పింగ్ చర్చ

నిర్ణీత ప్రకారం మంగళవారం నుండీ చైనాలో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటన సందర్భంగా క్యూబా సమస్యపైనే ప్రధానంగా షీ జిన్‌పింగ్ (చైనా అధ్యక్షుడు)తో చర్చలు జరుగుతాయ ని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్‌ను ఉటంకిస్తూ టాస్‌వార్తాసంస్థ సోమవారం ప్రకటించింది. క్యూబాలో పరిస్థితులు రోజు రోజుకూ దిగజారిపోతున్నాయని, అమెరికా ఆంక్షలు,బెదిరింపులు, క్యూబా విప్లవనేత ఫైడల్ కాస్ట్రో సోదరుడు, మాజీ అధ్యక్షుడు రౌల్ కాస్ట్రోపై క్రిమినల్ కేసులు బనాయించేందుకు జరుగుతున్న ప్రయత్నాలతోపాటు ఉక్రేన్‌లో యుద్ధం గురించి కూడా పుతిన్–జిన్‌పింగ్ ప్రధానంగా చర్చిస్తారని పెస్కోవ్ చెప్పారు.

## యువశక్తే దేశ భవిష్యత్తుకు పునాది

- క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- ఎల్‌బిస్టేడియంలో యువజన, క్రీడా వారోత్సవాలు ప్రారంభం

03

## నక్సల్స్ రహిత దేశంగా మారుస్తాం

- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా
- తెలంగాణను నక్సల్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దిన పోలీసు అధికారులకు సన్మానం



## కేరళ సిఎంగా సతీశన్ ప్రమాణం

మరో 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం

- హాజరైన కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్, ప్రియాంక, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ తొలి కేబినెట్ నిర్ణయం



తిరువనంతపురం : కేరళలో యుడిఎఫ్ ప్రభుత్వం కొలువుదీరింది. దశాబ్ద కాలంగా అధికారానికి దూరంగా కూటమి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో సోమవారం ముఖ్యమంత్రిగా వడస్సెరి దామోదర మీనన్ సతీశన్ ప్రమాణం స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి రేసులో ఉన్న రమేష్ చెన్నితలతో సహా, ఆయన మంత్రివర్గంలోని 20 మంది సభ్యులు కూడా తిరువనంతపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ వీరితో పదవీ ప్రమాణం చేయించారు. యుడిఎఫ్ కూటమిలో తరువాయి 8లో

## యువత, కార్యకర్తలపై సిజెఐ వ్యాఖ్యలు దారుణం

- నిరుద్యోగ యువతను బొద్దింకలు,పరాన్నజీవులుగా పోల్చడం
- తీవ్ర అభ్యంతరకరం, అమానవీయ చర్య
- ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ ఖండన



న్యూఢిల్లీ: దేశంలో యువతరాన్ని, కార్యకర్తలను అవమానపరచేవిధంగా భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన అగౌరవకరమైన వ్యాఖ్యలను ఎఐటియుసి తీవ్రంగా ఖండించింది. బొద్దింకలు, పరాన్నజీవులు అంటూ అత్యంత అమర్యాదకరంగా, అవమానించే రీతిలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు నిరుద్యోగ యువత, కార్యకర్తలలో ఉన్న చురుకైన వర్గాలను దెబ్బతీశాయని విమర్శించింది. కార్మికవర్గ ప్రజలు, కార్మిక సంఘాలకు వ్యతిరేకంగా ఆయన పక్షపాత ధోరణి చూపించడం ఇది కేవలం మొదటిసారి కాదని, ఇదే మొదటి సందర్భం కాదని పేర్కొంది. పారిశ్రామిక వృద్ధి మందకొడిగా తరువాయి 8లో

# కేరళలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం

కేరళం రాజకీయం దేశం మొత్తంమీద విలక్షణమైంది. దీర్ఘకాలంగా కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీల నాయకత్వంలో రెండు కూటముల మధ్య ప్రతి ఐదేళ్లకూ అధికారం మారుతూ (2021 ఎన్నికలు మినహాయింపు – కమ్యూనిస్టుల ఎల్‌డిఎఫ్ వరుసగా రెండవసారి అధికారంలోకి వచ్చింది) పరిపాలన సాగుతున్న రాష్ట్రం. ముస్లిం, క్రైస్తవ మైనారిటీలు బలమైన సంఖ్యలో, రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తుంటారు. 55 శాతం హిందువులు. సెక్యులరిజానికి పెట్టింది పేరు కేరళ. లక్షలమంది కేరళీయులు గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. వారు తమ కుటుంబాకు పంపే విదేశీ మారక ద్రవ్యం రాష్ట్ర ఆదాయ వనరుల్లో ముఖ్యమైన భాగం. వీటన్నింటికీ మించి కమ్యూనిస్టు పార్టీలో చీలిక అనంతరం కూడా ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు కేరళ బలమైన కేంద్రంగా కొనసాగటం మరో విశేషం. రాజకీయ శక్తుల బలాబలాల్లో ఈ తులనాత్మకతే సంకీర్ణ ప్రభుత్వాలు విజయవంతంగా పనిచేయటానికి దోహదం చేస్తున్నదనవచ్చు.

ఈ నేపథ్యంలో తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 140లో 102స్థానాలు గెలుపొందిన కాంగ్రెస్ నాయకత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) ప్రభుత్వ ముఖ్యమంత్రిగా వడస్సెరి దామోదరమీనన్ సతీశన్ సోమవారం ఉదయం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యమంత్రి సహా 21 మంది సభ్యులు గలిగిన మంత్రివర్గం మొత్తం ఒకేసారి ప్రమాణ స్వీకారం చేసింది. ఇది గత 60 ఏళ్ల కేరళ చరిత్రలో మొదటిసారి అంటున్నారు విశ్లేషకులు. మంత్రుల్లో 11మంది కాంగ్రెస్, 5గురు ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (అసెంబ్లీలో రెండవ పెద్ద పార్టీ), కేరళ కాంగ్రెస్, ఆర్‌ఎస్‌పి, కేరళ కాంగ్రెస్(జాకబ్), కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీకి చెందిన ఒక్కొక్కరు ఉన్నారు.

కేరళ రాజకీయ సంస్కృతిని అర్థం చేసుకోవటానికి సతీశన్ ప్రమాణ స్వీకారోత్సవ వేదిక అద్దం పడుతోంది. అత్యధిక రాష్ట్రాల్లో పాలక–ప్రతిపక్ష పార్టీలు ప్రత్యర్థులుగా గాక విరోధులుగా పరిగణించుకుంటూ కనీస మర్యాదలు పాటించని పరిస్థితులు చూస్తున్నాం. కాని ఈ వేదికపై గవర్నర్ రాజేంద్ర అర్లేకర్, ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకరించనున్న సతీశన్, ఇతర మంత్రివర్గ సభ్యులతోపాటు కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ, కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్, తెలంగాణా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖుతోపాటు మాజీ ముఖ్యమంత్రి, కొత్త ప్రతిపక్ష నాయకుడు పినరయి విజయన్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బినయ్ విశ్వం, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ ఆశీనులైనారు. బిజెపి తొలిసారి మూడు అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంది. మరో ఆరు సీట్లలో రెండవస్థానం పొందింది. అంతకుముందు తిరువనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌ను, ఒక ఎంపి స్థానాన్ని గెలుచుకుంది. కేరళలో బిజెపి ఎదుగుదలను ప్రమాదకర పరిణామంగా ప్రజాస్వామ్య పార్టీలు భావిస్తున్నాయి. దేశవ్యాప్తంగా బిజెపి అనునిత్యం కాంగ్రెస్‌ను తీవ్రమైన నిందారోపణలతో దూషిస్తున్నప్పటికీ ఆ పార్టీకి కాంగ్రెస్ పార్లమెంటరీ మర్యాద ఇవ్వటం హర్షించదగింది. ఇదీ ఈ దేశానికి అవసరమైన రాజకీయ సంస్కృతి.

అయితే ముఖ్యమంత్రి పదవికి కాంగ్రెస్ అధిష్టానం సతీశన్ ఎంపిక చేయటంలో జరిగిన జాప్యం అపార్థాలకు దారితీసినప్పటికీ, చివరకు మిత్రపక్షాలతోపాటు ప్రజల అభిప్రాయం కూడా పరిగణనలోకి రావటం విశేషం. సతీశన్‌కు ఐయుఎంఎల్ ముందుగా తోడ్పాటు ప్రకటించింది. అయినా 10 రోజుల పాటు జరిగిన జాప్యానికి వ్యతిరేకంగా కేరళలోని పలు నగరాల్లో సతీశన్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ అభిమానులు ప్రదర్శనలు జరిపారు. చివరకు పోటీదార్లలో ఒకరైన కె.సి.వేణుగోపాల్ వెనక్కి తగ్గటంతో సతీశన్‌కు లైన్‌క్లియర్ అయింది. సీనియర్ నాయకుడు రమేశ్ చెన్నితల గట్టిగా పోరాడినా వెనక్కి తగ్గక తప్పలేదు. చెన్నితల సీనియారిటీని గౌరవిస్తూ ఆయన్ను ఒప్పించి మంత్రివర్గంలో చేర్చి హోంశాఖ అప్పగించారు.

మొత్తంమీద చివరకు అంతా సజావుగా జరిగినట్లు అనిపిస్తున్నా కాంగ్రెస్‌లోని గ్రూపులు యథాతథంగానే ఉన్నాయి. వేణుగోపాల్ అనుయాయులకు ఎక్కువ మంత్రి పదవులు దక్కాయని, చెన్నితల అనుయాయులు ఇద్దరికి తిరస్కరణ జరిగిందని చెప్పబడుతున్నది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తూ అభివృద్ధి, సంక్షేమంపై కేంద్రీకరించటం ఈ ప్రభుత్వం తక్షణ కర్తవ్యం. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం వలె ఈ ప్రభుత్వానికి కూడా కేంద్రం నుంచి చేయూత ఆశించలేరు. రాహుల్‌గాంధి చేసిన 5 వాగ్దానాల్లో రెండు అమలులోకి తెస్తూ తొలి మంత్రివర్గ సమావేశం తీర్మానించింది. అవి – జూన్ 15 నుంచి కెఎస్‌ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు; ఆశా వర్కర్స్‌కు వేతనం రూ.3000 పెంపుదల. కాగా రూ.25లక్షల బీమా వంటి హామీల ను తర్వాత అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రీ ప్రైమరీ స్కూళ్ల టీచర్లు(అంగన్‌వాడీలు), ఆయాలకు రూ.1000 పెంచారు. వృద్ధులకు ప్రత్యేక డిపార్టుమెంటు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

దేశవ్యాప్తంగా ఉనికి సన్నగిల్లిన కాంగ్రెస్‌పార్టీకున్న నాలుగు రాష్ట్ర ప్రభుత్వాల్లో ప్రస్తుతం దక్షిణాదిలోనే మూడు ఉన్నాయి. కాగా తమిళనాడులో ప్రభుత్వ భాగస్వామిగా ఉంది. ప్రజానుకూల పాలన ద్వారా పార్టీ పునరుజ్జీవనానికి ఈ ప్రభుత్వాలు దోహదం చేయగలవని లౌకిక, ప్రజాస్వామిక వాదులు ఆశిస్తారు. ●



## సోషల్ మీడియాను ఉపయోగించుకుని గెలిచింది

**ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని అధికార టివికె క్షేత్రస్థాయిలో పని చేయకుండానే, సోషల్ మీడియాతో పజలను ప్రభావితం చేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచింది. అనేక చోట్ల కౌంటింగ్ ఏజెంట్లను కూడా నియమించలేదు. ఇలాంటి సోషల్ మీడియా ఆధారిత కార్యక్రమాలను అడ్డుకోవడానికి పార్టీ పథకాలను రూపొందించింది. 1949లో స్థాపించబడిన డిఎంకె అనేక ఎన్నికల విజయాలు, పరాజయాలు రెండింటినీ చవిచూసింది. పార్టీ ఎప్పుడూ ఒక 'ఫీనిక్స్' పక్షిలా పుంజుకుంది.**

- డిఎంకె చీఫ్ స్టాలిన్

# వేసవి సెలవుల్లో టీచర్ల కష్టాలు ఇంతింత కాదయా!

తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు వేసవి సెలవులు రాగానే ఎంతో సంతోషం గా కుటుంబ సభ్యులతో గడపవచ్చని, తీర్థయాత్రలకు, విహార యాత్రలకు, బంధుమిత్రుల దగ్గరకు వెళ్ళవచ్చని కలలు కంటారు. మన దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో వకేషనల్, నాన్ వకేషనల్ డిపార్ట్మెంట్‌లంటూ రెండు ఉంటాయి. వేసవి సెలవుల్లో ఎండలు మండిపోతుండడంతో చాలామంది విద్యార్థులు ఎండ వేడిమి తీవ్రతకు తట్టుకోలేక పడిపోతుంటారు. విద్యార్థులకు దృష్టిలో పెట్టుకొని టీచర్స్‌కు వేసవి సెలవులను ఇస్తుంటారు. మిగతా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ వ్యవస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేసవి సెలవులు లేకపోవడం వలన వారికి 24 ఇ.ఎల్(వేతనంతో కూడిన సెలవులు) మంజూరు చేస్తారు. ఉపాధ్యాయులకు వేసవి సెలవులు ఉండడం వలన కేవలం ఆరు రోజుల ఇ.ఎల్‌లకు మాత్రమే పరిమితం చేయడం జరిగింది. 2025–26 విద్యా సంవత్సరం ముగిసినా జనగణన 2027(సెన్సెస్ 2027) పేరుతో టీచర్స్‌ను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని టీచర్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జనగణన 2027 స్వీయ మూల్యాంకనం చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు. టీచర్స్ కు మూడు దఫాలుగా మూడు రోజుల శిక్షణ ఇచ్చి ఇంటింటికి వెళ్లి జనగణన 2027 (సెన్సెస్ 2027) నిర్వహించాలని ఎన్యూమరేటర్‌లను సూపర్ వైజర్‌లను నియమించారు. మే 11 నుండి 13వరకు ఎన్యూమరేటర్‌లకు, సూపర్ వైజర్‌లకు కేటాయించిన ఇంటి నెంబర్‌లను సేకరించి నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు జంటనగరాల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జి.హెచ్. ఎం.సి)ఆదేశాలు జారీ చేశారు. మే 14 నుండి జూన్ 9 వరకు తమకు కేటాయించిన దాదాపు 150 నుండి 200 ఇండ్లను పూర్వ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సూపర్ వైజర్‌లకు ఒక్కొక్కరికి ఆరుమంది ఎన్యూమరేటర్‌లను కేటాయిం చా రు.

ప్రతి సంవత్సరం వేసవి సెలవులు ముగిసిన తర్వాత బడిబాట పేరుతో విద్యార్థులకు ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలలలో చేర్పించడం, డ్రాప్ అవుట్ విద్యార్థులకు తిరిగి పాఠశాలలకు వచ్చేటట్లు చేయడం లేదా డ్రాప్ అవుట్ విద్యార్థులకు ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్‌లలో అడ్మిషన్ ఇప్పించడం, ర్యాలీలు తీయడం, ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం, తల్లిదండ్రుల సమావేశాలు సదస్సులు లాంటి కార్యక్రమాలు నిర్వర్తించడం చేసేవారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖను ఎవరికి కేటాయించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారే స్వయంగా పర్యవేక్షించడంతో కొంతమంది విద్యాశాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి ఏప్రిల్ 14 నుండి జూన్ 17 వరకు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట పేరుతో నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయులు సెన్సెస్ 2027 విధులు నిర్వహిస్తునే బడిబాట కార్యక్రమంలో తప్పకుండా పాల్గొన్నాలని ఉత్తర్వులు జారీ చేస్తుండడంతో టీచర్స్ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సీనియర్ ఉపాధ్యాయులను, పదవీ విరమణకు దగ్గరగా ఉన్నఉపాధ్యాయులకు, వికలాంగులైనవారు, చంటి పిల్లలు ఉన్నవారు, ఇతరేతర ఆరోగ్య సమస్యలు ఉన్న ఉపాధ్యాయులకు జనగణన 2027 (సెన్సెస్ 2027), బడిబాట కార్యక్రమం రెండింట్లో పాల్గొన్నాలని చెప్తుండడం ఆందోళనకరం.

జనగణన 2027 కోసం వెళ్లిన ఎన్యూమరేట్‌లకు సర్ సర్వేకోసం వచ్చారేమోనని వ్యతిరేకించడం జరుగుతుంది. ఈ వ్యాస రచయిత డాక్టర్.ఎస్.విజయ భాస్కర్ కు స్థానిక శాసన సభ్యులు స్వయంగా ఫోన్ చేసి మీరు ఎన్యూమరేషన్ ఆపివేయాలని ఇది వక్ఫ్ బోర్డు స్థలమని ఎవ్వరు రావడానికి వీలు లేదని వెళ్లి పోవాలని చెప్పడం జరిగింది. ఈ వ్యాస రచయిత సమయస్ఫూర్తితో సంయమనంతో ఇది జనగణన 2027 కోసం వివరాల సేకరణ చేస్తున్నామని ఇది ఎవరికి నష్టం కలగదని చెప్పి ఊరట కలిగించారు. రెండు రోజుల క్రితం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో ముఖ్యంగా మన రాష్ట్రంలో అనేక ఉపాధ్యాయ సంఘాలు సుప్రీంకోర్టు లో కేసును ఫైల్ చేయడం, వాదనలు పూర్తి అయి జడ్జిమెంట్ రిజర్వ్ కావడం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు కొంత ఊరట కలిగించే విషయం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనగణన 2027 కోసం ప్రచారం నిర్వహించాలని, జనగణనకోసం వచ్చే ఎన్యూమరేట్‌లకు సహకరించేటట్లు అవగాహన కలిగించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్, 9290826988

## డయ్యర్‌ను తలపిస్తోన్న

# నోయిడా నిరసనకారుల అణిచివేత



డి.రాజా
సిపిఐ ప్రధాన కార్యదర్శి

నోయిడా కార్మికుల నిరసన కేసులో విద్యార్థి కార్యకర్త ఆకృతి చౌదరి, సీనియర్ జర్నలిస్ట్ సత్యం వర్మల బెయిల్ పిటిషన్‌లు దిగువ కోర్టులలో విచారణలో ఉండగానే, వారిపై 1980 జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఏ)ను ప్రయోగించడం ద్వారా ఉత్తరప్రదేశ్ పోలీసులు రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఘోరంగా ఉల్లంఘించారు.

వారిపై ఎన్‌ఎస్‌ఏను ఏ కారణాలతో ప్రయోగించారని తెలియచేసే పత్రాలను ఆకృతికి, సత్యంకు యుపి పోలీసులు ఉద్దేశపూర్వకంగా అందించకపోవడం దిగ్భ్రాంతికరం. ఇంతటి నిరంకుశ చట్టం కింద నిందితులను అరెస్టు చేయడానికి, నిర్బంధించడానికి గల కారణాలను పోలీసులు వారికి తెలియజేయాలని నిర్దేశించే చట్టపరమైన నిబంధనలను ఇది తీవ్ర ఉల్లంఘనే. సంబంధిత కోర్టు ముందు వారి అరెస్టుకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా సమర్పించకుండా, లేదా నిర్బంధానికి గల కారణాలను ఆకృతి, సత్యం లేదా వారి న్యాయవాదికి తెలియజేయకుండా, ఇద్దరు బాధితులపై జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఏ)ను ఏకపక్షంగా, ఇష్టానుసారంగా ప్రయోగించిన తీరు యుపి పోలీసుల మీడియా సెల్ ద్వారా జారీ చేసిన పత్రికా ప్రకటన ద్వారా మరింతగా బట్టబయలైంది.

పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)–2019కి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చెలరేగిన తర్వాత, తన ప్రభుత్వం 'బద్లా' (ప్రతీకారం) తీర్చుకుంటుందని అపఖ్యాతితో కూడిన ప్రకటన చేసిన బిజెపి నాయకుడు యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్‌లో చట్టాన్ని, న్యాయశాస్త్రాన్ని ఇలా ఉల్లంఘించడం జరుగుతోంది. రాజ్యాంగబద్ధంగా హామీ కలిగి, ప్రాథమిక హక్కుగా పొందుపరిచిన నిరసనలను ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వం అసమ్మతివాదులపై బహిరంగ ప్రతీకార చర్యల ద్వారా అణచివేస్తోంది. మెరుగైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితుల కోసం నోయిడాలో చట్టబద్ధంగా నిరసన తెలిపిన అనేకమంది పేద కార్మికులను అరెస్టు చేయడం, ఆ తర్వాత ఆకృతి, సత్యంలను జైలులో పెట్టడం, వారిపై క్రూరంగా జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఏ)ను ప్రయోగించడం వంటివి అసమ్మతిని అణచివేయడానికి ఉద్దేశించిన ప్రభుత్వ ప్రతీకార చర్యలకు ఒక భయంకరమైన నిదర్శనం.

ఆందోళనకు సంబంధించి బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ దృష్టికోణంపై ఇది ప్రత్యక్ష దాడి చేస్తుంది. ఆయన విముక్తి నినాదమైన 'చదువుకోండి, ఆందోళన చేయండి, సంఘటితం అవ్వండి'లో అనేది ఈ ఆందోళనలో ఒక అంతర్భాగం. నిరసన చేస్తున్న కార్మికులపై శిక్షాత్మక చర్యలు, ఆకృతి, సత్యంలపై జాతీయ భద్రతా చట్టాన్ని క్రూరంగా ప్రయోగించడం వంటివి అంబేద్కర్ దార్శనికతను కాలరాస్తున్నాయి. ఈ దార్శనికతను తాము సమర్థిస్తున్నామని బిజెపి కేవలం మాటలకే పరిమితం చేస్తూ, దాని ప్రజాస్వామ్య సారాన్ని క్రమపద్ధతిలో నిర్వీర్యం చేస్తోంది. 'చదువుకోండి, ఆందోళన చేయండి, సంఘటితం అవ్వండి' అనే నినాదం మన రాజ్యాంగ పాలన వ్యవస్థకు, ప్రజాస్వామ్య భాగస్వామ్యానికి మూలస్తంభం.

నిరసనకారులు, కార్యకర్తలు, పాత్రికేయులపై ఇటువంటి కఠోరమైన శిక్షా చర్యలు గాంధీ స్వరాజ్య భావనను కూడా ఉల్లంఘిస్తున్నాయి. 1925 జనవరి 29న గాంధీ 'యంగ్ ఇండియా' పత్రికలో ఇలా రాశారు – 'కొద్దిమంది అధికారాన్ని చేజిక్కించుకోవడంతో కాదు, అధికారాన్ని దుర్వినియోగం చేసినప్పుడు దానిని ఎదిరించే సామర్థ్యాన్ని



అందరూ పెంపొందించుకోవడం ద్వారానే నిజమైన స్వరాజ్యం వస్తుంది. మరో మాటలో చెప్పాలంటే, అధికారాన్ని నియంత్రించగల, అదుపు చేయగల వారి సామర్థ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారానే స్వరాజ్యం సాధించబడుతుంది.'

నోయిడాలో కార్మికులు రాజ్యాంగబద్ధంగా జరిపిన నిరసనలు, వారికి సంఘీభావంగా ఆకృతి, సత్యం చేపట్టిన చర్యలు, ''అధికారాన్ని దుర్వినియోగం చేసినప్పుడు దానిని ఎదిరించే సామర్థ్యం, అధికారాన్ని నియంత్రించగల, అదుపు చేయగల తమ సామర్థ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం'' అనే అంశాలలో పాతుకుపోయిన గాంధీ స్వరాజ్య దార్శనికతను ప్రతిబింబిస్తున్నాయి.

అయినప్పటికీ, గాంధీ ఈ ప్రజాస్వామ్య దార్శనికతను వెల్లడించిన వంద సంవత్సరాల తర్వాత, ఉత్తర ప్రదేశ్‌లోని అధికారులు రాజ్యాంగ విలువలను బరితెగించి ఉల్లంఘిస్తూ, ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. అసమ్మతిని అణచివేస్తున్నారు. పత్రికా స్వేచ్ఛ గొంతు నొక్కుతున్నారు. ఈ బెదిరింపు, ఆందోళనకర చర్యలు, ముఖ్యంగా జాతీయ భద్రతా చట్టాన్ని ప్రయోగించడం, కేవలం 1975–77 నాటి అత్యయిక స్థితి రోజులనే కాకుండా, 1919లో పంజాబ్‌లో బ్రిటిష్ వారు విధించిన సైనిక పాలనను కూడా ఒళ్లు గగుర్పొడిచే రీతిలో గుర్తుకు తెస్తున్నాయి. ఆ సైనిక పాలన సమయంలోనే జలియన్ వాలా బాగ్ మారణకాండ జరిగింది.

పంజాబ్‌లోని అనేక వార్తాపత్రికల సంపాదకులను, చివరికి 'ది ట్రిబ్యూన్' ట్రస్టీని కూడా అరెస్టు చేశారని, వలస పాలకులు ఎటువంటి సమర్థనా చూపకుండా ప్రముఖ వార్తాపత్రికలను మూసివేశారని మహాత్మా గాంధీ రాశారు. నేడు 2026లో యుపి పోలీసులు ఎలాంటి చట్టబద్ధమైన కారణాలను పారదర్శకంగా పేర్కొనకుండా, ఒక పాత్రికేయుడిపైనా, ఒక కార్యకర్తపైనా జాతీయ భద్రతా చట్టం (ఎన్‌ఎస్‌ఏ)ను ప్రయోగించి, అదే విధమైన నీచమైన చర్యలకు పాల్పడుతున్నారు.

1919–20 మధ్య పంజాబ్‌లో బ్రిటిష్ ప్రభుత్వం పాత్రికేయులపై జరిపిన అణచివేతను, పత్రికా స్వేచ్ఛను క్రూరంగా అణచివేయడాన్ని గాంధీ 'డైయ్యరిజం' ఒళ్లు గగుర్పొడిచే రూపంగా అభివర్ణించారు. ఇదే డైయరిజం చివరికి జలియన్‌వాలా బాగ్‌లో వందలాదిమంది మారణకాండకు దారితీసింది.

ఆయన 'భయానక సిద్ధాంతం(డాక్టరీన్ ఆఫ్ ఫ్రైట్‌ఫుల్‌నెస్)' అని పిలిచిన దాని ద్వారా కొనసాగిన పాలనను ఓడించడానికి, ప్రతి పురుషుడు, మహిళా, బిడ్డకు అచంచలమైన ధైర్యం అవసరమని ఆయన బలంగా రాశారు. ఈ సిద్ధాంతం పంజాబ్‌లో దయ్యరిజం ద్వారా, పత్రికా స్వేచ్ఛ తో సహా పౌర స్వేచ్ఛలను అమానుషంగా నాశనం చేయడం ద్వారా వ్యక్తమైంది. 1919–20 మధ్య పంజాబ్‌లో బ్రిటిష్ వారి అణచివేతతో ముడిపడి ఉన్న దయ్యరిజం హింసాత్మక స్ఫూర్తి భయానక సిద్ధాంతం, నేడు 2026లో నోయిడాలో నిరసనలకు దిగిన కార్మికుల అరెస్టుల ద్వారా, ఆకృతి, సత్యంలపై జాతీయ భద్రతా చట్టం(ఎన్‌ఎస్‌ఏ)ను ప్రయోగించడం ద్వారా పునరావృతమవుతున్నాయి.

ప్రజాస్వామ్య వ్యతిరేక గళాన్ని నేరంగా పరిగణించడాన్ని, కార్మికులు, ఉద్యమకారులు, పాత్రికేయులపై కఠోర చట్టాలను ఆయుధాలుగా వాడటాన్ని భారత ప్రజలు మూగ ప్రేక్షకులుగా చూస్తూ ఉండలేరు. రాజ్యాంగ హక్కులు, పౌర స్వేచ్ఛలు, పత్రికా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య నిరసనల పరిరక్షణ అనేది నేడు భారతదేశ ప్రజాస్వామ్య గణతంత్ర పరిరక్షణతో విడదీయరానిదిగా మారింది. కాబట్టి, గత పన్నెండేళ్లుగా బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న వ్యవస్థీకృత దాడి నుండి నిరంకుశత్వాన్ని ఎదిరించి, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, భారత భావనను కాపాడటంలో గాంధీ మాటల్లో చెప్పినట్లుగా మనం 'మొండి ధైర్యాన్ని' ప్రదర్శించాలి.

# మతమార్పిడి చెందిన క్రైస్తవ దళితులకోసం రాజ్యాంగ సవరణ అవసరం



మన్నవ హరిప్రసాద్
సిపిఐ(ఎం.ఎల్) రెడ్‌స్టార్ పొలిట్ బ్యూరో సభ్యుడు, హైకోర్టు అడ్వొకేట్
82477 28296

2026 మార్చి 24,న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు షెడ్యూలు కులముల (ఎస్‌సి)హోదా + మత మార్పిడి కి సంబంధించింది.ఇది ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా కేసు. చింతాడ ఆనంద్ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్. ఈ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చర్చనీయాంశమైంది.దళితులు లేదా భారత రాజ్యాంగంలో వివరించిన షెడ్యూల్ కులముల వారు (ఎస్సీలు) హిందూ మతమును వీడినట్లయితే షెడ్యూల్ కులముల వారికి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు అమలు కావని అదేవిధంగా ఎస్సీ ఎస్టీ లపై అత్యాచారాల నిరోధక చట్టం అమలు కాదని తీర్పు ఇవ్వడం జరిగింది.

**ఈ తీర్పులో ప్రధాన అంశం**

హిందూ, సిక్కు, బౌద్ధ మతాల నుండి క్రైస్తవం లేదా ఇస్లాం వంటి మరో మతంలోకి మారిన వ్యక్తి షెడ్యూల్డ్ కాస్ట్ హోదాను, దానికి సంబంధించిన రిజర్వేషన్, షెడ్యూలు కులముల/ షెడ్యూలు తెగల అత్యాచార నిరోధక చట్టం కింద రక్షణను కొనసాగించలేరని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

**ఈ కేసు వివరాల ప్రకారం**

ఫిర్యాదుదారు చింతాడ ఆనంద్ మాదిగ కులానికి చెందినవాడని, 2021 జనవరిలో తనను కులపరంగా దూషించి దాడి చేశారని షెడ్యూల్ కులముల/షెడ్యూల్ తెగల అత్యాచార నిరోధక చట్టం కింద ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ ఐఆర్) నమోదు చేశారు.

కానీ, కేసు పరిశోధనలో చింతాడ ఆనంద్ గత పదేళ్లుగా క్రైస్తవ మత ప్రచారకుడుగా ,బోధకుడి (పాస్టర్) గా పని చేస్తున్నాడని, ఆదివారం చర్చిలకు వెళ్లి ప్రార్థనలు నిర్వహిస్తున్నాడని తేలింది.

కావున ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అతడు క్రైస్తవుడిగా మారినందున షెడ్యూలు కులముల/షెడ్యూలు తెగల పై అత్యాచారాల నిరోధక చట్టము వర్తించదని ప్రాథమిక సమాచార నివేదిక( ఎఫ్ఐఆర్) ని కొట్టివేసింది. సుప్రీం కోర్టు కూడా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును సమర్థిస్తూ చింతాడ ఆనంద్ అప్పీల్ ను కొట్టివేసింది.

**ఈ కేసులో సుప్రీం కోర్టు చెప్పిన ముఖ్య అంశాలు.**

భారత రాజ్యాంగం ఆధారంగా: ఆర్టికల్ 341 ప్రకారం షెడ్యూల్డ్ కులములను రాష్ట్రపతి నిర్దేశిస్తారు. 1950 నాటి మన రాజ్యాంగం (షెడ్యూలు కులముల) ఉత్తర్వు ప్రకారం మొదట్లో హిందువులు మాత్రమే షెడ్యూలు కుల హోదాకు అర్హులు. ఆ తరువాత భారత రాజ్యాంగ సవరణ ప్రకారం 1956లో సిక్కులు, 1990లో బౌద్ధులు చేర్చబడ్డారు.

'Profess' **అనే నిబంధన:** ఒక వ్యక్తి ఏ మతాన్ని బహిరంగంగా ఆచరిస్తున్నాడో అదే అతని మతపరమైన గుర్తింపు. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలు తప్ప మరో మతాన్ని ఆచరిస్తే షెడ్యూలు కుల హోదాను కోల్పోతారు.

అందుకు కారణం, క్రైస్తవం, ఇస్లాం వంటి మతాలు సిద్ధాంతపరంగా కుల వ్యవస్థను గుర్తించవు. అందుకే మత మార్పిడి జరిగిన వెంటనే షెడ్యూల్ కుల హోదా, రిజర్వేషన్ ప్రయోజనాలు ముగుస్తాయి.

మళ్లీ వారు పునః మత మార్పిడి జరగాలంటే, హిందూ, సిక్కు, బౌద్ధ మతంలోకి తిరిగి వస్తే, అసలు కుల గుర్తింపును నిరూపించుకోవాలి.మరియు అసలు కుల సమాజం తిరిగి స్వీకరించిందని చూపించాలి.

ఈ తీర్పు ప్రభావం షెడ్యూల్ కులముల /షెడ్యూల్ తెగలపై అత్యాచారాల నిరోధక చట్టం , రిజర్వేషన్ ప్రయోజనాలు కేవలం రాజ్యాంగంలో నిర్వచించిన మతపరమైన చట్రంలో ఉన్నవారికే వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఇది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2016లో చిన్ని అప్పారావు వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో ఇచ్చిన తీర్పును కూడా అనుసరిస్తుంది.

ఇది షెడ్యూల్ కుల రిజర్వేషన్ సబ్‌క్లాసిఫికేషన్ గురించి కాదు. మత మార్పిడి తర్వాత షెడ్యూల్ కుల హోదా కొనసాగుతుందా లేదా అనే దానిపై ఇచ్చిన తీర్పు.

ఈ తీర్పు భారత రాజ్యాంగం లోని మత స్వేచ్ఛను వివరించే ఆర్టికల్స్ 25 నుండి 28 భిన్నమైనదని అభివృద్ధి కాముకులు, వామపక్షవాదులు, న్యాయకోవిదులు విశ్లేషిస్తున్నారు.

**ఈ తీర్పు నేపథ్యంలో కుల వ్యవస్థ**

భారతదేశమంటేనే గ్రామాల దేశం. గ్రామాలంటేనే వ్యవసాయంతో పాటు వ్యవసాయ వృత్తులు కులాలు ఉప కులాలు. యాంత్రికరణ లేని ప్రాచీన కాలం నుండి 16వ శతాబ్దం వరకు భారతదేశ గ్రామీణ వ్యవస్థ కుల ధర్మాన్ని అనుసరిస్తూ కులవృత్తి చేయడమే వారి బాధ్యతగా భావించేవారు. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య,శూద్ర,అతి శూద్ర కులాలుగా వందలాది వృత్తులు వేలాది కులాలు ఉప కులాలుగా భారత సమాజం ఉన్నది. గ్రామీణ వ్యవస్థ వ్యవసాయము వృత్తిగా, వ్యవసాయ ఆధారిత వృత్తులు కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, చాకలి, మంగలి, సాలి, దేవాంగులు, చేనేత, మట్టి పని, కల్లు లేదా తాటి గీత, ఎట్టి,యానాది మొదలగు వ్యవసాయ ఆధారిత వృత్తులు చేస్తూ వేల సంవత్సరాల సంస్కృతి జీవన విధానం కలిగి ఉన్నది. భారతదేశం హిందూదేశంగా ప్రచారాన్ని పొందింది. బౌద్ధం, సిక్కు, జైన మతాలు ఇక్కడే పుట్టి వర్ధిల్లాయి. నేడు భారతదేశంలో హిందూ మతం నుండి క్రైస్తవ, బౌద్ధ, జైన మతాలలోకి మారినప్పటికీ కుల వ్యవస్థ ఆ మతాల్లో కూడా చేరింది. బౌద్ధ, జైన, సిక్కు మతాలు కూడా హిందూమతంలో అంతర్భాగంగానే చలామణి అవుతున్నాయి. ప్రపంచంలో ఏ దేశంలో లేనటువంటి 'కులం' అనే సాంఘిక వ్యవస్థ భారతదేశం యొక్క ప్రత్యేక లక్షణం. కొన్ని కులాలు ఆధిపత్య కులాలుగా ఉండగా మరికొన్ని కులాలు అణగారిన కులాలుగా అణచివేతకు గురవుతున్న కులాలుగా ఉన్నాయి. అణిచివేతకు గురవుతున్న కులాలు శ్రమ చేసే శ్రామిక కులాలు. బడుగు బలహీన వర్గాలు. సంపదను సృష్టించే ఈ కులాలు తరతరాలుగా ఆర్థిక దోపిడీకి సాంఘిక దోపిడీకి వివక్షణకు గురి అవుతున్నారు. వేద కాలంలో చాతుర్వర్ణ వ్యవస్థగా ఉన్న సాంఘిక వ్యవస్థ ఆ తరువాత పంచములను సృష్టించింది. గ్రామానికి వెలుపుల మరొక గ్రామం నిర్మించినటువంటి దేశం ప్రపంచంలో ఎక్కడా లేదు. కులానికి వృత్తికి సంబంధం ఉంది. అయితే వందలాది వృత్తులు, వేలాది కులాలు ఉన్నాయి. కులాల్లో ఉపకులాలు ఉన్నాయి. భారతదేశంలో నేడు ఉన్న కులాలు తరువాత వేలాది కులాలుగా రూపాంతరం చెందాయి. కులం జన్మతః వస్తుంది. భారతదేశంలోని హిందూ మతంలో పుట్టినటువంటి వాడు ఏదో ఒక కులంలో పుట్టవలసిందే. ప్రపంచంలో ఏ దేశంలో లేని కుల వ్యవస్థ భారతదేశంలో ఉండటమే కాకుండా ప్రతి కులానికి ఆ కులానికి సంబంధించిన కుల సంస్కృతి కూడా ఉన్నది. ఈ కుల వ్యవస్థలో హెచ్చుతగ్గులు ఉన్న మాట ఎంత నిజమో ఏ కులానికి ఆ కులము, తామే ఆధిపత్య వాదులము అని అనుకుంటారు. ఈ కుల దొంతరలను నిచ్చెన మెట్ల కులవ్యవస్థ అని కొందరు చరిత్రకారులు నిర్వహించారు.

భారతదేశంలో కులాలు, ఉప కులాల సంఖ్య గురించి ఖచ్చితమైన అధికారిక లెక్కలేదు, ఎందుకంటే 1931 తర్వాత పూర్తి కులగణన జరగలేదు. కానీ సామాజిక శాస్త్రవేత్తలు, చారిత్రక ఆధారాల ప్రకారం అంచనాలు ఇలా ఉన్నాయి:

సుమారు 3000 కులాలు లేదా జాతులు ఉన్నాయని విస్తృతంగా అంచనా వేస్తారు. కొన్ని అంచనాల ప్రకారం 90,000 స్థానిక ఎండోగామస్ ఉప సమూహాలు కూడా ఉన్నాయి. షెడ్యూల్ కులముల వారికి రిజర్వేషన్లు కల్పించడంలో రాజ్యాంగ పెద్దలు సముచితంగానే ఆలోచించారు. వేలాది సంవత్సరాలుగా వారు దోపిడీకి పీడనకు గురయ్యారు. సాంఘిక గౌరవానికి దూరమయ్యారు. ఆర్థిక రాజకీయ సాంస్కృతికంగా వారిని అభివృద్ధి చేయటానికి రిజర్వేషన్లు ఒక మార్గము మాత్రమే! నూతన ప్రజాస్వామ్యం మాత్రమే దానికి పరిష్కారం చూపించగలదు.

షెడ్యూల్ కులము వారు మతము మార్పిడి చెందినప్పటికీ,అమలవుతున్న విద్యా ఉద్యోగ రిజర్వేషన్లు మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు జరిగే విధంగా తక్షణం 'రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది'.

## సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** సెంట్రింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని గ్రేటర్ హైద్రాబాద్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నిరుడు రవి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా సమీపంలో చిన్నిసెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మికుల ధర్నాలో ఆయన పాల్గొని మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో చిన్ని సెంట్రింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు యాదయ్య, శివాలింగం, దేవేందర్, సిఎచ్ యాదయ్య, సభ్యులు వెంకట్‌రెడ్డి, ఊషయ్య, రాములు, మల్లేష్, నర్సింహ్మ పాల్గొన్నారు

## ఫార్మాసిటీకి భూములు ఇచ్చిన రైతులకు తక్షణమే ప్లాట్ల పత్రాలు



**ప్రజాపక్షం/యాచారం :** ఫార్మాసిటీకి భూములు ఇచ్చిన రైతులకు తక్షణమే ఇండ్ల స్థలాల డాక్యుమెంటు పంపిణీ చేయాలని, లేకుంటే భూముల చదును నిలిపి వేయాలని ఫార్మా వ్యతిరేఖ పోరాట కమిటీ సమన్వయ కర్త కవుల సరస్వతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నానక్‌నగర్ గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతులు ప్రభుత్వానికి ఇచ్చిన ఎకరా భూమికి 121 గజాల ప్లాట్లు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములను నమ్ముకోని బతుకుతున్న కూలీలకు ప్రభుత్వం న్యాయంచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫార్మాసిటీ ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో ముందుకు



**ప్రజాపక్షం/యాచారం :** మహిళలు అన్నిరంగాల్లో ముందుకు సాగాలని యాచారం గ్రామసర్పంచ్ అనిత శరణం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని 6,7 వార్డుల్లో అండర్ డ్రైనేజి సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మంగ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్, వార్డు సభ్యులు రెడ్డి లక్ష్మి,మస్కు యాదయ్య, సెల్ల శ్రీనాథ్, పుట్లిబెగం,సాజీద్, బెల్లి వైష్ణవి, షేక్‌పాష, నారిమళ్ళ శ్రీకాంత్, లావణ్య, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు కట్టుపడి పనిచేయాలి

**ప్రజాపక్షం/కేశంపేట:** కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతోపాటు ప్రజాసేవకు కట్టుబడి సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన బాధ్యత పార్టీ అధ్యక్షులపై ఉంటుందని మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు, రెండు మున్సిపాలిటిలకు కొత్త అధ్యక్షలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి నియమిస్తూ ఉత్వర్వులను జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కేశంపేట మండల అధ్యక్షుడిగా ఏ.రమేష్, ఫరూఖ్‌నగర్ అధ్యక్షుడిగా రాయికల్ శ్రీనివాస్, నందిగామ అధ్యక్షుడిగా కుమార స్వామి గౌడ్, కొత్తూరు అధ్యక్షుడిగా శేఖర్‌రెడ్డి, కొందుర్గు అధ్యక్షుడిగా పురుషోత్తం రెడ్డి, జిల్లేడు చౌదరిగూడఅధ్యక్షుడిగా జాకారం శేఖర్, షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడిగా నల్లమోని శ్రీధర్, కొత్తూరు మున్సిపల్ అధ్యక్షుడిగా జాండ గూడెం సుదర్శన్‌గౌడ్‌లను ఎన్నుకోవడం అభినందనీయమన్నారు.

## ప్రజావాణికి 21 దరఖాస్తులు




**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** ప్రజావాణి ద్వారా తమ సమస్యలు పరిష్కారించాలని 21 దరఖాస్తులు ప్రజలు చేసుకున్నట్లు ఆర్‌డిఓ అనంతరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రజావాణి అనంతరం ఆర్‌డిఓ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం రెవిన్యూ డివిజన్ స్థాయి ప్రజావాణి స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించినట్లు తెలిపారు.ఈ ప్రజావాణిలో భూ భారతికి 4,ఫించన్లు2,విధ్యుత్తు లోఓల్టేజీ సమస్య పరిష్కారించాలని1,ఇందిరమ్మ మంజూరికై 1, పలు మండలాల్లో పెండింగ్ భూ సమస్యలు పరిష్కారించాలని 9,ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాలపై చర్యలు తిసుకోవాలని4 పలు సమస్యలపై ప్రజలు పిర్యాధు చేసినట్లు తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు పంపించి త్వరలో ప్రజల సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** భక్తిశ్రద్దలతో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెల్‌జర్ల గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టించి ఏడాది పూర్తి అయిన నేపధ్యంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని శివాలయం, రామాలయం, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో సైతం గ్రామస్తులు అభిషేకం, పూజలు నిర్వహించారు. వెల్‌జర్ల గ్రామంలోని బొడ్రాయి, శివాలయం, రామాలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, ధ్వజస్తంభం, నవగ్రహాలు, నాగులు, పోతురాజు దేవాలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబునాయక్, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, జీవివో విష్ణు, ఉపసర్పంచ్ దొడల వెంకటేష్ యాదవ్, గ్రామస్తులు కావలి నర్సింహులు, అనిమి శివరాజ్‌గౌడ్, బాలరాజ్ గౌడ్, జాంగారి జంగయ్య, జాంగారి రవి, అంజయ్య, తుప్పరి వెంకటయ్య, అఖిల్ గౌడ్ పాల్గొన్నారు.

# కౌన్ బనేగా వజీర్?

### ఎమ్మెల్యేల చలో ఢిల్లీ



**ప్రజాపక్షం/సిటీబ్యూరో:** ఊరిస్తూ.. ఉసూరుమనిపిస్తున్న మంత్రి పదవిని ఈసారైనా దక్కించుకోవాలని క్యూర్ పరిధితో పాటు శివారు ఎమ్మెల్యేలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఛలో ఢిల్లీ అంటూ పరుగులు పెడుతున్న ఆశావహులు పెద్దల ఆశీస్సుల కోసం క్యూకడుతున్నారు. ఈ క్రమంలోనే మంత్రి వర్గ విస్తరణలో పదవి ఎవరికి దక్కేను? అనేది హాట్ టాపిక్‌గా మారింది.

ఇటీవల జూబ్లీహిల్స్ బైపోల్ సందర్భంలో మైనార్టీ వర్గానికి చెందిన అజహారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టగా... రానున్న జీహెచ్‌ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ ఎన్నికల నేపథ్యంలో కచ్చితంగా ఒకరికి మంత్రి పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. మంత్రి వర్గ విస్తరణ, ప్రక్షాళన జరుగుతుందన్న వార్తల నేపథ్యంలో క్యూర్ పరిధితో పాటు శివారు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సారైనా మంత్రి పదవి దక్కించుకోవాలని లాబీయింగ్ ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఢిల్లీలో రాహుల్‌గాంధీని కలిసి మంత్రి పదవి ఇవ్వాలని కోరినట్లు సమాచారం. ఇదే సమయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హుటాహుటిన ఢిల్లీ వెళ్లి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి తనకే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లా నుంచి ఆలోచిస్తే షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాస్‌కు చెందిన వీర్లపల్లి శంకర్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తున్నది. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్లు పరిగణలోకి తీసుకుంటారా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇటీవల వివాదాస్పదంగా మారిన ఎమ్మెల్యేల్లో ఎవరికైనా మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పిస్తారా? అనే చర్చకూడా జరుగుతోంది. రాబోయే బల్దియా ఎన్నికలను కీలకంగా మారినందున అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తున్నామనే భావన ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కాంగ్రెస్ కచ్చితంగా క్యూర్ పరిధితో పాటు శివార్లకు చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వడం ఖాయమని పార్టీ వర్గాల్లో సైతం చర్చ జరుగుతోంది. దీంతో మంత్రి వర్గంలో బెర్త్ కోసం ఆశావహులు ఛలో ఢిల్లీ అంటూ పరుగులు పెడుతుండటం ఆసక్తికరంగా మారింది.

## పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కార్పోరేట్ కళాశాలలలో ప్రవేశాలకు దరఖాస్తు

**ప్రజాపక్షం/రంగారెడ్డి :** నాలుగు వందల పైబడిన మార్కులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులు ప్రభుత్వము తరపున కార్పోరేట్ కళాశాలలలో ఇంటర్మీడియట్ లో ప్రవేశము పొందుటకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా రంగారెడ్డి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు సోమవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల,షెడ్యూల్డ్ తెగల,వెనుకబడి తరగతుల,ఆర్థికంగా వెనుకబడిన మైనారిటి, వికలాంగుల విద్యార్థులు జిల్లా పరిషత్, ప్రభు త్వ ఎయిడెడ్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహములు, కస్తూరిబా బాలికల విద్యానిలయాలు,సంక్షేమ గురుకుల,బెస్ట్ ఎవైలబుల్ పాఠశాలలలో చదివి, 2026 మార్చి 10 తరగతిలో 7.0 పాయింట్ల అండ్ 400 మార్కులకంటే అధికముగా సాధించిన విద్యార్థినీవిద్యార్థులు ప్రభుత్వము తరపున కార్పోరేట్ కళాశాలలలో ఇంటర్మీడియట్ లో ప్రవేశము పొందుటకు ఈ పాస్ వెబ్ సైట్ http://epass.cgg.gov.in ప్రవేశమునందు లాగిన్ అయి,10వ తరగతి రిజిష్టంబరుతో దరఖాస్తు చేసుకొనవచ్చును. విద్యార్థినీ విద్యార్థులు ఈ పాస్ తేది.05.06.2026 వరకు రిజిస్ట్రేషన్ వెబ్ సైట్ నందు చేసుకొనవచ్చునని ఆయన వివరించారు. ఆసక్తిగల అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవలసినదిగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కోరారు.

## మాక్ డ్రిల్‌తో స్పందన వ్యవస్థ మరింత బలోపేతం





### అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** మాక్ డ్రిల్ ద్వారా విపత్తు నిర్వహణలో లోపాలను గుర్తించి స్పందన వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విపత్తు నిర్వహణ కార్యక్రమంలో అగ్ని ప్రమాదలపై మాక్ ఎక్సర్‌సైజ్‌ను రంగారెడ్డి జిల్లా తిమ్మాపూర్ లోని ఐఒసిఎల్‌లో అగ్నిమాపక శాఖ అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి పాల్గొని వివిధ డెమోలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదల సమయంలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితులను ప్రభుత్వ శాఖలు, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికారులు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముందస్తు ప్రణాళిక, శాఖల మధ్య సమన్వయం, స్పందన వ్యవస్థలు, సహాయక చర్యలను సమీక్షించి మరింత మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అగ్నిప్రమాదల సమయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు,శాఖల సమన్వయం తదితర అంశాలపై అధికారులు ప్రత్యక్ష సాధన నిర్వహించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఆర్‌డిఒ సరిత, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మురళి మనోహర రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఐఒసిఎల్, పోలీసు, ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

### మిల్లర్లు, అధికారుల సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె.చంద్రారెడ్డి అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్(రెవిన్యూ) ఆధ్వర్యంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అదనంగా 40,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తూ ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇప్పటి వరకు 37 పిసిసి కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, వీటి ద్వారా 7,187 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. కొనుగోలుకు గాను రైతుల ఖాతాల్లో రూ.6 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి, ఫీల్డ్ స్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు తమ సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవాలని, ఎలాంటి నాణ్యత కోతలు(తరుగు) విధించకుండా ధాన్యాన్ని స్వీకరించాలని సూచించారు. అదేవిధంగా మిల్లులవద్ద ఏ వాహనం కూడా ఒకరోజు కంటే ఎక్కువకాలం నిల్వ ఉండకూడదన్నారు. ఎఇఒలు ధాన్యం నాణ్యతను సక్రమంగా ధృవీకరించాలని, ఎటువంటి ఫిర్యాదులు రావద్దని సూచించారు. రవాణా కాంట్రాక్టర్‌లు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచాలని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఎల్.శ్రీలత, జిల్లా సహకార అధికారి సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ జె.హరీష్, జిల్లా పౌరసరఫరాల అధికారి వనజాత, అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/కొందుర్గు:** కొందుర్గు మండల కేంద్రానికి ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి సిపారస్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కొందుర్గు కేంద్రానికి చెందిన నస్కంటి చెన్నయ్య, ఉత్తరాస్‌పల్లికి చెందిన ఎండి ఆక్బాల్, లక్ష్మీ దేవునిపల్లి చెందిన జె.వెంకటమ్మలకు మంజూరైన చెక్కులను అందజేశారు. మొత్తం రూ.2లక్షల 37వేల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అంధించారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు విధింగా మంజూరు చేయించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తనయుడు రామకృష్ణ, సర్పంచులు చౌడాపురం ప్రభాకర్, జ్యోతి శ్రీనివాస్‌రెడ్డి, అనూష రవీందర్‌రెడ్డి, గీతానందు, సుందు శ్రీలత రాములు, అనూష దామోదర్, మాజీ సర్పంచులు రామచంద్రయ్య, నర్సింలు, గోపాల్‌నాయక్, ప్రేమ్‌కుమార్, ఉప సర్పంచులు హాలీం, మాజీ ఉప సర్పంచులు, నేతలు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలందరికీ పని



**ప్రజాపక్షం/యాచారం :** పని అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాల్సిన భాద్యత ఉందని ఎంపిడిఒ రాధరాణి అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని తక్కళ్ళపల్లి తండాలో అమే ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సంధర్బంగా అమే మాట్లాడుతూ కూలీలందరు ఉపాధి పనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉదయం వేళల్లో కూలీలు పనుల చేయాలన్నారు. కూలీలకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఒఅర్‌ఎస్ మేడికల్ కిట్లు పంపిణి చేశారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హమి ఫీల్డ్ అసిస్టేంట్లు ఉపాధి సిబ్బంది అదుబాటులో ఉండి అందరికి పని చూయించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కౌసల్య, ఉప సర్పంచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలికను ప్రగతివైపు నడిపించాలన్నదే లక్ష్యం

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




**ప్రజాపక్షం/షాద్‌నగర్:** పురపాలికను ప్రగతివైపు నడిపించాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. సోమవారం 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ సునీతరెడ్డి ఆధ్వర్యంలో యువత..క్రీడలు అంశంపై మార్‌దాన్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వ్యాయామాలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ అప్ప, ఎంపిడిఒ బన్సీలాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, కౌన్సిలర్లు చాకలి పెంటయ్య, మురళీమోహన్ (అప్పి), సంతోష్ బాయ్ చందులాల్, రాజునాయక్, దిలీప్, బచ్చలి నరేష్, ఎస్పీ శివ, పిన్నిమోని గోపాల్, నేతలు ముబారక్ అలీఖాన్, సాధిక్, మాజీ జడ్పిటిసి వెంకట్‌రాంరెడ్డి, మండల విద్యాధికారి మనోహర్, నల్లమోని శ్రీధర్,, మాదవులు, భరత్‌లా వోటీ, మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



### ధర్మ పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలి

**కొత్తూరు:** ధర్మ పరిరక్షణకు ప్రజలందరు సహకరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. మండల పరిధిలోని పెంజర్ల గ్రామ సమీపంలోని అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గోశాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మన్నె జీవన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్‌పర్సన్ బెజవాడ అనితరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్ అప్ప, పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్, నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ పాల్గొన్నారు.

# వేగవంతంగా, పారదర్శకంగా సర్వే ప్రక్రియ

### అధికారులకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశం



**ప్రజాపక్షం/రంగారెడ్డి:** సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ సి.నారాయణరెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేటర్లు ఇండ్ల గణన ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్‌లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలన్నారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఇంటిని కవర్ చేయాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఏ ఒక్క కుటుంబం మిగలకుండా అన్ని కుటుంబాల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేలో సేకరించే సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి ప్రజల సహకారం పొందాలని తెలిపారు.ఇంటింటి సర్వే ప్రక్రియను అధికారులు నిర్దేశిత గడువులోపు చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు కె.చంద్రారెడ్డి( రెవెన్యూ), డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి (లోకల్ బాడీస్), జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ కేసులో మరొకరి అరెస్టు

• రేణుకై కెరీర్ సెంటర్ వ్యవస్థాపకుడు శివరాజ్ రఘునాథ్‌ను అదుపులోకి తీసుకున్న సిబిఐ అధికారులు



**న్యూఢిల్లీ :** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో అరెస్టు పర్వ కొనసాగుతోంది. సూత్రధారులు, పాత్రధారులను దర్యాప్తు సంస్థ అధికారులు అదుపులోకి తీసుకుంటున్నారు. తాజాగా నీట్ యుజి పేపర్ లీక్‌లో ప్రమేయం ఉందనే ఆరోపణలపై రేణుకై కెరీర్ సెంటర్ వ్యవస్థాపకుడు శివరాజ్ రఘునాథ్ మోటెగావ్‌కర్‌ను ఆదివారం అరెస్టు చేసినట్లు సిబిఐ అధికారులు సోమవారం తెలిపారు. ఈనెల 3న జరిగిన పరీక్షకు సంబంధించిన లీకైన ప్రశ్నపత్రాన్ని అతని నివాసంలో సోదాలు నిర్వహించినప్పుడు అతని వ్యక్తిగత మొబైల్ ఫోన్ నుండి స్వాధీనం చేసుకున్న తర్వాత, ఆదివారం సాయంత్రం మోటెగావ్‌కర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. పేపర్ లీకేజీ, వ్యాప్తిలో పాలుపంచుకున్న వ్యవస్థీకృత ముఠాలో మోటెగావ్‌కర్ ఒక క్రియాశీల సభ్యుడు అని అధికారులు ఆరోపించారు. దేశవ్యాప్తంగా, విదేశాలలో అత్యంత కీలకమైన ఈ పరీక్ష జరగడానికి దాదాపు 10 రోజుల ముందు, ఇతర నిందితులతో కలిసి పన్నిన కుట్రలో భాగంగా మోటెగావ్‌కర్ ప్రశ్నపత్రం, జవాబులను అందుకున్నారని అరెస్టుకు గల కారణాలలో ఏజెన్సీ పేర్కొంది. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌లో తొలగించబడిన డేటా ఏదైనా ఉంటే దానిని తిరిగి పొందేందుకు, దానిని ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపుతామని వారు తెలిపారు. లీకైన ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల కాపీలను మోటెగావ్‌కర్ చేతిరాత నోట్ల రూపంలో పలువురికి అందించారని, పరీక్ష జరిగిన తర్వాత వాటిని ధ్వంసం చేశారని ఏజెన్సీ ఆరోపించింది. ఆదివారం మధ్యాహ్నం లాతూర్‌లోని శివనగర్ ప్రా ంతంలో ఉన్న కోచింగ్ సెంటర్‌లో ఏజెన్సీ సోదాలు నిర్వహించింది. శుక్రవారం అదే ప్రాంతంలోని అతని నివాసంలో మోటెగావ్‌కర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ప్ర శ్నించారు. సిబిఐ కస్టడీలో ఉన్న మనీషా వా ఘ్మారే అనే మహిళ ద్వారా ఒకరికొకరు ప రిచయమైన కెమిస్ట్రీ లెక్చరర్ పివి కులకర్ణి ని, బయాలజీ లెక్చరర్ మనీషా మంధారేను ఏజెన్సీ ఇంతకు ముందే అరెస్టు చేసింది.

**ఎన్‌టిఎ చైర్‌పర్సన్‌కు పార్లమెంటరీ కమిటీ సమన్లు**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)లో సంస్కరణల అమలు, నీట్‌యుజి 2026 పేపర్ లీక్ కేసును సమీక్షించాలని పార్లమెంటరీ కమిటీ నిర్ణయించింది. ఈ చర్చల కోసం ఎన్‌టిఎ చైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి, ఇతర అధికారులకు కమిటీ సమన్లు జారీ చేసింది. వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు కేంద్రీకృత ప్రవేశ పరీక్షలు నిర్వహించే ఎన్‌టిఎలో జరిగిన పేపర్ లీక్ ఆరోపణలు, సంస్కరణలపై విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల అభిప్రాయాలను విద్యా, మహిళలు, పిల్లలు, యువత, క్రీడల పార్లమెంటరీ స్థాయీ కమిటీ ఈనెల 21న కోరనుందని రాజ్యసభ నోటీసులో పేర్కొంది. ఎన్‌టిఎ సంస్కరణలపై కె. రాధాకృష్ణన్ కమిటీ నివేదిక అమలును సమీక్షించడం, నీట్‌యుజి పేపర్ లీక్ ఆరోపణలపై దర్యాప్తుకు సంబధించిన తాజా సమాచారం అందించడం ఈ కమిటీ అజెండాలో ఉన్నాయి. కాంగ్రెస్ నాయకుడు దిగ్విజయ్ సింగ్ నేతృత్వంలోని ఈ కమిటీ, చర్చల కోసం విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి వినీత్ జోషి, ఎన్‌టిఎ చైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషిలకు సమన్లు జారీ చేసింది. విద్యపై ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ప్రభావం, విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంచే వ్యూహాలపై కూడా ఈ కమిటీ చర్చిస్తుంది. ఈ చర్చలకు ఆంత్రోపిక్ ఇండియా, ప్రథమ్, ఐఐటి కాన్పూర్, ఇన్ఫోసిస్, ఐఐటి మద్రాస్‌ల ప్రతినిధులను పిలిపించారు.

సాంకేతిక రంగంలో భారత్‌–స్వీడన్ బృహత్తర ప్రణాళిక

# ఐదేళ్ళలో రెట్టింపు వాణిజ్యమే లక్ష్యం

• స్వీడన్ పర్యటనలో మేలైన ఫలితాలు: మోదీ



**గొథెన్‌బర్గ్(స్వీడన్):** భారత్‌–స్వీడన్ మధ్య కృత్రిమ మేధ సహా సాంకేతికరంగంలో ఒక బృహత్తర ప్రణాళికకు రంగం సిద్ధమైంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వీడన్ పర్యటన సందర్భంగా ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యం విషయంలో సత్ఫలితాలు వచ్చాయి. సోషల్ మీడియా ద్వారా ఈ మేరకు మోదీ స్వయంగా ఒక పోస్టింగ్ పెట్టారు. వాణిజ్యం,సాంస్కృతిక రంగంలో ఇరుదేశాలమధ్యా సంబంధాల విస్తరణ,కృత్రిమ మేధ, కీలక వ్యూహాత్మక, ఆర్థికరంగాలతోపాటు కొత్తగా రూపుదిద్దుకుంటున్న నూతనసాంకేతిక రంగంలో కూడా సహకారాన్ని పటిష్టవంతం చేసే విషయాలను చర్చించామన్నారు. ఈ సమావేశంలో స్వీడన్ యువరాణి విక్టోరియా కూడా భాగం పంచుకున్నారని మోదీ పేర్కొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రెండు దేశాలమధ్యా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని, పెట్టుబడులను రెట్టింపు చేసే దిశగా కలిసి కృషి చేయాలని నాయకులు ఇద్దరూ అంగీకరించారు. స్థిరత్వం,భద్రత,కొత్తతరం ఆర్థికభాగస్వామ్యం,కొత్తగా రూపుదిద్దుకుంటున్న సాంకేతికత అనే నాలుగు మూల స్తంభాలు వ్యూహాత్మక సంభాషణలకు ఊతంగా ఉంటాయి. భారత్‌–స్వీడన్ ఉమ్మడి నవీన ఆవిష్కరణల భాగస్వామ్యం 2.0ను కూడా ఇరు దేశాలు ప్రారంభిస్తాయి. అదేవిధంగా భారత్‌–యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాన్ని కూడా వీలైనంత త్వరగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటాయి. తద్వారా రెండు దేశాల వాణిజ్యం మరింత లోతుగా విస్తరిస్తుంది. అంకుర సంస్థలను కూడా అనుసంధానించే కార్యక్రమం చేపడతారు. యువతకు ఉద్యోగావకాశాలపై ఇరువైపులా దృష్టి పెడతారు.ఆరోగ్య సంరక్షణలో నవీన ఆవిష్కరణ చర్యలకు సహకారాన్ని ఈ ప్రణాళికలో అమలు చేస్తారు. ఇందుకోసం కృత్రిమ మేధను ఉపయోగిస్తారు. పరిశోధనలకు వీలుగా ఉమ్మడిగా ఇరువైపులా అత్యున్నతస్థాయి వృత్తి నిపుణులను ఇచ్చిపుచ్చుకుంటారు. పరస్పర పర్యటనలకు, స్థిరమైన ప్రాజెక్టుల నిర్వహణకు ప్రోత్సహిస్తారు. సాంస్కృతిక,మేధోపరమైన కార్యకలాపాలను విస్తరించేందుకు వికాస్ భి వికసిత్ భీ అనే ఇతివృత్తంతో ప్రజలమధ్య సంబంధాలను బలోపేతం చేస్తారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీకి స్వీడన్‌కు చెందిన అత్యున్నతమైన పౌర పురస్కారం 'రాయల్ ఆర్డర్ ఆఫ్ ద పోలార్ స్టార్,డిగ్రీ కమాండర్ గ్రాండ్ క్రాస్''ను ఇచ్చి సత్కరించారు. భారత్‌–స్వీడన్ మధ్య సంబంధాలను మెరుగుపరచేందుకు చేసిన కృషికి గుర్తింపుగా మోదీకి ఈ పురస్కారం లభించింది. ''స్వీడన్‌లో నా పర్యటనలో అనేక ప్రాధాన్యతలున్నాయి. అనేక ముఖ్యమైన ఫలితాలు లభించాయి. ఇది రెండు దేశాల మధ్యా సంబంధాలలో ఒక ఉత్తేజాన్ని తీసుకువస్తుంది'' అని సోషల్ మీడియా పోస్టులో ఆయన పేర్కొన్నారు.రెండు దేశాలమధ్యా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఉమ్మడి నవీన ఆవిష్కరణ భాగస్వామ్యం–2.0 స్థాయికి అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. సాంకేతిక,కృత్రిమ మేధ రంగాలలో రెండు దేశాలకూ ప్రయోజనకరమైన, ఆసక్తిగత లక్ష్యాలను ఏర్పాటు చేసుకునేందుకు, రాబోయే ఐదేళ్ళలో వాణిజ్యం రెట్టింపు చేసేందుకు తన పర్యటన ఉపయోగపడిందని పేర్కొన్నారు. గత ఏడాదిలో రెండు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 7.75 బిలియన్ డాలర్లకు చేరుకుంది.విదేశీ వ్యవహారాలమంత్రిత్వశాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం,రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి వెళ్ళాయి. 2026–2030 మధ్యకాలంలో ఒక ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను రెండు దేశాలు అమలు చేస్తాయి. ఆర్థికరంగం,భద్రతను సుస్థిరం చేసుకోవడం,కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం,విశ్వసనీయస్థాయిలో అనుసంధానాలను పెంచుకోవడం,స్థిరమైన సహకారం వృద్ధి చేయడం లక్ష్యాలుగా ఉంటాయి.

# మహిళలకు నెలకు రూ.3,000



• బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం.. • జూన్ 1 నుంచి సంక్షేమ పథకాల అమలు • మతపరమైన సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలు రద్దు

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో హామీ మేరకు కొన్ని పథకాల అమలుపై నిర్ణయం తీసుకున్నారు కోల్‌కతాలో సోమవారం సిఎం సువేందు అధికారి ఆధ్వర్యంలో రెండోసారి క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ భేటీలో.. జూన్ 1 నుంచి పలు పథకాల అమలు చేయాలని నిర్ణయించారు. క్యాబినెట్ భేటీలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపై చర్చ జరిపి, ఆమోదం తెలిపారు. దీని ప్రకారం.. వచ్చే జూన్ 1 ను ంచి 'అన్నపూర్ణ' పథకం అమలు చేస్తారు. అర్హులై న మహిళలకు ఈ పథకం కింద నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే, ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు జూన్ 1 నుంచి ఉచిత ప్రవేశం కల్పిస్తారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే, సిఎఎ చట్టం కింద భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న మహిళలకు కూడా సంక్షేమ పథకాలు అందిస్తామని బెంగాల్ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అగ్నిమిత్ర పాల్ తెలిపారు. ఇప్పటికే అమలవుతున్న లక్ష్మీ భండార్ పథకం లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేయకుండానే అన్నపూర్ణ పథకానికి అర్హత పొందుతారని మంత్రి చెప్పారు. ఇంకా ఈ పథకం పొందలేని వారు దరఖాస్తు చేసుకునేందుకు త్వరలోనే కొత్త పోర్టల్ ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ శాఖల సిబ్బంది కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. మరోవైపు మతపరమైన సంక్షేమ పథకాల్ని, ప్రోత్సహకాల్ని జూన్ 1 నుంచి రద్దు చేయబోతున్నట్లు తెలిపారు. దీని ప్రకారం మదర్సాలకు అందించే సాయం ఆగిపోయే అవకాశం ఉంది. అలాగే, ఒబిసిలకు అందించే పథకాల అమలుకు కొత్త కమిషన్ ఏర్పాటు చేయబోతున్నారు. త్వరలో ప్రభుత్వం కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్ని కొనుగోలు చేయనుంది. కేంద్రంతో కలిసి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయబోతున్నట్లు ఇటీవలే సువేందు అధికారి ప్రభుత్వం ప్రకటించింది.

# బిజెపికి దూరదృష్టి లోపించింది

• కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని పెంచుతోంది • కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపాటు



**న్యూఢిల్లీ/ బెంగళూరు :** భారత్‌లో పెట్రో ధరల పెంపునకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. వారికి దూరదృష్టి లోపించిందని, దేశంలో ద్రవ్యోల్బణాన్ని పెంచుతున్నారని ఆరోపించారు. బిజెపి అవకాశాలపై ప్రభావం పడుతుందనే భయంతో, నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేసిందని కూడా ఆయన ఆరోపించారు. సోమవారం ఖర్గే విలేకరులతో మాట్లాడుతూ 'మోదీ ఎన్నికలకు ముందే ఇది చేసి ఉంటే, దాని ప్రభావం ఆయనకు తెలిసి ఉండేది. ధరల పెంపు ఎన్నికలలో తన పార్టీని ప్రభావితం చేస్తుందని గ్రహించి, ఆయన ఈ సమాచారాన్ని ఇన్నాళ్లు దాచిపెట్టారు. ఇప్పుడు, ఎన్నికలు ముగిసిన వెంటనే, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచారు' అని మండిపడ్డారు. 'బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వానికి, మోదీకి దూరదృష్టి లోపించింది. మేము ఈ విషయాన్ని లేవనెత్తుతాము. వారి వల్లే ద్రవ్యోల్బణం పెరుగుతోంది, పేదలకు రావలసిన వాటా అందడం లేదు' అని ఖర్గే అన్నారు. పశ్చిమ ఆసియా సంఘర్షణ నేపథ్యంలో, ప్రపంచ ముడి చమురు ధరలు విపరీతంగా పెరగడంతో ఇంధన రిటైలర్లకు నష్టాలు పెరుగుతున్న తరుణంలో, నాలుగు సంవత్సరాలకు పైగా కాలంలో తొలిసారిగా శుక్రవారం పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ. 3 చొప్పున పెంచారు. అసోం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన 16 రోజుల తర్వాత ఈ పెంపు చోటుచేసుకుంది. ఇదిలా ఉండగా, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆర్థిక వ్యవస్థ పరిస్థితిని ప్రజల నుంచి దాచిపెడుతోందని ఖర్గే ఆరోపించారు. ఆదివారం ప్రభుత్వం సిఎన్‌జి ధరలను పెంచిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజుల్లో ధరలు పెంచడం ఇది రెండోసారి.

# ఐదు రోజుల్లో కేరళలో ఉరుములు, మెరుపులు

**తిరువనంతపురం :** నైరుతి రుతుపవనాలు ఈనెల 26 నాటికి కేరళలో ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) సోమవారం తెలిపింది. రుతుపవనాల రాక 26కు నాలుగు రోజుల ముందు లేదా ఆ తర్వాత, అంటే నాలుగు రోజుల వ్యత్యాసంతో ఉండవచ్చని ఆ శాఖ పేర్కొంది. రాబోయే ఐదు రోజుల పాటు కేరళ, మాహేలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న ప్రాంతాలపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఈ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీని ఫలితంగా కేరళ, దక్షిణ అంతర్గత కర్ణాటక, రాయలసీమ, దక్షిణ లక్షద్వీప్‌ను ఆనుకుని ఉన్న ఆగ్నేయ అరేబియా సముద్రంపై అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని ఆ శాఖ వివరించింది. నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని చాలా ప్రాంతాలకు, కన్యాకుమారి ప్రాంతంలోని కొన్ని భాగాలకు విస్తరించాయని కూడా ఆ శాఖ తెలిపింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలకు, అండమాన్ సముద్రంలోని అధిక భాగాలకు, అండమాన్, నికోబార్ దీవుల మీదుగా, అలాగే తూర్పుమధ్య బంగాళాఖాతంలోని కొన్ని భాగాలకు కూడా రుతుపవనాలు విస్తరించాయని ఐఎండి వెల్లడించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో, సోమవారం కేరళలోని రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 10 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ఐఎండి జారీ చేసింది. కన్నూర్, కాసరగోడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా, త్రిశూర్, పాలక్కాడ జిల్లాలు మినహా మిగిలిన 10 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. మంగళవారం నాడు తొమ్మిది జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ఐఎండి జారీ చేసింది.

# వ్యాన్, ట్రక్కు ఎదురెదురుగా ఢీ

పది మంది దుర్మరణం

ఉత్తరప్రదేశ్‌లోని లఖీపూర్‌లో ఘటన



**లఖింపూర్:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. సిసయ్యా–లఖింపూర్ జాతీయ రహదారిపై సోమవారం ఒక వ్యాన్ ట్రక్కును ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పది మంది మరణించినట్లు పోలీసులు తెలిపారు. వ్యాన్ లఖింపూర్ నుండి సిసయ్యా వైపు వెళ్తుండగా ఉంచ్‌గావ్, భరేహ్తా గ్రామాల మధ్య ప్రమాదం జరిగింది. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న తొమ్మిది మంది ప్రయాణికులు, డ్రైవర్ సహా మొత్తం పది మంది మృతి చెందినట్లు ధౌరహ్రా సర్కిల్ అధికారి షంషేర్ బహదూర్ సింగ్ తెలిపారు. ఎదురుగా వస్తున్న ట్రక్కును వ్యాన్ ఢీకొనడంతో, తొమ్మిది మంది ఘటనా స్థలంలోనే మరణించారని, మరొకరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని లఖింపూర్ ఖేరీ జిల్లా మేజిస్ట్రేట్ అంజని కుమార్ సింగ్ విలేకరులకు తెలిపారు. అయితే, ఈ ఘటనలో వ్యాన్ నుజ్జునుజ్జు అయ్యింది. శిథిలాల మధ్య చిక్కుకున్న మృతదేహాలను పోలీసులు, స్థానికులు అతి కష్టం మీద వెలికితీశారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని శవ పరీక్షలు నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని సమీప కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరణించిన వారిలో ఏడుగురిని జైదీప్ సింగ్ (25), పవన్ (23), సోహన్ (21), రామ్ గోయల్ (42), సహజరామ్ (35), పప్పు (18) (వీరందరూ బహ్రైచ్ జిల్లా వాసులు), అద్నాన్ ఖాన్ (15) (లఖింపూర్ ఖేరీ జిల్లా వాసి) గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మరణించిన మిగిలిన వ్యక్తుల వివరాలను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ధౌరహ్రా సర్కిల్ అధికారి షంషేర్ బహదూర్ సింగ్ పిటిఐతో చెప్పారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినందుకు సంతాపం తెలుపుతూ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. 'లఖింపూర్ ఖేరీ జిల్లాలో జరిగిన ఈ దురదృష్టకర రహదారి ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరం. హృదయవిదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాతులకు, బాధితులకు తక్షణమే తగిన సహాయం అందించాలని స్థానిక యంత్రాంగాన్ని ఆదేశించాను' అని ఆయన పేర్కొన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ప్రకటించారు.

**రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి**

ట్రక్కు, వ్యాన్ ఎదురెదురుగా ఢీకొన్ని ఘటనలో పది మంది ప్రాణాలు కోల్పోవడం దిగ్భ్రాంతికి గురిచేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మృతులకు సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరి చొప్పున రూ. 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 50వేల తక్షణ సాయం అందజేయనున్నట్లు ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 43 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., KU X ROAD-Branch**

... Disputant

AND

**PATTURI VENU & Others**

... Opponents

1. Mr. Patturi Venu, S/o, Veeraiah, Age: 35years, Occ: Business, H.No: 1-7-1831/47, Ambedkar Nagar, Balasamudram, Hanumakonda.
4. Ms. Kemidi Rajeshwari, W/o, Somaiah, Age: 48 Years, Occ:Private Employee, H.No: 2-8-1/2A, Kurmawada, Jangaon.
5. Mr. Beemanadam Sandeep, S/o, Venkatadasu, Age: 30 Years, Occ: Private Employee, H.No: 4-10-5, Sanjay Nagar, Jangaon.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 45 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch**

... Disputant

AND

**LINGOJU VIJAY KUMAR & Others**

... Opponents

1. Sri. Lingoju Vijay Kumar, S/o, Rama Brahma Chary, Age: 57 Yrs, Occu: Pvt. Employee, R/o: H.No: 1-77/15, Maripeda Yellampet, Warangal.
2. Sri.Vuppoju Aruna Kumari, D/o. Surender, Age: 55 Yrs, Occu: Conductor, O/o: T.S.R.T.C, Warangal-1 Depot, R/o:H.No:1-77/15, Maripeda Yellampet, Warangal.
4. Smt. Pothuganti Laxmi, W/o, Mogili, Age: 57 Yrs, Occu:Conductor, O/o: T.S.R.T.C, Warangal-1 Depot, R/o: H.No: 7-1-131/4/1, Laxmipuram, Hanamkonda, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 117 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch**

... Disputant

AND

**TAYYABA FATHIMA & Others**

... Opponents

1. Ms.Tayyaba Fathima, W/o. Jaweed Pasha, Age: 40 years, Occ: Business, H.No. 2-7-916, Subedari, Alipura, Waddepally, Hanamkonda.
3. Mr.Mohammed Javeed Pasha, S/o. Nahhnnu, Age:46 Years, Occ: Private Employee, H.No. 2-7-916, Subedari, Alipura, Waddepally, Hanamkonda.
4. Mr. Ravulkar Rajesh, S/o. Ashok Kumar, Age: 37 years, Occ: Pvt. Employee, H.No: 5-5-169, Lashkar Bazar, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 116 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch**

... Disputant

AND

**KOKKARAKONDA RAVI & Others**

... Opponents

4. Mr. Thumma Madhu, S/o, Ramaswamy, Age: 50 Years, Occ: Business, R/o. H.No: 3-85, Bheemaram, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 95 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA-II Branch**

... Disputant

AND

**BODDU VIJAY KRISHNA & Others**

... Opponents

3. Mr. Boda Mahesh, S/o, Shankar, Age: 30 Years, Occ: Mechanical, O/o: SCR Secun drabad Division, H.No: 9-100/A, B.T.M Colony, Shankarpally, Rangareddy.
5. Mr. Dorepally Narayana, S/o, Nagaiah, Age: 41 Years,Occ:Mechanical, O/o: SCR Secundrabad Division, H.No: 4-3, Harajanawada, Pegall Padu, Khammam.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 56 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA-II Branch**

... Disputant

AND

**VALLEM RADHA & Others**

... Opponents

1. Ms. Vallem Radha, W/o, Venkat Reddy, Age: 65 years, Occ: House wife, H.No: 2-4-1599, Ashok colony, Hanamkonda, Warangal.
2. Mr. Vallem Indrasena Reddy, S/o, Venkat Reddy, Age: 46 years, Occ: Superin tendent Police, H.No: 1-7-156, Revenue Colony, Subedari, Hanamkonda.
3. Mr. Syed Iqbal Hassain, S/o, Syed Iqbal , Age: 48 Years, Occ: Typist, H.No:1-9-739, Julywada, Subedari, Hanumakonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 55 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA-II Branch**

... Disputant

AND

**MADISHETTI SHAILAJA & Others**

... Opponents

1. Mrs. Madishetty Shailaja, W/o, Mohan, Age: 41 years, Occ: Business, H.No:16-8-691, Abbani Kunta, Labour Colony, Warangal.
3. Mr. Poloju Vinay Kumar, S/o, Satyanarayana, Age: 37 Years, Occ: Business, H.No: 11-22-481, Kashibugga, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 54 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA-II Branch**

... Disputant

AND

**VALLEM RADHA & Others**

... Opponents

1. Ms. Vallem Radha, W/o, Venkat Reddy, Age: 66 years, Occ:House wife, H.No:2-4-1599, Ashok colony, Hanumakonda.
2. Mr. Vallem Indrasena Reddy, S/o, Venkat Reddy, Age: 47 years, Occ: Superintendent Police, O/o: 4th BN TSSP, H.No:1-7-156, Revenue Colony, Subedari,Hanumakonda.
5. Mr.Pailla Shivaram Reddy, S/o, Narsi Reddy, Age: 53 Years, Occ:Senior Assistant, O/o: 4th BN TSSP, Mamnoor, H.No: 2-403/2, Bank Colony, Bheemaram, Hanumakonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 47 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch**

... Disputant

AND

**PUTTABATHULA VENU & Others**

... Opponents

4. Ms. Mittapalli Nirmala, W/o, Sudharshan, Age: 59 Years, Occ: Business, H.No: 16-6-6/1, Railway Gate, Perukawada, Warangal.
7. Mr. Nune Kumara Swamy, S/o, Somaiah, Age: 47 Years, Occ:Private Employee, H.No:1-7-895, 1st Floor, Nandi hills, Hunter Road, Hanamkonda.
8. Mr. Nandikonda Raju, S/o, Ravinder Reddy, Age: 34 Years, Occ: Private Employee, H.No: 1-7-895, 1st Floor, Nandi hills, Hunter Road, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 46 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch**

... Disputant

AND

**KOKKARAKONDA RAVI & Others**

... Opponents

2. Mr.Thumma Madhu, S/o,Rama Swamy, Age: 49 years, Occ: Private Employee, R/o. H.No: 1-216, Weavers Colony, Mulugu.
3. Mr. Teegala Bharath Kumar, S/o, Sammaiah, Age: 38 Years, Occ: Private Employee, H.No: 3-113/3, Keshavapur, Elkathurthi, Hanumakonda.
4. Mr. Morri Kumara Swamy, S/o, Mallaiah, Age: 40 Years, Occ: Business, H.No: 5-61/3, Nadikuda, Parkal, Hanumakonda.
6. Mr. Nagapuri Suresh, S/o. Rajaiah, Age: 42 Years, Occ: Business, H.No: 5-40, Madipalli, Jammikunta, Karimnagar.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.**Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

# నీట్ కేసులో మరొకరి అరెస్టు

• రేణుకై కెరీర్ సెంటర్ వ్యవస్థాపకుడు శివరాజ్ రఘునాథ్‌ను అదుపులోకి తీసుకున్న సిబిఐ అధికారులు



**న్యూఢిల్లీ :** నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కేసులో అరెస్టు పర్వ కొనసాగుతోంది. సూత్రధారులు, పాత్రధారులను దర్యాప్తు సంస్థ అధికారులు అదుపులోకి తీసుకుంటున్నారు. తాజాగా నీట్ యుజి పేపర్ లీక్‌లో ప్రమేయం ఉందనే ఆరోపణలపై రేణుకై కెరీర్ సెంటర్ వ్యవస్థాపకుడు శివరాజ్ రఘునాథ్ మోటెగావ్‌కర్‌ను ఆదివారం అరెస్టు చేసినట్లు సిబిఐ అధికారులు సోమవారం తెలిపారు. ఈనెల 3న జరిగిన పరీక్షకు సంబంధించిన లీకైన ప్రశ్నపత్రాన్ని అతని నివాసంలో సోదాలు నిర్వహించినప్పుడు అతని వ్యక్తిగత మొబైల్ ఫోన్ నుండి స్వాధీనం చేసుకున్న తర్వాత, ఆదివారం సాయంత్రం మోటెగావ్‌కర్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. పేపర్ లీకేజీ, వ్యాప్తిలో పాలుపంచుకున్న వ్యవస్థీకృత ముఠాలో మోటెగావ్‌కర్ ఒక క్రియాశీల సభ్యుడు అని అధికారులు ఆరోపించారు. దేశవ్యాప్తంగా, విదేశాలలో అత్యంత కీలకమైన ఈ పరీక్ష జరగడానికి దాదాపు 10 రోజుల ముందు, ఇతర నిందితులతో కలిసి పన్నిన కుట్రలో భాగంగా మోటెగావ్‌కర్ ప్రశ్నపత్రం, జవాబులను అందుకున్నారని అరెస్టుకు గల కారణాలలో ఏజెన్సీ పేర్కొంది. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్‌లో తొలగించబడిన డేటా ఏదైనా ఉంటే దానిని తిరిగి పొందేందుకు, దానిని ఫోరెన్సిక్ విశ్లేషణ కోసం పంపుతామని వారు తెలిపారు. లీకైన ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల కాపీలను మోటెగావ్‌కర్ చేతిరాత నోట్ల రూపంలో పలువురికి అందించారని, పరీక్ష జరిగిన తర్వాత వాటిని ధ్వంసం చేశారని ఏజెన్సీ ఆరోపించింది. ఆదివారం మధ్యాహ్నం లాతూర్‌లోని శివనగర్ ప్రాంతంలో ఉన్న కోచింగ్ సెంటర్‌లో ఏజెన్సీ సోదాలు నిర్వహించింది. శుక్రవారం అదే ప్రాంతంలోని అతని నివాసంలో మోటెగావ్‌కర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ప్రశ్నించారు. సిబిఐ కస్టడీలో ఉన్న మనీషా వాఘ్మారే అనే మహిళ ద్వారా ఒకరికొకరు పరిచయమైన కెమిస్ట్రీ లెక్చరర్ పివి కులకర్ణిని, బయాలజీ లెక్చరర్ మనీషా మంధారేను ఏజెన్సీ ఇంతకు ముందే అరెస్టు చేసింది.

**ఎన్‌టిఎ చైర్‌పర్సన్‌కు పార్లమెంటరీ కమిటీ సమన్లు**

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)లో సంస్కరణల అమలు, నీట్‌యుజి 2026 పేపర్ లీక్ కేసును సమీక్షించాలని పార్లమెంటరీ కమిటీ నిర్ణయించింది. ఈ చర్చల కోసం ఎన్‌టిఎ చైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి, ఇతర అధికారులకు కమిటీ సమన్లు జారీ చేసింది. వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు కేంద్రీకృత ప్రవేశ పరీక్షలు నిర్వహించే ఎన్‌టిఎలో జరిగిన పేపర్ లీక్ ఆరోపణలు, సంస్కరణలపై విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల అభిప్రాయాలను విద్యా, మహిళలు, పిల్లలు, యువత, క్రీడల పార్లమెంటరీ స్థాయీ కమిటీ ఈనెల 21న కోరనుందని రాజ్యసభ నోటీసులో పేర్కొంది. ఎన్‌టిఎ సంస్కరణలపై కె. రాధాకృష్ణన్ కమిటీ నివేదిక అమలును సమీక్షించడం, నీట్‌యుజి పేపర్ లీక్ ఆరోపణలపై దర్యాప్తుకు సంబధించిన తాజా సమాచారం అందించడం ఈ కమిటీ అజెండాలో ఉన్నాయి. కాంగ్రెస్ నాయకుడు దిగ్విజయ్ సింగ్ నేతృత్వంలోని ఈ కమిటీ, చర్చల కోసం విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి వినీత్ జోషి, ఎన్‌టిఎ చైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషిలకు సమన్లు జారీ చేసింది. విద్యపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ప్రభావం, విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంచే వ్యూహాలపై కూడా ఈ కమిటీ చర్చిస్తుంది. ఈ చర్చలకు ఆంత్రోపిక్ ఇండియా, ప్రథమ్, ఐఐటి కాన్పూర్, ఇన్ఫోసిస్, ఐఐటి మద్రాస్‌ల ప్రతినిధులను పిలిపించారు.

సాంకేతిక రంగంలో భారత్–స్వీడన్ బృహత్తర ప్రణాళిక

# ఐదేళ్లలో రెట్టింపు వాణిజ్యమే లక్ష్యం

• స్వీడన్ పర్యటనలో మేలైన ఫలితాలు: మోదీ



**గొథెన్‌బర్గ్(స్వీడన్):** భారత్–స్వీడన్ మధ్య కృత్రిమ మేధ సహా సాంకేతికరంగంలో ఒక బృహత్తర ప్రణాళికకు రంగం సిద్ధమైంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వీడన్ పర్యటన సందర్భంగా ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యం విషయంలో సత్ఫలితాలు వచ్చాయి. సోషల్ మీడియా ద్వారా ఈ మేరకు మోదీ స్వయంగా ఒక పోస్టింగ్ పెట్టారు. వాణిజ్యం,సాంస్కృతిక రంగంలో ఇరుదేశాలమధ్యా సంబంధాల విస్తరణ,కృత్రిమ మేధ, కీలక వ్యూహాత్మక, ఆర్థికరంగాలతోపాటు కొత్తగా రూపుదిద్దుకుంటున్న నూతనసాంకేతిక రంగంలో కూడా సహకారాన్ని పటిష్టవంతం చేసే విషయాలను చర్చించామన్నారు. ఈ సమావేశంలో స్వీడన్ యువరాణి విక్టోరియా కూడా భాగం పంచుకున్నారని మోదీ పేర్కొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రెండు దేశాలమధ్యా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని, పెట్టుబడులను రెట్టింపు చేసే దిశగా కలిసి కృషి చేయాలని నాయకులు ఇద్దరూ అంగీకరించారు. స్థిరత్వం,భద్రత,కొత్తతరం ఆర్థికభాగస్వామ్యం,కొత్తగా రూపుదిద్దుకుంటున్న సాంకేతికత అనే నాలుగు మూల స్తంభాలు వ్యూహాత్మక సంభాషణలకు ఊతంగా ఉంటాయి. భారత్–స్వీడన్ ఉమ్మడి నవీన ఆవిష్కరణల భాగస్వామ్యం 2.0ను కూడా ఇరుదేశాలు ప్రారంభిస్తాయి. అదేవిధంగా భారత్–యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాన్ని కూడా వీలైనంత త్వరగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటాయి. తద్వారా రెండు దేశాల వాణిజ్యం మరింత లోతుగా విస్తరిస్తుంది. అంకుర సంస్థలను కూడా అనుసంధానించే కార్యక్రమం చేపడతారు. యువతకు ఉద్యోగావకాశాలపై ఇరువైపులా దృష్టి పెడతారు.ఆరోగ్య సంరక్షణలో నవీన ఆవిష్కరణ చర్యలకు సహకారాన్ని ఈ ప్రణాళికలో అమలు చేస్తారు. ఇందుకోసం కృత్రిమ మేధను ఉపయోగిస్తారు. పరిశోధనలకు వీలుగా ఉమ్మడిగా ఇరువైపులా అత్యున్నతస్థాయి వృత్తి నిపుణులను ఇచ్చిపుచ్చుకుంటారు. పరస్పర పర్యటనలకు, స్థిరమైన ప్రాజెక్టుల నిర్వహణకు ప్రోత్సహిస్తారు. సాంస్కృతిక,మేధోపరమైన కార్యకలాపాలను విస్తరించేందుకు వికాస్ భి వికసిత్ భీ అనే ఇతివృత్తంతో ప్రజలమధ్య సంబంధాలను బలోపేతం చేస్తారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీకి స్వీడన్‌కు చెందిన అత్యున్నతమైన పౌర పురస్కారం 'రాయల్ ఆర్డర్ ఆఫ్ ద పోలార్ స్టార్,డిగ్రీ కమాండర్ గ్రాండ్ క్రాస్''ను ఇచ్చి సత్కరించారు. భారత్–స్వీడన్ మధ్య సంబంధాలను మెరుగుపరచేందుకు చేసిన కృషికి గుర్తింపుగా మోదీకి ఈ పురస్కారం లభించింది. ''స్వీడన్‌లో నా పర్యటనలో అనేక ప్రాధాన్యతలున్నాయి. అనేక ముఖ్యమైన ఫలితాలు లభించాయి. ఇది రెండు దేశాల మధ్యా సంబంధాలలో ఒక ఉత్తేజాన్ని తీసుకువస్తుంది'' అని సోషల్ మీడియా పోస్టులో ఆయన పేర్కొన్నారు.రెండు దేశాలమధ్యా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఉమ్మడి నవీన ఆవిష్కరణ భాగస్వామ్యం–2.0 స్థాయికి అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. సాంకేతిక,కృత్రిమ మేధ రంగాలలో రెండు దేశాలకూ ప్రయోజనకరమైన, ఆసక్తిగత లక్ష్యాలను ఏర్పాటు చేసుకునేందుకు, రాబోయే ఐదేళ్ళలో వాణిజ్యం రెట్టింపు చేసేందుకు తన పర్యటన ఉపయోగపడిందని పేర్కొన్నారు. గత ఏడాదిలో రెండు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 7.75 బిలియన్ డాలర్లకు చేరుకుంది.విదేశీ వ్యవహారాలమంత్రిత్వశాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం,రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి వెళ్ళాయి. 2026–2030 మధ్యకాలంలో ఒక ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను రెండు దేశాలు అమలు చేస్తాయి. ఆర్థికరంగం,భద్రతను సుస్థిరం చేసుకోవడం,కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం,విశ్వనీయస్థాయిలో అనుసంధానాలను పెంచుకోవడం,స్థిరమైన సహకారం వృద్ధి చేయడం లక్ష్యాలుగా ఉంటాయి.

# మహిళలకు నెలకు రూ.3,000

• బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం.. • జూన్ 1 నుంచి సంక్షేమ పథకాల అమలు • మతపరమైన సంక్షేమ పథకాలు, ప్రోత్సాహకాలు రద్దు



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో హామీ మేరకు కొన్ని పథకాల అమలుపై నిర్ణయం తీసుకున్నారు కోల్‌కతాలో సోమవారం సిఎం సువేందు అధికారి ఆధ్వర్యంలో రెండోసారి క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ భేటీలో.. జూన్ 1 నుంచి పలు పథకాల అమలు చేయాలని నిర్ణయించారు. క్యాబినెట్ భేటీలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపై చర్చ జరిపి, ఆమోదం తెలిపారు. దీని ప్రకారం.. వచ్చే జూన్ 1 నుంచి 'అన్నపూర్ణ' పథకం అమలు చేస్తారు. అర్హులైన మహిళలకు ఈ పథకం కింద నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే, ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు జూన్ 1 నుంచి ఉచిత ప్రవేశం కల్పిస్తారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే, సిఎఎ చట్టం కింద భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న మహిళలకు కూడా సంక్షేమ పథకాలు అందిస్తామని బెంగాల్ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అగ్నిమిత్ర పాల్ తెలిపారు. ఇప్పటికే అమలవుతున్న లక్ష్మీ భండార్ పథకం లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేయకుండానే అన్నపూర్ణ పథకానికి అర్హత పొందుతారని మంత్రి చెప్పారు. ఇంకా ఈ పథకం పొందలేని వారు దరఖాస్తు చేసుకునేందుకు త్వరలోనే కొత్త పోర్టల్ ప్రారంభిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ శాఖల సిబ్బంది కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. మరోవైపు మతపరమైన సంక్షేమ పథకాల్ని, ప్రోత్సహకాల్ని జూన్ 1 నుంచి రద్దు చేయబోతున్నట్లు తెలిపారు. దీని ప్రకారం మదర్సాలకు అందించే సాయం ఆగిపోయే అవకాశం ఉంది. అలాగే, ఒబిసిలకు అందించే పథకాల అమలుకు కొత్త కమిషన్ ఏర్పాటు చేయబోతున్నారు. త్వరలో ప్రభుత్వం కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్ని కొనుగోలు చేయనుంది. కేంద్రంతో కలిసి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయబోతున్నట్లు ఇటీవలే సువేందు అధికారి ప్రభుత్వం ప్రకటించింది.

# బిజెపికి దూరదృష్టి లోపించింది

• కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ద్రవ్యోల్బణాన్ని పెంచుతోంది • కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపాటు



**న్యూఢిల్లీ/ బెంగళూరు :** భారత్‌లో పెట్రో ధరల పెంపునకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. వారికి దూరదృష్టి లోపించిందని, దేశంలో ద్రవ్యోల్బణాన్ని పెంచుతున్నారని ఆరోపించారు. బిజెపి అవకాశాలపై ప్రభావం పడుతుందనే భయంతో, నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలు ముగిసే వరకు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేసిందని కూడా ఆయన ఆరోపించారు. సోమవారం ఖర్గే విలేకరులతో మాట్లాడుతూ 'మోదీ ఎన్నికలకు ముందే ఇది చేసి ఉంటే, దాని ప్రభావం ఆయనకు తెలిసి ఉండేది. ధరల పెంపు ఎన్నికలలో తన పార్టీని ప్రభావితం చేస్తుందని గ్రహించి, ఆయన ఈ సమాచారాన్ని ఇన్నాళ్లు దాచిపెట్టారు. ఇప్పుడు, ఎన్నికలు ముగిసిన వెంటనే, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచారు' అని మండిపడ్డారు. 'బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వానికి, మోదీకి దూరదృష్టి లోపించింది. మేము ఈ విషయాన్ని లేవనెత్తుతాము. వారి వల్లే ద్రవ్యోల్బణం పెరుగుతోంది, పేదలకు రావలసిన వాటా అందడం లేదు' అని ఖర్గే అన్నారు. పశ్చిమ ఆసియా సంఘర్షణ నేపథ్యంలో, ప్రపంచ ముడిచమురు ధరలు విపరీతంగా పెరగడంతో ఇంధన రిటైలర్లకు నష్టాలు పెరుగుతున్న తరుణంలో, నాలుగు సంవత్సరాలకు పైగా కాలంలో తొలిసారిగా శుక్రవారం పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ. 3 చొప్పున పెంచారు. అసోం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన 16 రోజుల తర్వాత ఈ పెంపు చోటుచేసుకుంది. ఇదిలా ఉండగా, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆర్థిక వ్యవస్థ పరిస్థితిని ప్రజల నుంచి దాచిపెడుతోందని ఖర్గే ఆరోపించారు. ఆదివారం ప్రభుత్వం సిఎన్‌జి ధరలను పెంచిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజుల్లో ధరలు పెంచడం ఇది రెండోసారి.

# ఐదు రోజుల్లో కేరళలో ఉరుములు, మెరుపులు

**తిరువనంతపురం :** నైరుతి రుతుపవనాలు ఈనెల 26 నాటికి కేరళలో ప్రవేశించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) సోమవారం తెలిపింది. రుతుపవనాల రాక 26కు నాలుగు రోజుల ముందు లేదా ఆ తర్వాత, అంటే నాలుగు రోజుల వ్యత్యాసంతో ఉండవచ్చని ఆ శాఖ పేర్కొంది. రాబోయే ఐదు రోజుల పాటు కేరళ, మాహేలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, దానిని ఆనుకుని ఉన్న ప్రాంతాలపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఈ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీని ఫలితంగా కేరళ, దక్షిణ అంతర్గత కర్ణాటక, రాయలసీమ, దక్షిణ లక్షద్వీప్‌ను ఆనుకుని ఉన్న ఆగ్నేయ అరేబియా సముద్రంపై అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉందని ఆ శాఖ వివరించింది. నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని చాలా ప్రాంతాలకు, కన్యాకుమారి ప్రాంతంలోని కొన్ని భాగాలకు విస్తరించాయని కూడా ఆ శాఖ తెలిపింది. నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలకు, అండమాన్ సముద్రంలోని అధిక భాగాలకు, అండమాన్, నికోబార్ దీవుల మీదుగా, అలాగే తూర్పుమధ్య బంగాళాఖాతంలోని కొన్ని భాగాలకు కూడా రుతుపవనాలు విస్తరించాయని ఐఎండి వెల్లడించింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో, సోమవారం కేరళలోని రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 10 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ఐఎండి జారీ చేసింది. కన్నూర్, కాసరగోడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా, త్రిశూర్, పాలక్కాడ జిల్లాలు మినహా మిగిలిన 10 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. మంగళవారం నాడు తొమ్మిది జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ఐఎండి జారీ చేసింది.

# వ్యాన్, ట్రక్కు ఎదురెదురుగా ఢీ

పది మంది దుర్మరణం

ఉత్తరప్రదేశ్‌లోని లఖిపూర్‌లో ఘటన



**లఖింపూర్:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. సిసయ్యా–లఖింపూర్ జాతీయ రహదారిపై సోమవారం ఒక వ్యాన్ ట్రక్కును ఎదురుగా ఢీకొట్టింది. ఈ ఘటనలో పది మంది మరణించిట్లు పోలీసులు తెలిపారు. వ్యాన్ లఖింపూర్ నుండి సిసయ్యా వైపు వెళ్తుండగా ఉంచ్‌గావ్, భరేహ్తా గ్రామాల మధ్య ప్రమాదం జరిగింది. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న తొమ్మిది మంది ప్రయాణికులు, డ్రైవర్ సహా మొత్తం పది మంది మృతి చెందినట్లు ధౌరహ్రా సర్కిల్ అధికారి షంషేర్ బహదూర్ సింగ్ తెలిపారు. ఎదురుగా వస్తున్న ట్రక్కును వ్యాన్ ఢీకొనడంతో, తొమ్మిది మంది ఘటనా స్థలంలోనే మరణించారని, మరొకరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారని లఖింపూర్ ఖేరీ జిల్లా మేజిస్ట్రేట్ అంజని కుమార్ సింగ్ విలేకరులకు తెలిపారు. అయితే, ఈ ఘటనలో వ్యాన్ నుజ్జునుజ్జు అయ్యింది. శిథిలాల మధ్య చిక్కుకున్న మృతదేహాలను పోలీసులు, స్థానికులు అతి కష్టం మీద వెలికితీశారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని శవ పరీక్షలు నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని సమీప కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. మరణించిన వారిలో ఏడుగురిని జైదీప్ సింగ్ (25), పవన్ (23), సోహన్ (21), రామ్ గోయల్ (42), సహజరామ్ (35), పప్పు (18) (వీరందరూ బహ్రైచ్ జిల్లా వాసులు), అద్నాన్ ఖాన్ (15) (లఖింపూర్ ఖేరీ జిల్లా వాసి) గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మరణించిన మిగిలిన వ్యక్తుల వివరాలను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ధౌరహ్రా సర్కిల్ అధికారి షంషేర్ బహదూర్ సింగ్ పిటిఐతో చెప్పారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినందుకు సంతాపం తెలుపుతూ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. 'లఖింపూర్ ఖేరీ జిల్లాలో జరిగిన ఈ దురదృష్టకర రహదారి ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరం. హృదయవిదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాతులకు, బాధితులకు తక్షణమే తగిన సహాయం అందించాలని స్థానిక యంత్రాంగాన్ని ఆదేశించాను' అని ఆయన పేర్కొన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ప్రకటించారు.

**రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి**

ట్రక్కు, వ్యాన్ ఎదురెదురుగా ఢీకొన్ని ఘటనలో పది మంది ప్రాణాలు కోల్పోవడం దిగ్భ్రాంతికి గురిచేసిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మృతులకు సంతాపం, వారి కుటుంభ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరి చొప్పున రూ. 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 50వేల తక్షణ సాయం అందజేయనున్నట్లు ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.


BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 43 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., KU X ROAD-Branch**

... Disputant

AND

**PATTURI VENU & Others**

... Opponents

1. Mr. Patturi Venu, S/o, Veeraiah, Age: 35years, Occ: Business, H.No: 1-7-1831/47, Ambedkar Nagar, Balasamudram, Hanumakonda.
4. Ms. Kemidi Rajeshwari, W/o, Somaiah, Age: 48 Years, Occ:Private Employee, H.No: 2-8-1/2A, Kurmawada, Jangaon.
5. Mr. Beemanadam Sandeep, S/o, Venkatadasu, Age: 30 Years, Occ: Private Employee, H.No: 4-10-5, Sanjay Nagar, Jangaon.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 45 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch**

... Disputant

AND

**LINGOJU VIJAY KUMAR & Others**

... Opponents

1. Sri. Lingoju Vijay Kumar, S/o, Rama Brahma Chary, Age: 57 Yrs, Occu: Pvt. Employee, R/o: H.No: 1-77/15, Maripeda Yellampet, Warangal.
2. Sri.Vuppoju Aruna Kumari, D/o. Surender, Age: 55 Yrs, Occu: Conductor, O/o: T.S.R.T.C, Warangal-1 Depot, R/o:H.No:1-77/15, Maripeda Yellampet, Warangal.
4. Smt. Pothuganti Laxmi, W/o, Mogili, Age: 57 Yrs, Occu:Conductor, O/o: T.S.R.T.C, Warangal-1 Depot, R/o: H.No: 7-1-131/4/1, Laxmipuram, Hanamkonda, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 117 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch**

... Disputant

AND

**TAYYABA FATHIMA & Others**

... Opponents

1. Ms.Tayyaba Fathima, W/o. Jaweed Pasha, Age: 40 years, Occ: Business, H.No. 2-7-916, Subedari, Alipura, Waddepally, Hanamkonda.
3. Mr.Mohammed Javeed Pasha, S/o. Nahhnnu, Age:46 Years, Occ: Private Employee, H.No. 2-7-916, Subedari, Alipura, Waddepally, Hanamkonda.
4. Mr. Ravulkar Rajesh, S/o. Ashok Kumar, Age: 37 years, Occ: Pvt. Employee, H.No: 5-5-169, Lashkar Bazar, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 116 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch**

... Disputant

AND

**KOKKARAKONDA RAVI & Others**

... Opponents

4. Mr. Thumma Madhu, S/o, Ramaswamy, Age: 50 Years, Occ: Business, R/o. H.No: 3-85, Bheemaram, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 95 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA-II Branch**

... Disputant

AND

**BODDU VIJAY KRISHNA & Others**

... Opponents

3. Mr. Boda Mahesh, S/o, Shankar, Age: 30 Years, Occ: Mechanical, O/o: SCR Secun drabad Division, H.No: 9-100/A, B.T.M Colony, Shankarpally, Rangareddy.
5. Mr. Dorepally Narayana, S/o, Nagaiah, Age: 41 Years,Occ:Mechanical, O/o: SCR Secundrabad Division, H.No: 4-3, Harajanawada, Pegall Padu, Khammam.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 56 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA-II Branch**

... Disputant

AND

**VALLEM RADHA & Others**

... Opponents

1. Ms. Vallem Radha, W/o, Venkat Reddy, Age: 65 years, Occ: House wife, H.No: 2-4-1599, Ashok colony, Hanamkonda, Warangal.
2. Mr. Vallem Indrasena Reddy, S/o, Venkat Reddy, Age: 46 years, Occ: Superin tendent Police, H.No: 1-7-156, Revenue Colony, Subedari, Hanamkonda.
3. Mr. Syed Iqbal Hassain, S/o, Syed Iqbal , Age: 48 Years, Occ: Typist, H.No:1-9-739, Julywada, Subedari, Hanumakonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 55 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA-II Branch**

... Disputant

AND

**MADISHETTI SHAILAJA & Others**

... Opponents

1. Mrs. Madishetty Shailaja, W/o, Mohan, Age: 41 years, Occ: Business, H.No:16-8-691, Abbani Kunta, Labour Colony, Warangal.
3. Mr. Poloju Vinay Kumar, S/o, Satyanarayana, Age: 37 Years, Occ: Business, H.No: 11-22-481, Kashibugga, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 54 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA-II Branch**

... Disputant

AND

**VALLEM RADHA & Others**

... Opponents

1. Ms. Vallem Radha, W/o, Venkat Reddy, Age: 66 years, Occ:House wife, H.No:2-4-1599, Ashok colony, Hanumakonda.
2. Mr. Vallem Indrasena Reddy, S/o, Venkat Reddy, Age: 47 years, Occ: Superintendent Police, O/o: 4th BN TSSP, H.No:1-7-156, Revenue Colony, Subedari,Hanumakonda.
5. Mr.Pailla Shivaram Reddy, S/o, Narsi Reddy, Age: 53 Years, Occ:Senior Assistant, `O/o: 4th BN TSSP, Mamnoor, H.No: 2-403/2, Bank Colony, Bheemaram, Hanumakonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 47 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch**

... Disputant

AND

**PUTTABATHULA VENU & Others**

... Opponents

4. Ms. Mittapalli Nirmala, W/o, Sudharshan, Age: 59 Years, Occ: Business, H.No: 16-6-6/1, Railway Gate, Perukawada, Warangal.
7. Mr. Nune Kumara Swamy, S/o, Somaiah, Age: 47 Years, Occ:Private Employee, H.No:1-7-895, 1st Floor, Nandi hills, Hunter Road, Hanamkonda.
8. Mr. Nandikonda Raju, S/o, Ravinder Reddy, Age: 34 Years, Occ: Private Employee, H.No: 1-7-895, 1st Floor, Nandi hills, Hunter Road, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M**. Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL

ARB.NO. 46 of 2025

Between:

**KANAKADURGA CHIT FUNDS PRIVATE LIMITED., HANAMKONDA- Branch**

... Disputant

AND

**KOKKARAKONDA RAVI & Others**

... Opponents

2. Mr.Thumma Madhu, S/o,Rama Swamy, Age: 49 years, Occ: Private Employee, R/o. H.No: 1-216, Weavers Colony, Mulugu.
3. Mr. Teegala Bharath Kumar, S/o, Sammaiah, Age: 38 Years, Occ: Private Employee, H.No: 3-113/3, Keshavapur, Elkathurthi, Hanumakonda.
4. Mr. Morri Kumara Swamy, S/o, Mallaiah, Age: 40 Years, Occ: Business, H.No: 5-61/3, Nadikuda, Parkal, Hanumakonda.
6. Mr. Nagapuri Suresh, S/o. Rajaiah, Age: 42 Years, Occ: Business, H.No: 5-40, Madipalli, Jammikunta, Karimnagar.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on. **12-06-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.**Before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

# ప్లేఆఫ్స్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్

## చెన్నై సూపర్‌కింగ్స్‌పై ఐదు వికెట్ల తేడాతో విజయం



ప్లే ఆఫ్స్ రేసులో సన్‌రైజర్స్ హైదరాబాద్ ముందడుగు వేసింది. కీలక మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయంతో ఐదుసార్లు ఛాంపియన్ ఆశలపై కమిన్స్ సేన నీళ్లు చల్లింది. సీఎస్కే నిర్దేశించిన 181 ఛేదనలో ఇషాన్ కిషన్(70), క్లాసెన్(47) అర్ధశతక భాగస్వామ్యంతో గెలుపు వైపు నడిపారు. క్లాసెన్ ఔటైనా.. ఇషాన్ 4, 6 తో తేలిక చేయగా సలీల్ అరోరా(10 నాటౌట్), స్మరన్(5 నాటౌట్) ముగించారు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టు గుజరాత్ టైటాన్స్ సైతం నాకౌట్కు అర్హత సాధించింది. పంతొమ్మిదో సీజన్లో ప్లే ఆఫ్స్ బెర్తుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ మరింత చేరువైంది. చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ను తక్కువకే కట్టడి చేసిన ఆరెంజ్ ఆర్మీ.. లక్ష్యాన్ని ఉఫ్మనిపించింది. ఓపెనర్లు విఫలమైనా.. మాజీ కెప్టెన్ ఇషాన్ కిషన్(70), క్లాసెన్(47) ఖతర్నాక్ ఆటతో చెన్నై నాకౌట్ ఆశలను ఆవిరి చేశారు. సొంతగడ్డపై ఆఖరి మ్యాచ్ కావడంతో విజయంకోసం సీఎస్కే గట్టిగానే పోరాడింది.

**ఇషాన్, క్లాసెన్ నిలబడగా..**

ప్రత్యర్థిని 180కే కట్టడి చేసిన సన్‌రైజర్స్ ఆరంభంలోనే ట్రావిస్ హెడ్(6) వికెట్ కోల్పోయింది. ఇంప్యాక్ట్ సబ్గా వచ్చిన హెడ్ ముకేశ్ ఓవర్లో అతడికే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం అభిషేక్ శర్మ(26), ఇషాన్ కిషన్(70)లు రిస్క్ తీసుకోకుండా పవర్ ప్లేలో వికెట్ పడకుండా పరుగులు సాధించారు. కానీ, అకీల్ హొసేన్ పక్కా ప్లాన్తో అభిషేక్‌ను బోల్తా కొట్టించాడు. హొసేన్, నూర్ అహ్మద్ స్పిన్ దయాన్ని సమర్థంగా ఎదుర్కొన్న హెన్రిచ్ క్లాసెన్(47) ఇచ్చిన సులువైన క్యాచ్ను స్పెన్సర్ వదిలేశాడు. 18 పరుగుల వద్ద బతికిపోయిన ఈ చిచ్చరపిడుదు వెంటనే 6, 4తో రన్‌రేటును తగ్గించాడు. ఆచితూచి ఆడుతూ వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదిన ఈ జంట అర్ధ శతక భాగస్వామ్యంతో చెన్నై ని భయపెట్టింది. నూర్ ఓవర్లో క్లాసెన్ను శాంసన్ రెప్పపాటులో స్టంపౌట్ చేసి ఆశలు రేపాడు. అప్పటికి సన్రైజర్స్ విజయానికి 33 బంతుల్లో 50 రన్స్ కావాలి. నితీశ్ రెడ్డి(11) ఔటైనా ఇషాన్ తగ్గలేదు. ముకుల్ ఓవర్లో అతడి స్ట్రెయిట్ బౌండరీ, లెగ్ సైడ్ సిక్సర్తో సమీకరణం 12 బంతుల్లో 13గా మారింది. ఇషాన్ వెనుదిరిగినా.. సలీల్ అరోరా(10 నాటౌట్), స్మరన్(5 నాటౌట్) లాంఛనం ముగించగా.. సన్రైజర్స్ 5 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. దాంతో, సొంత మైదానంలో విజయంతో ప్లే ఆఫ్స్ పోటీలో నిలవాలనుకున్న చెన్నై నిరాశలో కూరుకుపోయింది.

**బ్రెవిస్ మెరుపులతో..** చావోరేవో పోరులో దంచేయాలనుకున్న సీఎస్కేను కమిన్స్(328) దెబ్బతీశాడు. నిప్పులు చెరుగుతూ సీఎస్కే టాపార్డర్ను ప్యాటీ కూల్చగా.. మిడిలార్డర్ను షకీబ్ హుస్సేన్(234), ఇషాన్ ఇబ్బంది పెట్టాడు. మిడిల్ ఓవర్లలో డెవాల్ బ్రెవిస్(44), కార్తిక్ శర్మ(32)లు రాణించగా.. శివం దూబే(26) మెరుపులతో చెన్నై 181 పరుగులు చేసింది.

# బ్యాడ్మింటన్‌లో సాత్విక్- చిరాగ్‌లకు రజతం




**బ్యాంకాక్:** భారత డబుల్స్ స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్‌చిరాగ్ శెట్టి థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో రజతంతో సరిపెట్టారు. ఈ సీజన్‌లో ఆడిన తొలి ఫైనల్లో టైటిల్ కోసం అద్భుతంగా పోరాడినా.. నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకొని ఆశలు రేపినా చివరకు రన్నరప్‌తోనే తిరిగొచ్చారు. ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్ తుదిపోరులో ప్రపంచ 4వ ర్యాంకర్ సాత్విక్ చిరాగ్ ద్వయం 12–21, 23–25 తేడాతో లియో రాలీ కర్నాండో డేనియల్ మార్టిన్ (ఇండోనేషియా) జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. తొలి గేమ్‌లో భారత జోడీ ఆరంభం నుంచే లయ తప్పి వరుస తప్పిదాలు చేసింది. కానీ, రెండో గేమ్‌లో మాత్రం మెరుగైన ప్రదర్శన చేసింది. ఇండోనేషియా షట్లర్ మార్టిన్ తన పదునైన స్మాష్‌లతో భారత డిఫెన్స్‌ను పరీక్షించగా.. సాత్విక్ చిరాగ్ గట్టి పోటీ ఇస్తూ స్కోరును 5–5తో సమం చేశారు. ఆ తర్వాత చిరాగ్ కొట్టిన అద్భుతమైన నెట్ రిటర్న్‌తో 7–5తో ఆధిక్యం అందుకున్న భారత జోడీ 11–9తో విరామానికి వెళ్లింది. అయితే ఇండోనేసియా ద్వయం 14–14తో స్కోరు సమం చేసింది. ఇరు జంటలూ 19–19తో నిలిచిన దశలో ఆట అత్యంత ఉత్కంఠగా సాగింది. ఇండోనేషియా జోడీ వరుసగా మ్యాచ్ పాయింట్లపై నిలిచినా సాత్విక్ చిరాగ్ అద్భుతమైన డిఫెన్స్తో నాలుగు సార్లు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుంటూ స్కోరును 23–23తో సమం చేసింది. అయితే ఐదో మ్యాచ్ పాయింట్ వద్ద మార్టిన్ కొట్టిన పవర్ఫుల్ షాట్ను రిటర్న్ చేసే క్రమంలో షటిల్ను నెట్కు కొట్టిన భారత జోడీ మ్యాచ్ కోల్పోయింది.

# యువతరంగం: వీరిలో మీరు ఎవరు?

ఇంట్రోవర్ట్, ఎక్స్‌ట్రోవర్ట్, అంబివర్ట్, ఆప్టిమిస్ట్, పెస్సిమిస్ట్, రియలిస్ట్, ఐడియలిస్ట్, పర్ఫెక్షనిస్ట్, అడ్వెంచరర్, నర్చరర్, లీడర్, థింకర్ వంటి వ్యక్తిత్వ ధోరణులు మనుషుల ప్రవర్తన, ఆలోచన, నిర్ణయ ప్రక్రియలను అర్థం చేసుకోవడానికి ఉపయోగపడే విభజనలు. ఇవి ఖచ్చితమైన గడులు కావు. ఎందుకంటే, ఇవి పరస్పరం మిళితంగా కనిపిస్తాయి. స్థూలంగా ఉన్న ఈ విభజనలో ఏ కోవకు చెందుతామన్నది ఎవరికివారు పరిశీలించుకొని, నిర్ధారించుకోవాలి.

**అంతర్ముఖుడు (ఇంట్రోవర్ట్)...** అంతర్ముఖుడు శక్తిని నిశ్శబ్ద వాతావరణం నుంచి పొందుతాడు. పెద్ద సమూహాల్లో ఎక్కువసేపు గడపడానికి అసహనం వ్యక్తంచేస్తాడు. ఒంటరిగా చదవడం, ఆలోచించడం, రచించడం, ప్రకృతిలో నడక చేయడం వంటి కార్యకలాపాలు అతనికి మానసిక పునరుత్థానాన్ని ఇస్తాయి. అతను తక్కువగా మాట్లాడినా లోతుగా ఆలోచిస్తాడు. విస్తృత పరిచయాల కంటే కొద్దిమంది వ్యక్తులతో గాఢమైన అనుబంధాలను నిర్మించడంపై దృష్టి పెడతాడు. సామాజికంగా చురుకుదనం తక్కువగా కనిపించినా, అతని అంతర్గత విశ్లేషణ సామర్థ్యం బలంగా ఉంటుంది. సమస్యలను తర్కబద్ధంగా పరిశీలించి, నిర్ణయానికి రావడానికి సమయం తీసుకుంటాడు. అతను మాట్లాడినప్పుడు సాధారణంగా సారవంతమైన విషయాలనే ప్రస్తావిస్తాడు.

**బహిర్ముఖుడు (ఎక్స్‌ట్రోవర్ట్)...**అంతర్ముఖుడుకు పూర్తి విరుద్ధమైన వాడు బహిర్ముఖుడు. సమూహంలో ఉండటం ద్వారా ఉత్సాహాన్ని పొందుతాడు. కొత్త వ్యక్తులతో పరిచయాలు ప్రారంభించడం, చర్చలను నడిపించడం, సామూహిక కార్యక్రమాల్లో పాల్గొనడం అతనికి సహజం. ఒంటరిగా ఎక్కువసేపు ఉండడం అతనికి నిరుత్సాహాన్ని కలిగించవచ్చు. ఇలాంటి వ్యక్తులు నాయకత్వ పాత్రల్లో, మార్కెటింగ్, బోధన, ప్రజాసంబంధాలు వంటి రంగాల్లో చురుకుగా కనిపిస్తారు. ఏ విషయమైనా త్వరగా స్పందిస్తారు, చర్చల్లో ముందుంటారు, నెట్‌వర్కింగ్ ద్వారా అవకాశాలను సృష్టించుకుంటారు. సమూహ శక్తిని సమన్వయపరచడంలో నైపుణ్యం చూపుతారు. అయితే నిరంతర సామాజిక ఉత్తేజం కొన్నిసార్లు లోతైన ఆత్మపరిశీలనకు అవకాశాన్ని తగ్గించవచ్చు. కాబట్టి బహిర్ముఖుడు కూడా నిశ్శబ్ద సమయాన్ని వినియోగించుకోవడం ద్వారా సమతుల్యత సాధించాలి.

**అంబివర్ట్...** అంబివర్ట్ అంతర్ముఖ–బహిర్ముఖ లక్షణాలను సమతుల్యంగా కలిగి ఉంటాడు. పరిస్థితి, సందర్భం, లక్ష్యానికి అనుగుణంగా తన ప్రవర్తనను మార్చుకుంటాడు. అవసరమైతే చర్చను నడిపిస్తాడు.. లేదంటే, నిశ్శబ్దంగా పరిశీలిస్తాడు. ఈ అనుకూలత సామాజిక, వృత్తి రంగాల్లో ప్రయోజనకరం. సమూహంలో మమేకం కావడానికి ఉపయోగపడుతుంది. అంబివర్ట్ ఒంటరిగా లోతైన పనిని పూర్తి చేయగలడు. ఎక్కువ మంది వ్యక్తులు పూర్తిగా ఒకే ధ్రువానికి చెందరు. అంటే, భిన్న లక్షణాలను తమలో ఇముడ్చుకుంటారు. అంబివర్ట్ లక్షణాలు కూడా అదే విధంగా, మిశ్రమ రూపం లో కనిపిస్తాయి. ఈ సమతుల్యత ఒత్తిడిని తగ్గించి, అనుకూల నిర్ణయాలకు దోహదం చేస్తుంది.

**ఆశావాది (ఆప్టిమిస్ట్)...**ఆశావాది ప్రతికూల పరిస్థితుల్లో కూడా సాధ్యమైన అవకాశాన్ని గుర్తించేందుకు ప్రయత్నిస్తాడు. సమస్యలను తాత్కాలిక అవాంతరాలుగా చూసి, పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాడు. ఈ దృక్పథం మానసిక స్థిరత్వాన్ని పెంచుతుంది. ఉదాహరణకు, ఒక పరీక్షలో విఫలమైతే, ఆశావాది తన సిద్ధతను మెరుగుపరచి మళ్లీ ప్రయత్నిస్తాడు.

**నిరాశావాది (పెసిమిస్ట్)...** నిరాశావాది లేదా నైరాశ్యవాది ప్రతికూల ఫలితాలపై ఎక్కువ దృష్టి



పెడతాడు. ప్రమాదాలను ముందుగానే ఊహించి జాగ్రత్తలు తీసుకోవడంలో ఇది ఉపయోగపడవచ్చు. కానీ నిరంతర ప్రతికూల అంచనాలు ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయవచ్చు. ఇలాంటి వ్యక్తులు రిస్క్ విశ్లేషణ, భద్రతా ప్రణాళికల రూపకల్పనలో సమర్థులు కావచ్చు, ఎందుకంటే వారు లోపాలను త్వరగా గుర్తిస్తారు. అయితే సమతుల్యత లేకపోతే నిర్ణయాల్లో ఆలస్యం, అవకాశాల కోల్పోవడం సంభవిస్తుంది.

**వాస్తవవాది (రియలిస్ట్)...** వాస్తవవాది పరిస్థితులను భావోద్వేగాల కంటే వాస్తవాల ఆధారంగా విశ్లేషిస్తాడు. ఏది సాధ్యం? ఏది అసాధ్యం? అని ఆలోచించి, స్పష్టతతో నిర్ణయాలు తీసుకుంటాడు. సమయపాలన, వనరుల వినియోగం, అమలు సాధ్యతపై దృష్టి పెడతాడు. సాధారణంగా కళారంగంలో వాస్తవవాదం స్పష్టంగా కనిపిస్తుంది. వాస్తవవాదం స్థిర నిర్ణయాలకు బలమైన పునాది ఇస్తుంది.

**ఐడియలిస్ట్...**ఐడియలిస్ట్ సమాజంలో న్యాయం, సమానత్వం, ధర్మం పెరగాలని ఆశిస్తాడు. ప్రస్తుత పరిస్థితులు అసంపూర్ణంగా ఉన్నా, మెరుగైన భవిష్యత్తును ఊహించి దాని కోసం కృషి చేస్తాడు. సామాజిక ఉద్యమాలు, సంస్కరణల వెనుక ఈ ధోరణి ప్రధాన ప్రేరణ. అయితే వాస్తవ పరిమితులను పరిగణనలోకి తీసుకోకపోతే నిరాశ కలగవచ్చు. కాబట్టి ఐడియలిజాన్ని వాస్తవ విశ్లేషణతో సమన్వయం చేయడం అవసరం.

**పర్ఫెక్షనిస్ట్ ...**పర్ఫెక్షనిస్ట్ ప్రతి పనిని అత్యుత్తమ ప్రమాణాలతో పూర్తి చేయాలనుకుంటాడు. సూక్ష్మ వివరాలపై శ్రద్ధ చూపుతాడు. శాస్త్రీయ పరిశోధన, ఇంజినీరింగ్, సాహిత్య సంపాదకత్వం వంటి రంగాల్లో ఈ లక్షణం ప్రయోజనకరం. అయితే లోపాల భయం పనిని ప్రారంభించడంలో ఆలస్యం కలిగించవచ్చు. పనితీరులో నాణ్యతతో పాటు సమయపాలనను కూడా సమతుల్యం చేయాలి. మతిమీరిన జాగ్రత్త వల్ల పనులు ఆలస్యమై, ఒక్కోసారి వీరు చేసిన పనులకు, సాధించిన ఘనతలకు విలువ లేకుండా పోవచ్చు.

**సాహసికుడు (అడ్వెంచరర్)...** సాహసికుడు కొత్త అనుభవాలను స్వీకరిస్తాడు. పరిచిత పరిధిని దాటి ప్రయోగాలు చేస్తాడు. ప్రయాణం, అన్వేషణ, నూతన ఆలోచనల అమలు అతని లక్షణాలు. వ్యాపారారంభాలు, సృజనాత్మక రంగాలు, పరిశోధనల్లో ఇలాంటి ధోరణి వినూత్న ఫలితాలు ఇస్తుంది. అయితే రిస్క్ నిర్వహణలో జాగ్రత్త అవసరం. ప్రణాళిక లేకుండా తీసుకున్న నిర్ణయాలు నష్టాలకు దారితీయవచ్చు.

**శ్రేయోవాది (నర్చరర్)...** నర్చరర్ ఇతరుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తాడు. సహానుభూతి, సహనం, వినగలగడం అతని ప్రధాన బలం. కుటుంబం, విద్య, వైద్యం, సామాజిక సేవ రంగాల్లో ఈ లక్షణం కీలకం. ఇతరులకు నిరంతరం సహాయం చేస్తూ స్వీయ అవసరాలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. కాబట్టి సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించుకోవాలి.

**నాయకుడు (లీడర్)...** నాయకుడు దిశను నిర్దేశిస్తాడు, బాధ్యత స్వీకరిస్తాడు, జట్టును ప్రేరేపిస్తాడు. చరిత్రలో మహాత్మా గాంధీ, నెల్సన్ మండేలా వంటి వ్యక్తులు నైతిక నాయకత్వానికి ఉదాహరణలు. స్పష్టమైన దృష్టి, సమర్థ కమ్యూనికేషన్, నిర్ణయ సామర్థ్యం నాయకత్వానికి మూలాధారాలు. నాయకత్వం పదవితో పరిమితం కాదు... ప్రవర్తనలో వ్యక్తమయ్యే బాధ్యతాభావం దాని అసలు స్వరూపం.

**ఆలోచనాపరుడు (థింకర్)...** ఆలోచనకుడు ప్రశ్నలు అడుగుతాడు, విశ్లేషిస్తాడు, సిద్ధాంతాలను నిర్మిస్తాడు. శాస్త్రం, తత్వశాస్త్రం, సాహిత్యం వంటి రంగాల్లో లోతైన పరిశీలన అతని బలం. సమస్యలను పలు కోణాల్లో పరిశీలించి వినూత్న పరిష్కారాలు సూచిస్తాడు. ఈ ధోరణి సమాజ అభివృద్ధికి మేధో పునాది ఇస్తుంది. అయితే అమలులోకి తీసుకురావడంలో ఇతరులతో సహకారం అవసరం.

# సమసమాజ స్థాపన ప్రజానాట్యమండలి లక్ష్యం

### రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాలనర్సింహ



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** అంతరాయం లేని సమసమాజ స్థాపన ప్రజానాట్యమండలి లక్ష్యమని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బాల నరసింహ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌ఎండి ఫయాజ్ అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా నాలుగో మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ 1943 మే 25 న పురుడు పోసుకున్న ప్రజానాట్యమండలి దేశ స్వాతంత్ర ఉద్యమం నుంచి మొదలుకొని నైజాం నవాబుకు గోరి కట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ఆ తర్వాత మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో ఇలా అనేక చారిత్రాత్మక పోరాటాల్లో ముఖ్య భూమిక పోషించిందన్నారు. మూఢనమ్మకాలు, వివక్షత, మతోన్మాదం, కులోన్మాదానికి చరమ గీతం పాడాలని చైతన్యవంతమైన పాటలను ప్రజలను చైతన్యం చేసిన చరిత్ర ప్రజానాట్యమండలికి ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నా, నేటికి కళాకారుల సమస్యలు నెరవేరలేదన్నారు. అనేక మంది పేద కళాకారులు జీవనం కష్టంగా ఉందన్నారు. పేద కళాకారులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతరించపోతున్న ప్రజా కళలు, గ్రామీణ సాహిత్యాన్ని బతికించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. సమాజంలోని అన్ని రంగాల లో ఉన్న కళాకారులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అందించడంతో పాటు వారిని ఆదుకొనుటకు పెన్షన్లు ఇవ్వాలని కోరారు. ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవమైన మే 25ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర 4వ మహాసభలు మే 25,26వ తేదీలలో రెండు రోజుల పాటు హైదారాబాద్‌లో జరుగనున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయడానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున కళాకారులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటు న్న సమస్యల పరిష్కారం కోసం కళాకారులు పాటలు పాడుతున్నారని, సంస్కృతి, సాంప్రదాయాలను, సామాజిక స్పృహ కలిగించే పాటలు పాడుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారని, అంతరించి పోయే కళలను కనుమరుగు కాకుండా చేసేది కేవలం కళాకారులేనని, అలాంటి కళలను, కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజా కళాకారులు కొంత మంది మాత్రమే ఉంటారని, కళ కాసుల కోసం కాదు ప్రజల కోసమని పాడే కళాకారులే ప్రజానాట్య మండలి వారన్నారు. జిల్లాలో అనేక మంది కళాకారులు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జానపద, యక్షగాన, బుర్ర కథ, ఒగ్గు కథ, వీధి బాగోత కళారుల బతుకులు దుర్భరంగా ఉన్నాయని ప్రభుత్వం వారిని గుర్తించాలని ఆదుకోవాలని, కళాకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇవ్వాలని కోరారు. మహాసభలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కన్నీరు మల్లేష్ పెబ్బేటి విజయుడు, సీనియర్ నాయకులు నరసింహ, వంగ గోపాల్, వాసు, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్, వి.రవీందర్, సలేశ్వరం, చందు, యాదగిరి, కేశవులు, గీత, సిపిఐ నాగర్‌కర్నూల్ పట్టణ నాయకులు కొత్త రామస్వామి, లింగేశ్వర శ్రీనివాస్, సురేష్, ఉషన్న గౌడ్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు. మహాసభ సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రజానాట్యమండలి కళాకారులు భారీ ప్రదర్శన నిర్వహించారు.




# బక్కారెడ్డి ఆశయసాధనకు కృషి




### సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి

**ప్రజాపక్షం/మోత్కూర్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కొణతం బక్కారెడ్డి 16వ వర్ధంతిని సోమవారం మోత్కూర్ కెఆర్ భవన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాచికంటి లక్ష్మి నరసయ్య హాజరై బక్కారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యానాల దామోదర్ రెడ్డి, పాసికంటి లక్ష్మి నరసయ్య మాట్లాడుతూ బక్కారెడ్డి భూస్వామ్య కుటుంబంలో పుట్టి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువజన సంఘంలో చేరి యువజన సమస్యలపై నిరంతరం పోరాటం చేశాడన్నారు. పార్టీ ప్రాంతీయ కార్యదర్శిగా, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులుగా, రాష్ట్ర పార్టీ కౌన్సిల్ మెంబర్‌గా పనిచేసాడన్నారు. రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఈ ప్రాంతానికి పునాదిగాని కాలువ ద్వారా రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలని అనేకమార్లు పాదయాత్రలు, బైకు ర్యాలీలు నిర్వహించారన్నారు. రామన్నపేట ఎమ్మెల్యేగా పోటీ చేసి 23 వేల ఓట్లు సాధించిన ఘనత బక్కారెడ్డికి దక్కిందన్నారు. ఈ ప్రాంతానికి బునాదిగాని ద్వారా నీళ్లు రైతులకు అందించినప్పుడే బక్కారెడ్డికి నిజమైన నివాళి అని యానాల దామోదర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సహాయకార్యదర్శి అన్నెపు వెంకట్, పుల్లకరం మల్లేష్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, పట్టణ కార్యదర్శి బోయిన ఉప్పలయ్య, తాడూరు లక్ష్మి నరసయ్య, బిసి సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు పెండం వెంకటేశ్వర్లు, పోచం కన్నయ్య, తాపీ సంఘం పట్టణ అధ్యక్షులు ఎండి పాషా, నాయకులు ఎడ్ల ఆనందు జంగలింగం బొడ్డుపల్లి వెంకన్న, ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు లారీలు, గన్నీ బ్యాగుల కొరత తీర్చాలి : సిపిఐ



**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** మొక్కజొన్న రైతులకు లారీలు, గన్ని బ్యాగుల కొరత తీర్చాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.శ్రీరామ్ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి మార్కెట్ యార్డును సందర్శించి మొక్కజొన్న వరి రైతుల ఇబ్బందులను తెలుసుకున్నారు. వనపర్తి మార్కెట్ యార్డులో మొక్కజొన్నలు కొనుగోలు చేయక పేరుకుపోయాయన్నారు. తూకం వేసి నెలరోజులైనా లారీలు రాక తరలించలేదని రైతులు వాటి వద్ద రాత్రి పగలు కావలి కాస్తున్నారన్నారు. మార్కెట్లో పెద్దమొత్తంలో మొక్క జొన్నలు అలాగే ఉన్నాయని గన్ని బ్యాగులు లేక కాంటాలు వేయలేదని, ఖాళీ సంచులు తెస్తే తూకం వేస్తామని అధికారులు చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఖాళీ సంచులు కొనాలని గణపురం మండలం అప్పారెడ్డిపల్లి రైతుల నుంచి 1100 ఖాళీ సంచుల కోసం రూ.33000 వసూలు చేశారన్నారు. వరి వేరుశనగ రైతులకు ఉచితంగా ఖాళీ సంచులు ఇస్తున్నారని మొక్కజోన్న రైతుల వద్ద డబ్బులు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మద్దతు ధర రూ.2400 కొంతసరుకు మాత్రమే కొన్నారని, తక్కిన వాటిని రైతులు రూ.1700లకే ప్రైవేటు వారికి అమ్ముతున్నారని మొత్తం సరుకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశా రు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు లాభాలు..సామాన్యులకు కష్టాలు

### మోదీ పాలనలో కుదేలవుతున్న మధ్య తరగతి ప్రజలు

### కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలి

### సిపిఐ ఆధ్వర్యంలో నిరసనలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** కేంద్రంలో మోదీ పాలనలో కార్పొరేట్లకు లాభాల పంట పండుతుంటే, సామాన్యులకు కష్టాలు తప్పడం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విమర్శించారు. పేదలు, సామాన్యులపై బారాలు పడే గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ సత్తుపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రింగ్ సెంటర్లో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతున్నాయని, దీనివలన నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సామాన్యులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు బతకడం కష్టంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణమే పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు వెంటనే తగ్గించాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, సత్తుపల్లి పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, టౌన్ కమిటీ నాయకులు కోలేటి వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ అధ్యక్షులు చెరుకు కేశవరావు, వేంసూరు మండల నాయకులు ఎస్.కె లాల్ మహమ్మద్, ఫుట్ పాత్ వ్యాపారుల సంఘం నాయకులు ప్రభాకర్, కృష్ణ, దయామణి, మరియమ్మ, శాంతమ్మ , లక్ష్మి, జ్యోతి, వెంకటమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి :** ప్రధాని మోదీ సంసార జీవితం గడిపితే బంగారం అవసరం, ధరల పెరుగుదల భారం తెలిసేదని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఎఐటియుసి ఉపాధ్యక్షుడు శ్రీరామ్ అన్నారు. సోమవారం గోపాల్ పేట బస్టాండ్ వద్ద పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా ధర్నా చేసి నిరసన తెలిపారు. ఆటోలకు తాళ్లు కట్టి లాగుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచమని హామీ ఇచ్చి, ఎన్నికలు ముగియగానే ధరలు పెంచి మోదీ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు శ్రీరామ్, జె.చంద్రయ్య, గోపాల్‌పేట మండలం కార్యదర్శి మంకలి శాంతన్న, సహాయకార్యదర్శి కురుమూర్తి, పొలికెపాడు గ్రామశాఖ కార్యదర్శి బుచ్చన్న, రాములు, బాలకృష్ణ, చంద్రశేఖర్, రఘు, వెంకటేష్, బండారు వెంకటయ్య, మహేష్ పాల్గొన్నారు.



ప్రజాపక్షం
Telugu National Daily
మహబూబ్‌నగర్
మంగళవారం
19-05-2026
www.prajapaksham.in
జనరల్
STATE & REGIONAL NEWS

## రాజకీయాల్లో బిజెపి ఎంపి అరవింద్ ఒక బచ్చా : మెట్టు సాయి కుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాజకీయాల్లో బిజెపి ఎంపి ధర్మపురి అరవింద్ ఒక బచ్చా అని, కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ గురించి మాట్లాడితే తరిమికొడతామని రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ హెచ్చరించారు. గాంధీభవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 'నీ నెత్తి మీద బొచ్చు రావడం ఎంత అబద్ధమో, బిజెపి అధికారంలోకి రావడం కూడా అంతే అబద్ధం' అని ఘాటుగా విమర్శించారు. అరవింద్ ఎప్పుడు అబద్ధాలు తప్ప నిజాలు మాట్లాడడని ఎద్దేవా చేశారు. అదృష్టం కొద్దీ రెండు సార్లు ఎంపిగా గెలిచావని, వార్డు మెంబర్‌కి కూడా పనికి రావని విమర్శించారు. బిజెపిలో 8 మంది ఎమ్మెల్యేలు ఉంటే, గ్రూపులేమో 16 ఉన్నాయని, 119 నియోజకవర్గాల్లో సగం మంది అభ్యర్థులు కూడా లేరని చమత్కరించారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై ఎంపి మల్లు రవి ఆగ్రహం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై ఎంపి మల్లు రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలుకు కేంద్రం డబ్బులు ఇస్తుండగా రైతుల నుంచి కోనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న సమస్యలు ఏమిటని మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించడాన్ని మల్లు రవి ఒక ప్రకటనలో ఖండించారు. కేంద్రం ఈ డబ్బులు ఎక్కడ నుంచి ఇస్తుందని, ఎవరి పైసలు ఎవరు ఇస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి కేంద్రానికి పన్నుల రూపంలో ఒక్క రూపాయి ఇస్తే రాష్ట్రానికి 42 పైసలు తిరిగి ఇస్తున్నారని, తెలంగాణ డబ్బులను బిజెపి రాష్ట్రాల్లో ఖర్చు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడానికే కేంద్రానికి చేతులు రావడంలేదని, ఇంకా ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా ఇస్తున్నారా అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా తెలంగాణకు రావాల్సిన నిధులను తెప్పించి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని మల్లు రవి డిమాండ్ చేశారు.

## 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాప్‌ల బంద్

హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆన్‌లైన్, అక్రమ ఫార్మసీల ధోరణిని నిరసిస్తూ ఈ నెల 20న దేశవ్యాప్త మెడికల్ షాప్‌ల బంద్‌కు పిలుపునిస్తున్నట్టు హైదరాబాద్ జిల్లా కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ (టిటిసిడిఎ అనుబంధం) గౌరవ అధ్యక్షులు కె.వెంకటరమణారెడ్డి, అధ్యక్షులు అర్గొండ శ్రీధర్ గుప్తా తెలిపారు. ఈ బంద్‌లో దేశవ్యాప్తంగా 12.40 లక్షలకు పైగా మెడికల్ షాప్‌లు పాల్గొంటాయన్నారు. ఈ నెల 25లోగా తమ డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం, భారీ డిస్కౌంట్లతో చిరు వ్యాపారుల పొట్ట కొట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాగం సంతోష్ కుమార్, కోశాధికారి మహమ్మద్ ఖాజా నజీబుద్దీన్‌తో కలిసి వారు మాట్లాడారు. అనుమతుల్లేకుండా స్విగ్గి, జెప్టో మందుల సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొవిడ్ అత్యవసర సమయంలో 2020 మార్చి 26న జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈఫార్మసీలకు సంబంధించిన జిఎస్‌ఆర్ 817 (ఈ) నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరారు. కార్పొరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్లను అరికట్టేందుకు 'ప్లేయింగ్ ఫీల్డ్' విధానాన్ని అమలు చేయాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు హనుమంతరావు, రమేష్, ప్రసాద్, కిషోర్, శివ, సాయి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## భయంతోనే బిజెపిపై బిఆర్‌ఎస్ దుష్ప్రచారం



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చే ప్రతి పిలుపు దేశ ప్రయోజనాల కోసమేనని, 'మేరా భారత్ మేరా యోగ్దాన్' అంటే ప్రతి పౌరుడు దేశం పట్ల తమ బాధ్యతను నెరవేర్చడమేనని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. పార్టీ రాబోయే కార్యక్రమాలపై సమీక్షించేందుకు హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి కార్యకర్తల పాత్రపై ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా త్వరలోనే 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకోబోతున్నారని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్త అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇంధన పొదుపుపై దృష్టి సారిస్తూ 'మేరా భారత్ – మేరా యోగ్దాన్' కార్యక్రమాన్ని ప్రారంభించిందని, కార్యకర్తలు దీనిపై చురుగ్గా పనిచేయాలన్నారు. తాను కూడా ఈ రోజు ప్రధాని పిలుపుకు మద్దతుగా ఎలక్ట్రిక్ కార్‌లో కార్యాలయానికి వచ్చానని, ఇది ప్రచారం కోసం కాదు, జీవనశైలిలో మార్పు కోసమేనని అన్నారు. తెలంగాణలో బిఆర్‌ఎస్ పార్టీ వ్యక్తిగత దాడులు, అపవాదులతో రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. బిజెపిని బద్నాం చేసేందుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ, సోషల్ మీడియా, అనుకూల మీడియా ద్వారా కెటిఆర్ దుష్ప్రచారానికి నాయకత్వం వహిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ మొదలుకాగానే కోర్టులను ఆశ్రయించిన బిఆర్‌ఎస్ నాయకులు ఇతరులకు నీతులు చెప్పడం హాస్యాస్పదమన్నారు.

# హెచ్‌సిఎలో భారీ అక్రమాలు..

టిజి20 వేలం పేరుతో రూ.100 కోట్ల స్కామ్?

టిసిఎ సంచలన ఆరోపణలు.



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)లో అక్రమాలు, నకిలీ సంఘాల వ్యవహారం, ఎన్నికల లోపాలు, టిజి20 ఫ్రాంచైజీ వేలం పేరిట భారీ ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఎ) తీవ్ర ఆరోపణలు చేసింది. హెచ్‌సిఎను తక్షణమే రద్దు చేసి, బిసిసిఐ ప్రత్యక్ష పర్యవేక్షణలోకి తీసుకురావాలని టిసిఎ డిమాండ్ చేసింది. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో టిసిఎ ప్రధాన కార్యదర్శి ధరంగురువారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే క్రైమ్ నెం.02/2025 కేసులో సిఐడి దర్యాప్తు కొనసాగుతుండగా, హెచ్‌సిఎలో అక్రమాలు ఆగడం లేదన్నారు. హైకోర్టు పర్యవేక్షణలో జస్టిస్ పి.నవీన్‌రావు రిటైర్డ్ కమిటీ ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా కమిటీలు, నియామకాలు, ఆర్థిక నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఆక్స్‌ఫర్డ్ బ్లూస్ క్రికెట్ క్లబ్ పేరిట రెండు వేర్వేరు సొసైటీలు నమోదు చేసి హెచ్‌సిఎ ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేశారని టిసిఎ పేర్కొంది. 2025 నవంబర్‌లో క్లబ్ పదవిలోకి వచ్చిన ఎం. జీవన్ రెడ్డి కేవలం నాలుగు నెలల్లోనే హెచ్‌సిఎ గౌరవ కార్యదర్శిగా ఎన్నిక కావడం అనుమానాస్పదమని ఆరోపించింది. అలాగే ఎజిఎం అనుమతి లేకుండా టిజి20 గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేసి, ఒక్కో జట్టును రూ.3 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు వేలం వేసే ప్రణాళికతో రూ.100 కోట్లకు పైగా లావాదేవీలు జరిపే ప్రయత్నం జరుగుతోందని టిసిఎ ఆరోపించింది. ఈ వ్యవహారంపై సిఐడి,సిబిఐతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని, టిజి20 ఖాతాలను ఫ్రీజ్ చేయాలని డిమాండ్ చేసింది. మాజీ క్రికెటర్ అంబటిరాయుడు నియామకాన్ని కూడా ఆయనప్రశ్నించారు. సీనియర్ క్రికెటర్లను పక్కనబెట్టి అంబటి రాయుడిని క్రికెట్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించారని, ఆయన తన సన్నిహితులను కమిటీల్లో నియమించారని ఆరోపించింది. సెలక్షన్ కమిటీల నియామకంలో బిసిసిఐ రాజ్యాంగం ప్రకారం ఎలాంటి విధానాలు పాటించలేదని పేర్కొంది. కామెంటేటర్ టి. సుమన్‌ను సెలెక్టర్‌గా నియమించడం, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి ఆకాష్ భండారీని జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా నియమించడం నిబంధనలకు విరుద్ధమని టీసీఏ ఆరోపించింది. హెచ్‌సీఏ నిధులతో కొంతమంది ఆటగాళ్లను ప్రైవేట్ అకాడమీ ద్వారా ఇంగ్లండ టూర్‌కు పంపించడం వెనుక లాభదారులు ఎవరో బయటపెట్టాలని డిమాండ్ చేశారు.హెచ్‌సిఎ వ్యవహారాలు పూర్తిగా ప్రైవేట్ మార్కెట్‌లా మారిపోయాయని, తెలంగాణ క్రికెట్‌ను కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని గురువారెడ్డి ఆరోపించారు. అక్రమ నియామకాలు చేసిన వారందరికీ నోటీసులు పంపనున్నట్లు తెలిపారు.

## రూ.10 కోట్ల వరకు టెండర్ల ఖరారుకు హైడ్రాకు అధికారాలు

అంతకుమించిన పనుల పరిశీలనకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కు కీలక అధికారాలు కల్పించింది. రూ.10 కోట్ల వరకు వ్యయంతో చేపట్టే పనుల టెండర్లను టెండరింగ్ ప్రక్రియ ద్వారా ఖరారు చేసే అధికారాన్ని హైడ్రా కమిషనర్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. రూ.10 కోట్లకు మించిన పనుల విషయంలో టెండర్ మూల్యాంకనాలను పరిశీలించి కమిషనర్‌కు సిఫార్సులు చేయడానికి ప్రత్యేక కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పనుల అమలులో వేగం, సాంకేతిక పరిశీలన, ఆర్థిక పారదర్శకత కోసం స్పష్టమైన అధికారాల అవసరం ఉందని హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ ప్రభుత్వానికి నివేదించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీకి పబ్లిక్ హెల్త్ ఇంజనీర్‌ఇన్‌చీఫ్ అధ్యక్షత వహిస్తారు. సభ్యులుగా జిహెచ్‌ఎంసి చీఫ్ ఇంజనీర్, హెచ్‌ఎండిఏ చీఫ్ ఇంజనీర్, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్, ఇరిగేషన్, కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ చీఫ్ ఇంజనీర్, హైడ్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో పాటు సంస్థ అడ్మినిస్ట్రేషన్, అకౌంట్స్ విభాగం నుంచి ఒక ప్రతినిధి ఉంటారు. ఇదిలా ఉండగా, రానున్న వర్షాకాల అత్యవసర నిర్వహణ పనులను హైడ్రాకు అప్పగించాలని జిహెచ్‌ఎంసి, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లకు ప్రభుత్వం మరో ఉత్తర్వు ద్వారా ఆదేశాలు జారీ చేసింది. అవసరమైన నిధులను కూడా హైడ్రాకు అందజేయాలని సూచించింది. గత 2025 వర్షాకాలంలో కూడా మాన్సూన్ ఎమర్జెన్సీ పనులను హైడ్రాకు అప్పగించారు. జిహెచ్‌ఎంసి టెండర్‌లలో అక్రమాల ఆరోపణలు రావడంతో అప్పట్లో ఈ బాధ్యతలను బదిలీ చేసిన విషయం తెలిసిందే. హైడ్రా పరిధిలో చేపట్టే పనుల్లో క్యాచ్ పిట్‌ల డీక్లాగింగ్, వరదల సమయంలో నీటి తొలగింపు, వర్షాకాలం అనంతరం డిసిల్టింగ్,తనిఖీలు సంబంధితశాఖలతో సమన్వయం పనులు ఉంటాయి.

## గుర్తింపు ఎన్నికల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** జలమండలి కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షులు, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి స్వాగతించారు. ఈ సందర్భంగా సోమవారం రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ మంత్రి జి. వివేక్ వెంకట్‌స్వామిని సోమాజిగూడలోని ఆయన నివాసంలో కలిసి శాలువా, పుష్ప గుచ్ఛంతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐఎన్‌టియుసి రాష్ట్ర సలహాదారు బొంతు రామ్మోహన్ పాల్గొన్నారు. మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సంఘాలను, కార్మికుల హక్కులను గౌరవిస్తుందని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు జరిగాయని గుర్తుచేశారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందన్నారు. మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జలమండలి కార్మికుల అనేక పెండింగ్ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. రాబోయే గుర్తింపు ఎన్నికల్లో జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్‌టియుసి)కి భారీ మెజారిటీతో మద్దతు ఇవ్వాలని ఉద్యోగులు, కార్మికులను కోరారు.

## వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల సమ్మెకు ఐఎన్‌టియుసి పూర్తి మద్దతు

జాతీయ అధ్యక్షుడు, డాక్టర్ జి.సంజీవరెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు అధికారులు ట్రేడ్ యూనియన్ల హక్కులను కాలరాస్తున్నారని ఐఎన్‌టియుసి, జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్ రెడ్డిలతో కలిసి ఆయ మాట్లాడారు. వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వ గుర్తింపు సంఘం అయినా పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 (ఐఎన్‌టియుసి)ను కాదనిటి ఎన్‌జిఓ నాయకులు వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న పారామెడికల్ ఉద్యోగులకు జరిగే బదిలీలలో ప్రయారిటీ లెటర్లు ఎలా ఇస్తారని సంజీవరెడ్డి ప్రశ్నించారు. ఉన్నతాధికారులు బదిలీలలో వివక్ష చూపకుండా తమ గుర్తింపు యూనియన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సంజీవరెడ్డి ప్రయారిటీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం జిఏడి నుండి ఇచ్చిన ఉత్తర్వులలో గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ లను భాగస్వామ్యం చేయాలని లేని పక్షంలో



రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమ్మె నిర్వహించనున్నట్లు హెచ్చరించారు.ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర నాయకులు వేణుగోపాల్ గౌడ ఎం శ్రీనివాస్ గోవింద్ రెడ్డి సత్యనారాయణ గౌడ ప్రకాష్, , సుదర్శన్ గౌడ రామలక్ష్మి , బీసీ శ్రీనివాస్, కృష్ణమోహన్ గౌడ నటరాజ్ రవికుమార్, గుండయ్య,అనిల్ కుమార్, భూషణ్ విజయభాస్కర్, ఆంజనేయులు రామేశ్వరి శ్రీనివాసరావు సుజిత్ గాంధీ, భవాని, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## ఇన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ అమలు ద్వారా.. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అత్యున్నత స్థాయి గుర్తింపు

అంబేద్కర్ యూనివర్సిటీ విసి, ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సమగ్ర అధ్యయనం తర్వాత రూపొందించుకున్న ఇన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ఐడిపి)ని పూర్తి స్థాయిలో అమలు చేస్తే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అత్యున్నత స్థాయి గుర్తింపును సాధించడానికి దోహదపడటంతో పాటు భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. 'విద్యా వారోత్సవాల్లో' భాగంగా సోమవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ తన సంస్థాగత అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకొని క్రమపద్ధతిలో అమలు చేయడం ద్వారా, ఒక సమగ్ర డిజిటల్ విద్యాసంస్థగా పరిణామం చెందడానికి ముందడుగు వేస్తోందని అభిప్రాయపడ్డారు. అనంతరం ప్రొఫెసర్ చక్రపాణి ఇతర డైరెక్టర్లు, డీన్‌లతో కలిసి సంస్థాగత అభివృద్ధి సమగ్ర ప్రణాళిక 2026–2036ను 'విద్యా వారోత్సవాల'లో భాగంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి అకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్.జి.పుష్పా చక్రపాణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్. విజయా కృష్ణా రెడ్డి, ఓఎస్‌డి ప్రొఫెసర్ రవీంద్రనాథ్ సోలమన్, ప్రొఫెసర్లు పల్లవి కాబ్డే, పి.వెంకటరమణ, ఎన్.రజని, కె.శ్రీదేవి, డా.వై.వెంకటేశ్వర్లు, బోధనేతర సంఘం అధ్యక్షులు కాంతం ప్రేమ్ కుమార్‌తో పాటు అన్ని విభాగాల డైరెక్టర్లు, డీన్‌లు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్‌కు మద్దతు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జలమండలిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో రాజకీయాలు వేడెక్కాయి. రాష్ట్ర ఐఎన్‌టియుసి ముఖ్య ఉపాధ్యాక్షుడు రాజి రెడ్డి నాయకత్వంలోని తెలంగాణజలమండలి ఎంప్లాయీస్ యూనియన్‌కు మద్దతు ఇస్తున్నట్లు మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ (ఎంఎస్‌ఎంయు ఐఎన్‌టియుసి) ఏకగ్రీవ తీర్మానం చేసింది. మాజీ ఎంపి, ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి.సంజీవ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పించడంతో వచ్చేనెల 6వ తేదీన జలమండలిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఐఎన్‌టియుసి అనుబంధ సంఘాలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్టేట్ ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఆదిల్ షరీఫ్ నేతృత్వంలో ఉద్యోగులు, కార్మికులు రాజిరెడ్డి విజయం కోసం చురుగ్గా ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని ఆదిల్ షరీఫ్ అన్నారు. జలమండలి కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు, అన్యాయాలను పరిష్కరించేందుకు, కార్మిక వర్గం గొంతుకను బలంగా వినిపించేందుకు రాజి రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్‌ను గెలిపించాలని ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి అధ్యక్షుడు డాక్టర్ జి.సంజీవరెడ్డి స్వయంగా ఈ ఎన్నికలను పర్యవేక్షిస్తూ, కార్మికుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారని తెలిపారు.

## మ్యూజియాలు జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలు



అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మ్యూజియాలు అనేవి కేవలం పురాతన వస్తువుల నిల్వ కేంద్రాలు మాత్రమే కావు, అవి మన నాగరికత, సంస్కృతి, చరిత్ర, సంప్రదాయాలు, జీవన విధానానికి అద్దం పట్టే జ్ఞాన కేంద్రాలని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రపంచ వారసత్వ సంపదను రక్షించడం అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా సోమవారం పబ్లిక్ గార్డెన్ లోని రాష్ట్ర మ్యూజియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి జూపల్లి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణలో పరమార జగద్దేవుని శాసనాలు, స్టకో స్కప్చర్స్ ఇన్ సెంటెనరీ మ్యూజియం అనే పుస్తకాలతో పాటు బ్రోషర్లను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఒక దేశ గొప్పతనం, నాగరికత, సంస్కృతి, సాంప్రదాయాలు అన్నీ మ్యూజియాలు, వారసత్వ సంపద ద్వారానే భావితరాలకు చేరుతాయని అన్నారు. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు లేని కాలంలో అద్భుతమైన కట్టడాలను మన పూర్వీకులు నిర్మించారని, వాటిని చూసి తరించక పోతే జీవితం సంపూర్ణం కాదని తెలిపారు. రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ జాబితాలో స్థానం లభించడం తెలంగాణ చరిత్రకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకువచ్చిందని, ఈ వారసత్వ కట్టడాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణను అంతర్జాతీయ పర్యాటక పటంలో మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలపాలని ప్రభుత్వం సంకల్పించిందని పేర్కొన్నారు. చారిత్రక ప్రాంతాలు, పర్యాటక ప్రదేశాలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు, సందర్శకులకు మెరుగైన సమాచారం అందించేందుకు ప్రత్యేకంగా గైడ్‌లకు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దీని కోసం రూ.5 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సిఎస్ వాణి ప్రసాద్ మాట్లాడుతూ.. వరల్డ్ మన్యూమెంట్ ఫండ్ బోర్డు మెంబర్ షాలిని భూపాల్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి గౌతమి, పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మ ణ్ రంజిత్ నాయక్, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున రావు, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, కేంద్ర పురావస్తు శాఖ సూపరింటెండెంట్ నిఖిల్ దాస్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేద కుమార్, ఇంటాచ్ కన్వీనర్ అనురాధ రెడ్డి, చరిత్రకారులు డాక్టర్ ఈమని శివనాగి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు మరో ముందడుగు

తెలంగాణలో వేగంగా విస్తరిస్తున్న మహిళా పెట్రోల్ బంకులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రామీణ మహిళలను ఆర్థికంగా మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మహిళా పెట్రోల్ బంకుల ఏర్పాటు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోంది. మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయ వనరులు కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ ప్రాజెక్టుపై అధికారులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కకు సమగ్ర నివేదిక సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని మంత్రి సీతక్క, సెర్ప్ సిఈఓ దివ్యా దేవరాజన్‌కు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, సెర్ప్ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అనుమతులు, నిర్మాణ పనులు, ట్యాంకుల ఏర్పాటు వంటి అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కొడంగల్‌లోని హకీంపేట గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పెట్రోల్ బంకు పనులు కీలక దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని 39 ప్రాంతాల్లో మహిళా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయి. నల్లగొండ జిల్లా గందవారిగూడెం, పెద్దపల్లి జిల్లా భూపతిపురంలో ట్యాంకుల ఏర్పాటు పూర్తికాగా, ఆదిలాబాద్, వికారాబాద్, వనపర్తి, ఖమ్మం, కొమురం భీం, హనుమకొండ జిల్లాల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కరీంనగర్‌లో అన్ని ఎన్‌ఓసిలు పూర్తికాగా, కామారెడ్డి, సూర్యాపేట, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో తుది అనుమతుల ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. వీటి ద్వారా పది మందికి పైగా మహిళలకు ఉపాధి లభించడంతో పాటు ప్రతి నెల సుమారు రూ.7 లక్షల వరకు ఆదాయం వస్తోందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ స్థాయిలో కూడా మహిళా పెట్రోల్ బంకులను విస్తరించే దిశగా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళా సంఘాలను కేవలం పొదుపు సంఘాలుగానే కాకుండా ఆర్థికంగా బలమైన సామాజిక శక్తులుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్థిక స్వావలంబన బలపడితే గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతమవుతుందన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో సరికొత్త అస్త్రం 'సాక్ ఐ'

కృత్రిమ మేధతో సోషల్ మీడియాపై నిరంతర నిఘా

**ప్రజాపక్షం/హైదరాబాద్:** సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో ఎప్పుడూ ముందుండే హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగం, సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై ఉక్కుపాదం మోపేందుకు సోషల్ మీడియా అబ్జర్వేషన్ అండ్ సైబర్ ఇంటెలిజెన్స్(సాక్ ఐ) పేరుతో సరికొత్త కృత్రిమ మేధ ఆధారిత అప్లికేషన్‌ను ప్రారంభించింది. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఆన్‌లైన్ వేదికలపై తప్పుడు ప్రచారాలు చేసే వారిని పసిగట్టడంతో పాటు, అసాంఘిక శక్తుల కదలికలను ఎప్పటికప్పుడు విశ్లేషించేందుకు ఈ అత్యాధునిక వ్యవస్థను హైదరాబాద్ పోలీసు ఐటి విభాగం రూపొందించింది. గతంలో సోషల్ మీడియా పర్యవేక్షణకు భారీగా సిబ్బంది అవసరమవ్వడమే కాకుండా గంటల తరబడి మాన్యువల్‌గా శ్రమించాల్సి వచ్చేది. కానీ ఈ 'సాక్ ఐ' ద్వారా ఇకపై అన్నీ ఆటోమేటెడ్ పద్ధతిలో నిరంతరాయంగా జరుగుతాయి. దీనిలోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెంట్ డ్యాష్‌బోర్డ్ ద్వారా డయల్ 100 కాల్స్, అంతర్గత నిఘా సమాచారం, నగరంలో జరుగుతున్న ప్రధాన ఘటనల వివరాలను ఒకే చోట క్రోడీకరించి అధికారులకు పూర్తి స్థాయి క్షేత్రస్థాయి అవగాహన కల్పిస్తుంది. సాక్ ఐ తన ప్రయోగాత్మక దశలోనే అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన పురానాపూల్ ఎక్స్ రోడ్ ఘటనకు సంబంధించి 85 ద్వేషపూరిత, మతపరమైన సున్నితమైన అంశాలను, అలాగే గుడిమల్కాపూర్ వివాదానికి సంబంధించి పలు సోషల్ మీడియా ఖాతాలలో ఉన్న 126 పోస్ట్‌లను ఇది గుర్తించింది. ఇటువంటి కంటెంట్‌ను సకాలంలో తొలగించేలా తక్షణ చర్యలు చేపట్టడం ద్వారా శాంతి సామరస్యాలను కాపాడటమే కాకుండా, విద్వేషాలను రేకెత్తించే వారిని గుర్తించడం సాధ్యమైంది.ప్రత్యేకించి మాదకద్రవ్యాల సరఫరా, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై ఈ వ్యవస్థ దృష్టి పెడుతుంది. చిన్నారులపై లైంగిక వేధింపుల కంటెంట్, సైబర్ బుల్లింగ్, స్టాకింగ్ వంటి అంశాలను ఏఐ మోడల్స్ స్వయంగా గుర్తించి అప్రమత్తం చేస్తాయి.




**ఇది విప్లవాత్మక మార్పు: సిపి విసి సజ్జనార్..**

అత్యాధునిక ఏఐ సాంకేతికతతో కూడిన ఈ 'సాక్ ఐ' వ్యవస్థ పోలీసుల పనిభారాన్ని తగ్గించడమే కాకుండా, నేర నివారణలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని హైదరాబాద్ సిపి విసి సజ్జనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 'సమాజంలో అశాంతిని రేకెత్తించే శక్తుల ఆటకట్టించేందుకు, మహిళలు మరియు చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చేందుకు ఈ ఏఐ వ్యవస్థను రూపొందించాం. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరగాళ్లు సామాజిక మాధ్యమాలను అస్త్రంగా చేసుకుంటున్న తరుణంలో, అత్యాధునిక సాంకేతికతతో వారిని సమర్థంగా ఎదుర్కొంటాం' అని ఆయన స్పష్టం చేశారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి

### జీనోమ్‌వ్యాలీ ఇన్‌స్పెక్టర్ గురువయ్య

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని జీనోమ్ వ్యీలీ ఇన్‌స్పెక్టర్ గురువయ్య అన్నారు. శనివారం అలియాబాద్ మున్సిపాలిటి తుర్కపల్లిలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో అరైవ్ అలైవ్ లో బాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ గురువయ్య మాట్లాడుతూ ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. సీట్ బెల్ట్ ప్రాముఖ్యతను వివరించారు. మైనర్‌లు డ్రైవింగ్ చేయడం వలన కలిగే ఇబ్బందులను వివరించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆద్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్యూర్ ఆర్థో హాస్పిటల్‌లో అరుదైన పెల్విక్ ట్యూమర్ శస్త్ర చికిత్స

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** సైనిక్‌పురిలోని ప్యూర్ ఆర్థో హాస్పిటల్‌లో అత్యంత అరుదైన పెల్విక్ ట్యూమర్ శస్త్ర చికిత్స విజయవతంగా నిర్వహించారు. ఆస్పత్రి వైద్యులు ఆర్థో స్పెషలిస్ట డా.అభిలాష్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సైనిక్‌పురి ప్రాంతానికి చెందిన 32 ఏళ్ల పురుషుడు గత 10 సంవత్సరాలుగా పెల్విక్ ప్రాంతంలో భారీ కణతి పెరుగుతూ వచ్చింది. 20,30 సెంటీ మీటర్ల వరకు ఎదిగిన ఈ కణతిని ఆస్టియో కాండ్రోమాగా వైద్యులు నిర్ధారించి రానురాను ఇది కాండ్రోసార్కొమా (ఎముక క్యాన్సర్) గా మారే ప్రమాదం



ఉందని గుర్తించారు. శస్త్ర చికిత్స చేసి కణతి తొలగించేందుకు పలు ఆస్పత్రులకు వెళ్లినా వైద్యులు నిర్వహించేందుకు వెనుకాడటంతో చివరికి సైనిక్‌పురిలోని ప్యూర్ ఆర్థో హాస్పిటల్ వైద్యులను సంప్రదించారు. డాక్టర్లు అభిలాష్ నేతృత్వంలో వైద్యులు ఉదయ్ శేఖర్‌రెడ్డి, మనోజ్ పుదారి, సాయి కార్తికేయ బద్రి, సాయి కృష్ణలు అనస్తీషియన్ లక్ష్మి కుమార్ సహకారంతో రోగికి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. రోగి పూర్తిగా కోలుకున్నాడని, భవిష్యత్తులో ఇలాంటి కణతి పునరావృతం కాదని వైద్యులు తెలిపారు.

## పరిశుభ్రతను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలి

### గురుకుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ అన్నారు. శనివారం శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఉస్మానియా యూనివర్సిటి ఎన్ఎస్ఎస్ సెల్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఇంచార్జ్ డాక్టర్ కె.అనిత ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ రోజు వారీ జీవితంలో పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని చెప్పారు. సమాజంలో పరిశుభ్రతపై అవగాహన పెంచడం ప్రతి విద్యార్థి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలో పరిసరాలను శుభ్రం చేశారు. ఆరోగ్యకరమైన జీవనం, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్రవంతి, అకాడమిక్ వైస్ ప్రిన్సిపల్ ఎం గీత, తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

**ప్రజాపక్ష/తాండూర్ :** లింగంపల్లి గ్రామం బొమ్రాస్‌పేట్ మండలానికి చెందిన శివకుమార్ మైనర్ బాలిక యొక్క బంధువు అయిన గౌతపూర్ గ్రామానికి చెందిన శివకుమార్ బాలిక ను ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని నమ్మించి బాలికను మోసంచేసి లోబరుచుకొని గర్భవతి చేశాడని బాలిక తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడైన శివకుమార్ పైరేప్ , పోస్కో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు.

## పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు అవకాశం

**ప్రజాపక్షం/బంట్వారం :** జూన్ 12 న జరగబోయే పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్ష రాసుకునేందుకు ప్రభుత్వం విద్యార్థులకు అవకాశం కల్పించింది. 2015 నుంచి 2017 వరకు అలాగే 2017 మార్చ్ నుంచి 2025 జూన్ వరకు పెయిల్ విద్యార్థులు రెండు రోజుల ముందు 50 రూ.ల ఫైన్ చెల్లించి అన్‌లైన్‌లో హాల్ టికెట్ పొందవచ్చని విద్యాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. విద్యార్థులు ఎక్కడైతే అయా పాఠశాలలో పదవ తరగతి చదువుకున్నారో అక్కడి పాఠశాలలో పరిక్ష ఫిజు చెల్లించి హాల్ టికెట్ పోంది, సప్లిమెంటరీ పరీక్షకు హాజరు కావచ్చు, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బంట్వారం స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపధ్యాయులు సి సుధాకార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నిండు ప్రాణం బలిగొన్న క్రేన్ డ్రైవర్

**ప్రజాపక్షం/దుండిగల్ :** క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలయ్యింది. దుండిగల్ డబుల్ బెడ్ రూమ్స్ ఇటుకల బట్టీలలో సంఘటన జరుగగా బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీస్ దర్యాప్తు ప్రారంభించారు. పోలీస్ లు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన వాగ్మారి గుణాజి(51) కుటుంబ సభ్యులతో కలిసి బహదూరపల్లిలో నివాసం ఉంటూ దుండిగల్ తాండా2 కు చెందిన కొర్ర నగేష్ ఇటు



కల బట్టీలలో గత 20 ఏళ్ల గా పనిచేస్తున్నాడు. అతనికి ముగ్గురు కుమార్తెలు, నలుగురు కుమారులు రాత్రి పని ముగించుకున్న అతను ఇటులబట్టీల మధ్యలో పడుకున్నాడు. ఉదయం సుమారు 7 గంటల ప్రాంతం లో క్రేన్ సహాయంతో ఇటుకలు తరలించే క్రమంలో క్రేన్ ను అతనిపై ఎక్కించడంతో తొడ కండరాలు నుజ్జునుజ్జయి అక్కడికి అక్కడే మృతి చెందాడు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు పోలీస్ లు తెలిపారు. జీవనోపాధి కోసం ఇక్కడికి వచ్చి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న ఇంటి పెద్ద మరణించడంతో అతని భార్యతో సహా ఏడుగురు సంతానం రోడ్డున పడ్డారు. ఇది ప్రమాద వశాత్తు జరిగిందా డ్రైవర్ ఉద్దేశ పూర్వకంగా చేశాడా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మృతుడి పని ముగించుకొని అక్కడే నిద్రిస్తాడు అని తెలిసినా డ్రైవర్ నిర్లక్ష్యంగా అతని పైకి ఎక్కించడం పలు అనుమానాలకు తావిస్తుంది. సంఘటన అనంతరం డ్రైవర్ అక్కడ నుండి పరారవ్వడం అనుమానాలకు మరింత బలం చేకూరుతుంది. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీస్‌లు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ పి.సతీష్ తెలిపాడు. మహారాష్ట్రకు చెందిన వాగ్మారి గుణాజి 30 ఏండ్ల క్రితం బతుకుదెరువుకోసం నగరానికి వచ్చి నమ్మకంతో కొర్ర నగేష్ దగ్గర పనిచేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. రోడ్డున పడ్డ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన యజమాని సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తుండడంతో యజమాని తీరుపై స్థానికులతో పాటు బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఆందోళనలు చేశారు.

# అర్హులందరికీ అభివృద్ధి పథకాలు అందాలి

### రాష్ట్రమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో వచ్చిన వివిధ సమస్యలపై నిర్మాణాత్మక ఆలోచన చేసి వాటి పరిష్కారానికి సంబంధిత ప్రభుత్వ శాఖాధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఎంపి ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, వివేకానంద, మర్రి రాజశేఖరరెడ్డి, మాధవరం కృష్ణారావు, జిల్లా కలెక్టర్ మనుచౌదరి, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్‌కృష్ణారెడ్డి, అదనపు జోనల్ కలెక్టర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్, ఆర్టీఐ సభ్యులు జైపాల్‌రెడ్డి, వివిధ ప్రభుత్వ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలన్నారు. జిల్లా స్థాయిలో పరిష్కారం కాని ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళుతామన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు రేషన్ కార్డులు అందించాలని, జనసాంద్రతను బట్టి చౌకధరల దుకాణాలను పెంచేందుకు ప్రతిపాదనలు తేవాలన్నారు. వేసవిలో ఎక్కడా నీటి ఎద్దడి అనేది వినిపించకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, విద్యుత్, పారిశుద్ధ్యం, లాంటి విషయాలపై మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు కల్పించాలని, గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందించటంలో రాజీ పడకూడదని మంత్రి సూచించారు. సఖీ కేంద్రాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. జాతీయ రహదారులు, రోడ్ల విస్తరణ పనులు త్వరితగతంగా అయ్యేలా చూడాలన్నారు.

**డిఎంహెచ్ఒ డా.ఉమాగౌరి విధుల్లో నిర్లక్ష్యం– ఎమ్మెల్యే బండారిః** జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డా.ఉమాగౌరి ప్రభుత్వ ఆస్పత్రులు, బస్తీ దవాఖానాలు, పిహెచ్‌సి, యుహెచ్‌సిలపై ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం వల్ల ప్రజలకు ఎక్కడా సరైన ప్రభుత్వం అందించే వైద్యం లభించటం లేదన్నారు. పిహెచ్‌సి సెంటర్లకు వచ్చే రోగులు బెడ్‌లు లేకపోవటంతో నేలమీదే పడుకోవాల్సి వస్తుందన్నారు. ప్రయివేట్ ఆస్పత్రులను డిఎంహెచ్ఓ పరోక్షంగా మద్దతిస్తున్న తరహాలో ప్రభుత్వ ఆస్పత్రులపట్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనపడు తోందన్నారు. దీంతోపాటు ఉప్పల్ నియోజక వర్గ ప్రజా సమస్యలను పరిష్కరించాలని, హబ్సిగూడ చౌరాస్తాలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టే విధంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు.

## కళ కళ కోసం కాదు... ప్రజల కోసం.. ప్రజా చైతన్యం కోసం..

### ప్రజానాట్యమండలి మేడ్చల్ జిల్లా 4వ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణలో కార్యదర్శి కె. ప్రమీల



**ప్రజాపక్షం/బోడుప్పల్:** బోడుప్పల్ సర్కిల్ ఇందిరానగర్ చౌరస్తాలో మేడ్చల్ జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి కె ప్రమీల ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి మేడ్చల్ జిల్లా 4వ, మహాసభ జయప్రదం చేయాలని గోడపత్రిక విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడిపల్లి మండల సిపిఐ కార్యదర్శి రచ్చ కిషన్ హాజరవడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కె.ప్రమీల మాట్లాడుతూ, కళ కళ కోసం కాదు. కళ ప్రజల కోసం, ప్రజా చైతన్యం కోసం అని మొట్టమొదట నినదించింది. ప్రజానాట్యమండలి.

ఆనాడు దేశంలోని కళాకారులందరి సమీకరించి కళారూపాలద్వారా స్వాతంత్ర్యోద్యమంలో, వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో, నేటి తెలంగాణ పోరాటంలో పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేసిం ది. తెలంగాణ ప్రజా నాట్యమండలి, తెలుగు సాంస్కృతిక రంగంలో తనదైన శైలి. ప్రజానాట్యమండలి ఒక మలుపు తీసుకొచ్చింది. కళ ప్రజల కోసం అనే తన ఆశయాన్ని వివిధ కళారూపాలకు, నిత్య జీవిత సమస్యలను, ఇతివృతాలుగా చేసి ప్రజలను చైతన్యవంతం చేసింది. ఆ క్రమంలోనే మాభూమి, ముందడుగు, పరివర్తన, సామాజిక తెలంగాణ మొదలగు నాటకాలు జీవ కళ అయిన జానపదాలను నూతన ఇతివృత్తాలతో జనరంజకంగా చేసి ప్రదర్శనలు ఇచ్చింది. దాని ఫలితమే నేటి వెలుగులో ఉన్న బుర్రకథ, ఒగ్గుకథ, పల్లె సుద్దులు, వీధి నాటకాలు మొదల గు కళారూపాలు వెలికితీసింది. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని కళాలు గళాలు తమ వీపుపై లాఠీ దెబ్బలు, డప్పు చప్పుళ్లుగా చేసి ప్రజలను చైతన్యవంతులుగా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలో సిహెచ్ మాధవి, జి నాగరాజు, మండలకౌన్సిల్ సభ్యులు కె.మహాలక్ష్మి, ఎండి అన్వర్, ఇస్తారి, సోమరాజులు పాల్గొన్నారు.

## హెచ్‌పిసిఎల్‌లో ఎన్‌డిఆర్‌ఎఫ్ మాక్ డ్రిల్ ప్రదర్శనలు







**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** కర్మాగారాల్లు, రద్దీగా ఉండే జనావాస ప్రాంతాల్లో కెమికల్ బ్లాస్టింగ్,బాంబ్ బ్లాస్టింగ్‌లాంటి ప్రమదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల విషయమై జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్) సోమవారం వరంగల్ రోడ్డు ఘట్‌కేసర్ హిందుస్తాన్ పెట్రోల్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఒక ట్యాంక్ నుండి మరో ట్యాంక్‌కు ఆయిల్ మార్చే క్రమంలో ఆకస్మాత్తుగా ఆయిల్ ఓవర్ ఫ్లో అయి అగ్నిప్రమాదం సంభవిస్తే ఏ తరహాలో ప్రమాద తీవ్రత పెరగకుండా చూడటం, ప్రమాద భాధితులను రక్షించటం, ఆస్పత్రులకు తరలించటం, ఎప్పటికప్పుడు సమాచారాన్ని మీడియాకు చేరవేయటం లాంటి పలు అంశాలను ప్రదర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల చొరవ, సహాయక సంస్థల సమన్వయంతో ప్రమాదాల్లో చిక్కుకొని పోయిన వారి ప్రాణాలను రక్షించటం, క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించటం, ప్రమాద స్థాయిని తగ్గించటంతో పాటు పూర్తిగా నివారించటం వంటి అంశాలపై మాక్ డ్రిల్‌లో ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు.

పేలకుండా ఉండే బాంబులను గుర్తించి వాటని నిరీర్యం చేయటం, మంట లు పెరిగి పోవటానికి కారణమయ్యే కెమికల్స్ వాటిని తొలగించటం, కెమికల్ బ్లాస్ట్ అయినప్పుడు విడుదలయ్యే వాయు కాలు ష్య సాంద్రతను బట్టి అత్యవసరమైన, అవసరమైన మేరకు పరిస్థితులకు అనుగుణంగా సహజమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ఎన్‌డిఆర్‌ఎఫ్ చర్యల గురించి ఆధికారి గౌతం కుమార్ స్పష్టం చేసారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు వేగంగా స్పందిస్తూ క్షతగాత్రులకు అవసరమైన ప్రత్యేక కిట్స్, మాస్కులు, డ్రెస్, గ్లౌజులువంటివి అందిస్తూ ఆస్పత్రికి తరలించాల్సి వస్తుందన్నారు. ఈ మాక్‌డ్రిల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి జిల్లా అధికారుల హాజరు తప్పనిసరి

### కలెక్టర్ దీపక్‌తివారీ

**ప్రజాపక్షం/వికారాబాద్ః** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ దీపక్‌తివారి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతలనుండి ప్రజావాణికి 151 దరఖాస్తులుస్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసమస్యలు, ఆసరా పెన్షన్లు, రేషన్‌కార్డులు, గృహనిర్మాణం, వ్యవసాయం ఉపాధి, భూసర్వే తదితర విషయలపై ప్రజలు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు వెంకటచారీ ఉమశంకర్ ప్రసాద్, జెడ్పిసీఇఓసుధీర్, తదితరులు పాల్గొన్నారు.

**18–23వరకు పర్యాటక వారోత్సవాలు ,క్రీడా యువజన వారోత్సవాల పోస్టర్‌ను విడుదల :** ఈనెల 18నుండి 23వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యాటక, క్రీడ యువజన వారోత్సవాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆవిష్కరించారు.

**దౌల్తాబాద్ వరి కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీః** కొడంగల్ నియోజకవ్గంలోని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పిఎసిఎస్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దీపక్‌తివారీ ,జిల్లా ఎస్‌పి స్నేహమెహ్రా ,తాండూర్ అర్‌డిఓ అనితలతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం ప్రైవేట్ రైస్ మిల్లును తనిఖీ చేశారు. క్వింటాలు ఆరు కిలలో చొప్పున తరుగు తీస్తున్నారని అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు.

## సిఎస్ఐఆర్-ఐఐసిటి నియామక పరీక్షలో భారీ మాల్‌ప్రాక్టీస్ రాకెట్ బట్టబయలు

**ప్రజాపక్షం/ఉప్పల్ః** నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని స్నేహపురి కాలనీలో ఉన్న సెయింట్ పాయిస్ ఎక్స్ డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన సీఎస్ఐఆర్ ఐఐసీటీ మల్టీ టాస్కింగ్ స్టాఫ్ నియామక పరీక్షలో భారీ మాల్‌ప్రాక్టీస్ రాకెట్‌ను నాచారం పోలీసులు బట్టబయలు చేశారు. ఇన్స్పెక్టర్ ధనంజయ తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటనలో మొత్తం 12 మంది అభ్యర్థులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రహస్య ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. సిఎస్ఐఆర్ ఐఐసిటి లో 8 మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టుల భర్తీకోసం నిర్వహించిన పోటి పరీక్షకు మొత్తం 865 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షల సమయంలో రిక్రూట్‌మెంట్ విభాగం అధికారులు గదులను తనిఖీ చేస్తుండగా కొందరు అభ్యర్థులు అనుమానాస్పదంగా ప్రవర్తిస్తున్నట్లు గుర్తించారు. మొదట మందీప్ అనే అభ్యర్థి వద్ద మైక్రో స్పై ఇయర్‌ఫోన్, రహస్య కమ్యూనికేషన్ పరికరాలు బయటపడగా, అనంతరం మరో అభ్యర్థి రామ్‌కేష్ వద్ద షర్ట్ బటన్ ప్రాంతంలో దాచిన మార్పు చేసిన శాంసంగ్ మొబైల్ ఫోన్ గుర్తించారు. విచారణలో ప్రశ్నాపత్రాలను స్కాన్ చేసి బయట ఉన్న హ్యాండ్లర్లకు పంపించి, వారి నుంచి సమాధానాలు స్వీకరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రామ్ మెహర్ అనే వ్యక్తితో పాటు మరికొందరు బయట నుంచి సమాధానాలు పంపిస్తున్నట్లు సమాచారం లభించింది. అనంతర తనిఖీల్లో మరో 10మంది అభ్యర్థులు కూడా మైక్రో ఇయర్‌ఫోన్లు, జిఎస్ఎం కమ్యూనికేషన్ పరికరా లు, స్పై గాడ్జెట్లతో పట్టుబడ్డారు. పోలీసుల దర్యాప్తులో ఈ మాల్‌ప్రాక్టీస్‌కు అంతర్రాష్ట్ర స్థాయిలో నెట్‌వర్క్ పనిచేస్తున్న ట్లు వెల్లడైంది. అరెస్ట్ అయిన వారిలో ఎక్కువ మంది హర్యా నా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందినవారని, వారు హర్యానాలోని మైండ్ క్యూ టైపింగ్ అనే సంస్థలో ప్రత్యేక శిక్షణ పొందినట్లు విచారణలో ఒప్పుకున్నారు.ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి అభ్యర్థుల నుంచి రూ.1 లక్ష నుంచి రూ. 8లక్షల వరకు వసూలు చేసినట్లు కూడా సమాచారం. అభ్యర్థుల వద్ద నుంచి మైక్రో, నానో ఇయర్‌ఫోన్లు, స్పై జీఎస్ఎం డ్యూయల్ సిమ్ పరికరాలు, మార్పు చేసిన మొబైల్ ఫోన్లు, రహస్య కమ్యూనికేషన్ గాడ్జెట్లు, సిమ్ ఆధారిత స్పై పరికరాలు, ప్రయాణ పత్రాలు, ఇండిగో విమాన టిక్కెట్లు తదితర వస్తువులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని అన్నారు. ఇతర నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. కేసు మల్కాజిగిరి కమిషనరేట్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు పరీక్షా నిర్వహణ సంస్థలకు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల్లో కఠిన తనిఖీలు, సిసిటివి పర్యవేక్షణ, ఎలక్ట్రానిక్ పరికరాల స్కానింగ్ వంటి భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.



## ధాన్యం విక్రయ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నిరీక్షణ

**ప్రజాపక్షం/వికారాబాద్ః** ధాన్యం కొనుగోళ్లు నత్తనడకనసాగుతున్నాయి. జిల్లాలో దాదాపు 93 వేల ఎకరాల్లో వరి సాగుచేయగా 2.25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తుంది. ఇందులో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వస్తుందని భావిస్తున్నారు. ఇప్పటివరకు 13వేల మెట్రిక్ టన్నుల వడ్లే కొనుగోలు చేశారు. వీటికి సంబంధించి రూ.28కోట్ల రైతులకు చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు పదిశాతం డబ్బులు మాత్రమే ఖాతాల్లో జమ చేశారు. ధాన్యం కొనుగోళ్లకు సక్రమంగా స్థలాలు లేకపోవటం అధికారులకు తలనొప్పిగా మారింది. గతంలో 60వేల



ఎకరాల్లో వరి సాగైన సమయంలో 167 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా ఈసారి వాటిని125కు కుదించడం శోచనీయం అయితే 125 ఏర్పాటు చేసినప్పటికి ప్రస్తుతం 25 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈనెలాఖరు వరకు ధాన్యం కొనుగోళ్ల పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది యాసంగి సీజన్‌లో93వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేయగా ఎకరానికి సగటు 20నుండి 25 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఈ లెక్కన జిల్లాలో 2.25 లక్షల మెట్రిక్ టన్నులపంట దిగుబడి రానుంది, అయితే కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబెట్టుకునేందుకు ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాల లేనిపోని కొర్రీలతో చాలామంది రైతులు వ్యవసాయ మార్కెట్లు, దళారులకు వడ్లను విక్రయిస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నప్పటికి సాంకేతిక పరమైన సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. కల్లాల్లో ధాన్యం ఆరబెట్టుకుని విక్రయించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో అకాల వర్షాలు, వడగండ్లు రైతన్నను వణికిస్తున్నాయి. తేమ, తాలు పేరుతో నిర్వాహకులు తిప్పిపంపడంతో కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి, సమస్యలు రాకుండా వడ్లు కొనుగోలు నిర్వహిస్తాం, తాలు తరుగు, తేమ, మట్టి పిల్లల శాతం ఎంత ఉండాలనే విషయంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవగాహన కల్పించాం అని జిల్లా సివిల్ సప్లై డిఎం. మోహన్‌కృష్ణ తెలిపారు.



## కోతినార్ చెరువు కట్ట ఆక్రమణపై గ్రామస్తుల ఆందోళన

**ప్రజాపక్షం/దుండిగల్ :** అక్రమ నిర్మాణదారులకు అధికారులు అండగా నిలుస్తుండటంతో బడా నిర్మాణ సంస్థలు బరితెగిస్తున్నాయి. చెరువు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్‌లను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికారులు పట్టిచుకోపడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల అండతో బడా నిర్మాణ సంస్థలు బరి తెగిస్తున్నాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. దుండిగల్ సర్కిల్ పరిధిలోని గాగిల్లపూర్ కోతినార్ చెరువు కరకట్ట పరిస్థితి ప్రమాదకరంగా మారింది,నిర్మాణాలు చేపట్టాలంటే చెరువు క్షరకట్ట నుండి 9 మీటర్ల వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదు. గాగిల్లపూర్ కోతినార్ చెరువు కట్ట కింద సీఎర్రా పేరుతో 11 ఎకరాలలో విల్లాలు నిర్మిస్తున్న కసా గ్రాండ్ బడా నిర్మాణ సంస్థ కరకట్టను ను తవ్వి ఏకంగా రిటైన్ వాల్ నిర్మిస్తున్న ఐరిగేషన్, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడం లేదంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలతో కరకట్ట పరిస్థితి ప్రమాదకరంగా మారడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాగిల్లపూర్ కోతినార చెరువు విస్తీర్ణం 42 ఎకరాలు బఫర్ జోన్‌లో సుమారు ఏడు ఎకరాలు అక్రమంగా నిర్మించి ఇటుకల బట్టీల ఏర్పాటు చేయడం, దుండిగల్ వైపు ఓ నిర్మాణ సంస్థ బఫర్ జోన్ ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో 42 ఎకరాల చేరువు కాస్త 35 ఎకరాకు చేరింది, గాగిల్లపూర్ కు ప్రధాన జలాసయంతోపాటు అనేకమంది రైతులు కట్ట కింద పంటలుపండిస్తూ జీవనోపాధి సాగిస్తున్నారు, కాగా కాసా గ్రాండ్ నిర్మాణ సంస్థ కట్టను తవ్వి నిర్మాణ సంస్థ కోసం రిటైన్ వాల్ నిర్మిస్తుండడంతో కరకట్ట పరిస్థితి ప్రమాదకరంగా మారింది.

అక్రమమని తేలితే చర్యలు చేపడుతామని ఎమ్మార్వో ఎన్.రాజేశ్వర్ రెడ్డి గాగిల్లపూర్ అన్నారు.కోతినార్ చెరువు కరకట్టను తవ్వు కాసా గ్రాండ్ నిర్మాణ సంస్థ రిటైన్ వాల్ నిర్మాణంపై దుండిగల్‌గండిమైసమ్మ ఎమ్మార్వో ఎన్.రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కరకట్ట తవ్వి అక్రమ నిర్మాణం చేపడుతున్నట్లు తమ దృష్టిలో లేదన్నాడు. ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందజేశామని త్వరలో చర్యలు చేపడతామన్నారు.



## నిరుపేద ప్రజలకు నిస్వార్ధంగా సేవలందిస్తా

### కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశ్ ముదిరాజ్

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** నిరంతరం నిరుపేద ప్రజలకు నిస్వార్థంగా సేవలను అందిస్తానని రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేశ్ ముదిరాజ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లిలో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేశ్ ముదిరాజ్ పుట్టిన రోజు వేడుకలను నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానుల మధ్య జరుపుకున్నారు. మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్, మాజీ ఎంపిటిసి నందిగామ సత్యనారాయణ, మాజీ వార్డు సభ్యులు మహేందర్, పూజారి, అశోక్ కుమార్, నాయకులు సతీశ్, ప్రవీన్, ఖాదర్‌లతో పాటు వివిద ప్రాంతాల నుండి పెద్దఎత్తున నాయకులు, యువకులు తరలివచ్చి కాసాని వీరేశ్‌ని గజమాలలు, శాలువాలతో సన్మానించి పూలమొక్కలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా కాసాని వీరేశ్ మాట్లాడుతూ తనపై ఇంతగా అభిమానం చూపిస్తున్న ప్రతిఒక్కరికి కృతజ్ఞతలను తెలిపారు. తన జీవితం మొత్తం పేద ప్రజల అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారానికి అంకితం చేస్తానని, పేద కబడ్డీ క్రీడాకారులకు సొంత ఖర్చులతో శిక్షణ అందించి రాష్ట్ర, దేశ స్థాయికి ఎదిగేలా కృషి చేస్తానని అన్నారు. ఎల్లప్పుడు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్ట, సుఖాలలో పాలుపంచుకుంటూ సేవలందిస్తానని పేర్కొన్నారు

## 17కేజీల గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/వికారాబాద్ :** జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో అనుమానిత బ్యాగ్ ను వికారాబాద్ డిటిపి బృందం, ఈగిల్‌బృందం, జిపిఆర్, ఆర్‌పిఎప్, ఎస్‌ఎచ్‌ఒ బృందం పట్టుకున్నారు. అందులో 10ప్యాకెట్లు లభించాయి. మొత్తం 17.145కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకొని సిఐకి అప్పగించడం జరిగిందన్నారు.

‘ రామ్ చరణ్ హీరోగా బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మించిన చిత్రం పెద్ది. ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ’

# రీల్



## జొన్నవిత్తుల దర్శకత్వంలో ‘లలిత’

తెలుగు గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం లలిత. ఈ సినిమాను కాస్మిక్ పవర్ క్రియేట్స్ ఎల్.ఎల్.పి బ్యానర్‌పై పి.సుధీర్ రాజు, డి.వైష్ణవి నేహా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో నందిని హీరోయిన్‌గా, అభిలాష్ పీలా, అఖిల్ వివాన్ హీరోలుగా పరిచయమవుతున్నారు. లలిత చిత్రానికి సంగీతాన్ని మ్యూజికల్ డ్యుయో మణి, నాగరాజు అందిస్తున్నారు. నాగరాజు ప్రముఖ వేణువాదకుడు కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళారత్న వేణుగాన వి.శారద పురస్కారాలు అందుకోవడం విశేషం. లలిత చిత్రంలో రఘు బాబు, పృథ్వీ రాజ్, తాగుబోతు రమేష్ ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. తన విశ్వాసం, వ్యక్తిత్వం కోసం నిలబడే ఓ మహిళ కథగా రూపొందుతున్న ఈ సామాజిక నేపథ్య చిత్రానికి గర్ల్‌ఫ్రెండ్ అంటే బానిస కాదు అనే క్యాప్షన్ ఆసక్తి కలిగిస్తోంది. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని డీటెయిల్స్ మేకర్స్ వెల్లడించనున్నారు. నందిని, అభిలాష్, అఖిల్ వివాన్, రఘు బాబు, పృథ్వీ రాజ్, తాగుబోతు రమేష్, డీడీ శ్రీనివాస్, వి. ఝాన్సీ మేఘనా, సురేష్ దామరపల్లి, శ్రీవాణి త్రిపురనేని, జయశ్రీ రాచకొండ, మహేంద్రనాథ్, కిరణ్ కళ్యాణ్ కొండ, తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ నాని తంగేటి, కొరియోగ్రాఫర్ శ్రేష్టి వర్మ, మ్యూజిక్ మణి, నాగ రాజు, డిఒపి టి.సురేంద్ర రెడ్డి, ఎడిటర్ కె.రమేష్ , సహా నిర్మాతలు టి.సాయి చైతన్య, పి. గోపి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కొల్లి రామ గోపాల్ చౌదరి, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వం జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు.

## ‘రీంగారా.. రీంగారా’ పాట ఆవిష్కరణ



విజయ్ ఆంటోని హీరోగా శశి దర్శకత్వంలో వచ్చిన ‘బిచ్చగాడు’ ఎవర్ గ్రీన్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇక ఇన్నేళ్ల తరువాత మళ్లీ ‘బిచ్చగాడు’ మ్యాజిక్ రిపీట్ చేసేందుకు ‘వంద దేవుళ్ళు’ అనే సినిమాతో విజయ్ ఆంటోనీ, శశి ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రలని పోషించారు. మదర్ సెంటిమెంట్‌తో సాగే ‘అమ్మ అమ్మేగా’ అనే పాట అందరినీ కదిలించింది. ఇక ఇప్పుడు ఒక రొమాంటిక్, మెలోడీ గీతాన్ని రిలీజ్ చేశారు. ఈ పాటలో లిజమోల్ జోస్, అజయ్ ధీషాన్ జంట ఆకట్టుకుంటోంది. ‘రీంగారా’ అంటూ సాగే ఈ పాటను భాష్య శ్రీ ఎంతో అద్భుతంగా రాశారు. ఆయన సాహిత్యం ఎంతో వినసొంపుగా ఉంది. బాలాజీ శ్రీరామ్ బాణీ ఎంతో శ్రావ్యంగా ఉంది. సంతోష్ హరిహరణ్, మానసి జి కణ్ణన్ ఆలపించిన ఈ పాట అందరినీ ఆకట్టుకునేలా ఉంది.ఈ సినిమాకి ఎస్. బి.దర్శన్ కిర్లోష్ కెమెరామెన్‌గా, బాలాజీ శ్రీరామ్ సంగీత దర్శకుడిగా పని చేశారు. హరిష్ యువరాజ్ ఎడిటర్‌గా, భాష్య శ్రీ డైలాగ్ రైటర్‌గా వర్క్ చేశారు. ఈ మూవీని సమ్మర్ కానుకగా గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

## ‘సుధీర్ జోకర్’గా సుడిగాలి సుధీర్



సుడిగాలి సుధీర్ హీరోగా ‘సుధీర్ జోకర్’ అనే కొత్త చిత్రం రాబోతోంది. బిగ్ బాస్ ఫేమ్ అయేషా ఈ చిత్రంతో హీరోయిన్‌గా పరిచయం అవ్వబోతుంది. ఈ చిత్రంలో అభిరామి, మురళీ శర్మ, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, విష్ణు ఓయ్, మురళీధర్ గౌడ్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని విజయ్ దొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మిస్తున్నారు. పీఎస్ సునీల్ పుప్పాల దర్శకత్వం వహిస్తున్నారు. హీరో సుడిగాలి సుధీర్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ ఈ రోజు సుధీర్ జోకర్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఈ రోజు రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో ప్లేయింగ్ కార్డ్స్‌తో ఉన్న సుడిగాలి సుధీర్ ఆకట్టుకుంటున్నారు. రేపు ఈ సినిమా బాంగర్ రిలీజ్‌తో పాటు ఫ్యాన్స్‌తో ఇంటరాక్షన్ కూడా జరగబోతోంది. కంప్లీట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా సుధీర్ జోకర్ సినిమా రూపొందుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని డీటెయిల్స్ మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు. సుడిగాలి సుధీర్, అయేషా, అభిరామి, మురళీ శర్మ, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, విష్ణు ఓయ్, మురళీధర్ గౌడ్ తదితరులు నటిస్తున్నారు.

## బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్‌తో ‘డేవిడ్ రెడ్డి’



‘రా కింగ్’ మంచు మనోజ్ నటిస్తున్న కొత్త సినిమా ‘డేవిడ్ రెడ్డి’. ఈ సినిమాను వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్స్‌పై నల్లగంగుల వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. డైరెక్టర్ హనుమా రెడ్డి యక్కంటి రూపొందిస్తున్నారు. బ్రిటీష్ కాలం నాటి బ్యాక్ డ్రాప్‌తో ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో భారీ పాన్ ఇండియా చిత్రంగా ‘డేవిడ్ రెడ్డి’ సినిమా తెరకెక్కుతోంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడలో రూపొందుతున్న ఈ చిత్రం నుంచి ఈ నెల 20న మంచు మనోజ్ పుట్టినరోజు సందర్భంగా డేవిడ్ రెడ్డి సినిమా టీజర్‌ను రిలీజ్ చేయబోతున్నారు. అలాగే ఇప్పటిదాకా రాకింగ్ స్టార్‌గా పిలవబడుతున్న మంచు మనోజ్ ఇకపై ‘రా కింగ్’ మంచు మనోజ్ ట్యాగ్‌తో మన ముందుకు రాబోతున్నారు. బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురు నిలిచిన ఒక యోధుడి తిరుగుబాటు కథగా రూపొందుతున్న డేవిడ్ రెడ్డి చిత్రంలో మంచు మనోజ్ కొత్త అవతార్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే డేవిడ్ రెడ్డి సినిమా నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా మనోజ్ కు ఒక మంచి కమ్ బ్యాక్ అవుతుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. 1897 నుంచి 1920 మధ్య బ్రిటీష్ పాలనా కాలాన్ని నేపథ్యంగా తీసుకుని డేవిడ్ రెడ్డి సినిమాను రూపొందిస్తున్నారు. మంచు మనోజ్, మరియా ర్యాబోషాప్కా, రమ్య కృష్ణ, సముద్రఖని, అభయ్ డియోల్, కాంచన, తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మ్యూజిక్ రవి బస్రూర్, డీవోపీ ఆచార్య వేణు, ఎడిటింగ్ ఉజ్వల్ కులకర్ణి, ఆర్ట్ తాళ్లూరి కృష్ణ మోహన్, యాక్షన్ సుప్రీమ్ సుందర్, వింగ్ చున్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కొట్టు రవికుమార్, కాస్ట్యూమ్స్ మానస నున్న.

## ‘బ్లాక్ మెయిల్’ షూటింగ్ షురూ

వరుణ్ సందేశ్, జెమిని సురేష్ ప్రధాన పాత్రలలో హనుమాన్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌పై అవినాష్ కూనపరెడ్డి నిర్మాతగా శ్రీనివాస్ గుండ్రెడ్డి రచన దర్శకత్వంలో ప్రారంభమైన చిత్రం బ్లాక్ మెయిల్. పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లోని ప్రసాద్‌లో ఈ చిత్ర ప్రారంభం ఘనంగా జరిగింది. పృథ్వీరాజ్, సమ్మెట గాంధీ, నాగ మహేష్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు. జి.ఎస్ చక్రవర్తి రెడ్డి సినిమాటోగ్రఫీ చేస్తున్న ఈ చిత్రానికి రాఘవేంద్ర రెడ్డి ఎడిటర్‌గా చేస్తుండగా, ఎస్.వి మల్లిక్ తేజ సంగీత దర్శకుడుగా పనిచేస్తున్నారు. ఈ చిత్ర స్క్రిప్ట్ నిర్మాతల చేతుల మీదుగా దర్శకునికి అందించగా ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట క్లాప్ కొట్టారు. సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా జెమిని సురేష్ తల్లి ఎం.వెంకట సుబ్బ లక్ష్మి మొదటి షాట్ దర్శకత్వం చేశారు. ఈ కార్యక్రమానికి నటుడు రక్షిత్ అట్లూరి, నటి శ్రీలు తదితరులు హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నటుడు వరుణ్ సందేశ్ మాట్లాడుతూ మా సినిమా బ్లాక్ మెయిల్ చిత్ర ప్రారంభానికి వచ్చిన అందరికీ థాంక్స్. నాకు దర్శకులు చాలా కాలంగా పరిచయం. ఆయన ఈ కథ చెప్పినప్పుడు మంచి కంటెంట్‌తో సినిమా వస్తుంది



అని అర్థం అయింది. నిర్మాతలకు, అతిథులకు నా థాంక్స్. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలవబోతుంది అన్నారు. ఈ ప్రారంభోత్సవంలో నటుడు జెమిని సురేష్, సంగీత దర్శకుడు మల్లిక్ తేజ, 30 ఇయర్స్ పృథ్వీ రాజ్, నటుడు నాగ మహేష్, ఏసిపి విద్యా సాగర్, నిర్మాత అవినాష్ మాట్లాడారు.

## 29న ‘త్రికాల’ విడుదల



భారతీయ సనాతన ధర్మంలో దాగి ఉన్న రహస్యాలను ఆధారంగా చేసుకుని రూపొందిన మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్ ‘త్రికాల’ మే 29న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. హీరోయిన్ శ్రద్ధదాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో మాస్టర్ ఫేమ్ మహేంద్రన్, అజయ్, సీనియర్ నటి ఆమని కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి మణి తెల్లగూటి కథ, దర్శకత్వం వహించగా, రాధిక–శ్రీనివాస్ నిర్మించారు. ఈ సినిమా నచ్చడంతో చాగంటి ప్రొడక్షన్ ఎల్.ఎల్.పి ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నది. ఈ సందర్భంగా దర్శకుడు మణి తెల్లగూటి మాట్లాడుతూ ప్రపంచంపై చీకటి కమ్ముకున్న సమయంలో వెలుగుగా అవతరించే శక్తి చుట్టూ ‘త్రికాల’ కథ తిరుగుతుంది. భారతీయ సనాతన ధర్మంలో దాగి ఉన్న కొన్ని ఆధ్యాత్మిక రహస్యాలను థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో మిళితం చేసి తెరకెక్కించాం. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రేక్షకులకు ‘త్రికాల’ ఒక కొత్త అనుభూతిని అందిస్తుందనే నమ్మకం ఉంది అని తెలిపారు. హిందీ శాటిలైట్ హక్కులతో పాటు డబ్బింగ్ రైట్స్ ఫ్యాన్స్ రేటుకు అమ్ముడుపోయింది. అనంతరం ‘గుంటూరు టాకీస్’, ‘ఏక్ మినీ కథ’, ‘డిక్టేటర్’, ‘నాగవల్లి’ వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు ‘త్రికాల’తో మరోసారి విభిన్నమైన పాత్రలో కనిపించబోతోంది.

## వేసవిలో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



### అధికారులను ఆదేశించిన రైల్వే జిఎం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎండాకాలం నేపథ్యంలో రైల్వే భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అగ్నిప్రమాదాల నివారణ, ట్రాక్ భద్రత, రోలింగ్ స్టాక్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో ఆదివారం నిర్వహించిన భద్రతా సమీక్ష సమావేశంలో జనరల్ మేనేజర్ జోన్ పరిధిలోని రైళ్ల నిర్వహణ, భద్రతా చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాష్‌తో పాటు వివిధ విభాగాల ప్రధానాధికారులు పాల్గొన్నారు. విజయవాడ, గుంతకల్, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్ డివిజన్ల డీఆర్‌ఎంలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వేసవి కాలంలో చేపట్టాల్సిన జాగ్రత్తలను సమీక్షించిన సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, అగ్నిప్రమాదాల నివారణ చర్యలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. రైల్వే సిబ్బందికి తరచూ అవగాహన కల్పిస్తూ ఫైర్ సేఫ్టీ నిబంధనలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఫైర్ అండ స్మోక్ డిటెక్షన్ వ్యవస్థల నిర్వహణను పటిష్టం చేయాలని, ట్రాక్ పక్కన గస్తీని మరింత బలోపేతం చేసి అగ్నిప్రమాదాలు జరగకుండా చూడాలని చెప్పారు.రోలింగ్ స్టాక్ భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించిన జనరల్ మేనేజర్, బల్క్ మెటీరియల్స్ లోడింగ్ సమయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అసమాన లోడింగ్‌కు అవకాశం ఇవ్వవద్దని ఆదేశించారు. పాయింట్లు, క్రాసింగ్‌ల నిర్వహణలో కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాక్ భద్రతకు సంబంధించి కేబుల్ డ్యామేజీలు, ట్రెస్పాసింగ్ ఘటనలు, బ్యారికేడింగ్ పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, యార్డ్ రీమోడలింగ్, సిగ్నల్ అప్‌గ్రేడేషన్, వంతెనలపై మార్గాల నిర్మాణం వంటి మౌలిక వసతుల పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ‘పాలక’ గ్రహణం! (మొదటి పేజీ తరువాయి)

భక్తులు క్యూలైన్లలో అల్లాడిపోతున్నా, శాశ్వత నీడ, మంచినీటి సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఒక స్వతంత్ర బోర్డు ఉంటే స్థానికంగా తక్షణ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండేదని, కేవలం అధికారుల పాలన వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని భక్తులు వాపోతున్నారు. సిపిఐ సర్వేలో 140 సమస్యలు!ఇటీవల యాదగిరిగుట్ట పరిసర, ఆలయ పరిధిలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోదా శ్రీరాములు ఆధ్వర్యంలో ఒక బృందం ప్రత్యేకంగా సర్వే నిర్వహించింది. భక్తులు, స్థానికులు ఎదుర్కొంటున్న దాదాపు 140 ప్రధాన సమస్యలను వెలికితీసి, వాటిపై ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేసింది. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఐలయ్య, దేవస్థానం కార్యనిర్వాహణ అధికారికి అందజేసినప్పటికీ, ఇప్పటివరకు వాటిలో ఏ ఒక్క సమస్య కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం గమనార్హం.

**ఈనెల 23న సీఎం రాక.. నెరవేరేనా భక్తుల ఆకాంక్ష?**

ఈనెల 23వ తేదీన యాదగిరిగుట్టలో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన ‘వేద పాఠశాల’ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేస్తున్నారు. సీఎం రాకను పురస్కరించుకుని యాదగిరిగుట్ట దేవస్థానం పాలకమండలి ఏర్పాటు అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు తిరుమల తరహా సౌకర్యాలు కలగాలన్నా, యాదగిరిగుట్ట సర్వతోముఖాభివృద్ధి చెందాలన్నా తక్షణమే శక్తివంతమైన పాలకమండలిని ప్రకటించాలని భక్తులు, స్థానికులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. మరి ఈ పర్యటనలోనైనా సీఎం రేవంత్ రెడ్డి ‘యాదగిరి గుట్ట బోర్డు’పై స్పష్టమైన ప్రకటన చేస్తారో లేదో చూడాలి.

# 25న ప్రజా కళాకారుల ప్రదర్శన, బహిరంగ సభ

### తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నిరంతరం పాటలతో ప్ర జలను చైతన్యం చేస్తున్న తెలంగాణ ప్రజా నాట్యమండలి 4వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈ నెల 25న హైదరాబాద్‌లో ప్రజా కళాకారుల కళారూపా ల ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా తెలిపారు. హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్‌లో సోమవారం పి.నళిని అధ్యక్షత జరిగిన హైదరాబాద్ జిల్లా 4వ మహాసభలో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా పల్లె నర్సింహా మాట్లాడుతూ ‘కళ కళ కోసం కాదు. కళ ప్రజల కోసం, ప్రజా చైతన్యం కో సం’ అని మొట్టమొదట నినదించిన తెలంగాణ ప్రజానాట్యమండలి 4వ రాష్ట్ర మహా సభలు ఈనెల 25, 26 తేదీలలో హైదరాబాద్‌లో ఘనంగా జరగనున్నాయని, ఈ సభలను జయప్రదం చేయాలని పి లుపు నిచ్చారు. నాడు దేశంలోని కళాకారులందరి సమీకరించి కళారూపాలద్వారా స్వాతంత్రోద్యమం లో, వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో, నేటి తెలంగాణ పోరాటంలో పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేసిందన్నారు. పజానాట్యమండలి తెలుగు సాంస్కృతిక రంగంలో తనదైన శైలి, ఒక మలుపు తీసుకొచ్చిందని, కళ ప్రజల కోసం అనే తన ఆశయాన్ని వివిధ కళారూపాలకు, నిత్య జీవిత సమస్యలను, ఇతివృతాలుగా చేసి ప్రజలను చైతన్యవంతం చేసిందని తెలిపారు. ఆ క్రమంలోనే మా భూమి, ముందడుగు, పరివర్తన, సామాజిక తెలంగాణ మొదలగు నాటకాలు జీవ కళైన జానపదాలను నూతన ఇతివృత్తాలతో జనరంజకంగా చేసి ప్రదర్శనలు ఇవ్వడం ఫలితమే నేటి వెలుగు లో ఉన్న బుర్రకథ, ఒగ్గుకథ, పల్లె సుద్దులు, వీధి నాటకాలు మొదలగు కళారూపాలు వెలికితీసిందని చెప్పారు. చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని తన కళారూపాల ద్వారా నీడలా పని చేసిందని. తెల ంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనీ కళాలు గళాలు తమ వీపు పై లాఠీ దెబ్బలు, డప్పు చప్పుళ్లుగా చేసి ప్రజల ఉత్తేజపరచి చైతన్యవంతులుగా చేసిందని, అంతటి మహోత్తర తెలంగాణ ప్రజానాట్యమండలి 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో సిపిఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, పి.సైదులు, టి.కొమురెల్లి బాబు, టి.అరుణ్ , అనిల్, వరకల యాదయ్య, వెంకటేష్, వెంకటమ్మ, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.




## బెయిలే రూల్...
(మొదటి పేజీ తరువాయి)

నిందితులపై ఉన్నాయి. యుఎపిఎ చట్టంలోని సెక్షన్ 43డి (5) ప్రకారం బెయిల్ మంజూరుకు కఠిన పరిమితులు ఉంటాయి. అయితే ఈ సెక్షన్‌ను ఆధారంగా చేసుకుని ఎవరినైనా నిరవధికంగా జైలులో ఉంచడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 22ల ప్రకారం వ్యక్తిగత స్వేచ్ఛ, న్యాయపరమైన హక్కులు రక్షించబడాలని పేర్కొంది. బెయిల్ రూల్ జైలు మినహాయింపు అనేది రాజ్యాంగ సూత్రం. ‘నిర్దోషిత్వ భావన ప్రతి నాగరిక సమాజానికి మూలస్తంభం. యుఎపిఎ కేసుల్లో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది’ అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే కేసు పరిస్థితులను బట్టి అవసరమైతే బెయిల్‌ని రాకరించే అవకాశం కూడా ఉందని స్పష్టం చేసింది.

**కెఎ నజీబ్ తీర్పు బైండింగ్**

2021లో వచ్చిన కెఎ నజీబ్ తీర్పును సుప్రీం కోర్టు మరోసారి ప్రస్తావించింది. విచారణలో అధిక ఆలస్యం జరిగితే యుఎపిఎ కేసుల్లో కూడా బెయిల్ మంజూరు చేయవచ్చని ఆ తీర్పులో పేర్కొన్న సంగతి తెలిసిందే. అదే తీర్పు దేశవ్యాప్తంగా అన్ని కోర్టులకు బైండింగ్ అని తాజా తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మాత్రమే కాకుండా సుప్రీంకోర్టు చిన్న బెంచ్‌లు కూడా ఆ తీర్పును పక్కన పెట్టలేవని పేర్కొంది. ఈ సందర్భంగా ఢిల్లీ అల్లర్ల కేసుకు సంబంధించిన గల్ఫిషా ఫాతిమా కేసులో వచ్చిన తీర్పుపై కూడా ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఆ తీర్పులో కేఎ నజీబ్ నిర్ణయాన్ని సరైన రీతిలో అనుసరించలేదని వ్యాఖ్యానించింది.

## పోరుకు క్యూబన్లు సిద్ధం
(మొదటి పేజీ తరువాయి)

ముగిసినట్టే, సైనిక జోక్యానికి క్యూబా రంగం సిద్ధం చేస్తుంది, మా ప్రాణాలనైనా పణంగా పెడతాం, త్యాగాలు చేస్తామని క్యూబన్ అధికారులు నాతో చెప్పారు'' అని సిఎన్‌ఎన్ వ్యాసకర్త పాట్రిక్ ఓప్‌మాన్ తన నివేదికలో పేర్కొన్నారు.

‘‘మేం సిద్ధంగా ఉన్నాం'' అని మే డే రోజు ప్రసంగంలో క్యూబా అధ్యక్షుడు మిగ్యుల్‌డయాజ్ కానెల్ ప్రకటించారు. నే ను నా కుటుంబ సభ్యులతో పంచుకున్న అభిప్రాయాల మేర కు ప్రగాఢ విశ్వాసంతో చెబుతున్నానని కానెల్ ఆనాడు ప్రకటించారు. గడచిన గురువారం సిఐఎ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ అమెరికా అధికారిక విమానంలో క్యూబాలో పర్యటించారు. గురువారం హవానాలో రౌల్ కాస్ట్రో మనవడు రౌలిటో రోడ్రిగ్జ్ కాస్ట్రోతో సహా క్యూబా అధికారులతో సమావేశమయ్యారు. ఇది క్యూబన్ ప్రజలను ఆశ్చర్యపరచింది. ఆ తర్వాతే రౌల్ కాస్ట్రోపై అభియోగాలు మోపుతున్నారని వార్తలు రావడం ప్రారంభమైంది. ఇప్పటివరకూ క్యూబాను ఆర్థికంగా ట్రంప్ దిగ్బంధనం చేశారు. ఇరాన్‌ను కూడా హోర్ముజ్‌లో అదేవిధం గా దిగ్బంధనం చేశా రు. చమురు సరఫరాలు లేకుండా లొంగదీసుకునే వ్యూహం క్యూబాపై ట్రంప్ అమలు చేస్తున్నారు. ఇ ప్పుడు దిగ్బంధనం దశ దాటి అమెరికా–క్యూబా మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. బా హాటంగా వెనిజులాలో అనుసరించిన దారుణమైన కిడ్నాప్ చ ర్యలకు ట్రంప్ క్యూబాలో సిద్ధపడితే ప్రాణత్యాగాలకు, పోరాటానికి సిద్ధంగా ఉన్నామని క్యూబన్ అధికారులు ప్రకటించా రు. రౌల్ కాస్ట్రోపై అభియోగపత్రం మోపితే అమెరికా న్యాయశాఖ అభియోగాలను గ్రాండ్ జ్యూరీ ఇంకా ఆమోదించాల్సి ఉంది. ఫైడెల్ కాస్ట్రో మరణించిన తర్వాత తమ్ముడు రౌల్‌కాస్ట్రో క్యూబా దేశాధ్యక్షపదవి,పార్టీ పదవీ బాధ్యతలు చేపట్టి 15 సంవత్సరాలు పాలించారు. 2021లో పదవి నుండి వైదొలగారు.1959 నుండి 2008 వరకూ ఆయన క్యూబా సాయుధబలగాల మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. క్యూబా అత్యున్నత నిర్ణయాత్మక విభాగం కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ క్యూబా పొలిట్‌బ్యూరోలో 1965 నుండి 2021 వరకూ ఆయన సభ్యుడుగా కొనసాగారు.

## వర్షాలు... వడగాలులు
(మొదటి పేజీ తరువాయి)

మేడ్చల్‌మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల తదితర జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందన్నారు. ఇక మరోవైపు రాష్ట్రంలో ఎండల తీవ్రత కూడా పెరగనుంది. రాబోయే మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, ఖమ్మం, పెద్దపల్లి, కరీంనగర్, నల్లగొండ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కొమురంభీం, మంచిర్యాల, నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో కొన్ని రోజులు 44 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందన్నారు. వడగాలుల సమయంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, తగినంత నీరు తాగాలని, తేలిక పాటి దుస్తులు ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఉరుములు, మెరుపుల సమయంలో చెట్ల కింద నిలబడవద్దని హెచ్చరించారు.

## విపత్తు రక్షణ వ్యవస్థ బలోపేతం
(మొదటి పేజీ తరువాయి)

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

విపత్తుల సమయంలో మొదటి గంటను ‘గోల్డెన్ అవర్’గా పరిగణించాలి..

నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా అధికారులు మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని మంత్రి అన్నారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాల సమయంలో వేగవంతమైన స్పందన, శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత అత్యంత కీలకమన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో మొదటి గంటను ‘గోల్డెన్ అవర్’గా పరిగణించాలని మంత్రి సూచించారు. ఆ సమయంలో సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న ఆధునిక పరికరాలను వినియోగించి, ప్రజలకు తక్షణ సేవలు అందించాలని సూచించారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ఆలస్యం చేయకుండా ఘటనాస్థలికి చేరుకుని వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.

1908 హైదరాబాద్ మహావరదలు, ఇటీవలి గోదావరి కృష్ణా వరదలను ప్రస్తావిస్తూ విపత్తుల విషయంలో అప్రమత్తత ఎంత అవసరమో చరిత్ర చెబుతోందన్నారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుండగా, పట్టణాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు.

ముందస్తు సన్నద్ధతతోనే మాక్ డ్రిల్స్..

మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనలు కేవలం ముందస్తు సన్నద్ధతలో భాగంగా చేపడుతున్న మాక్ డ్రిల్లేనని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని తెలిపారు. మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా బాధ్యతాయుతమైన, నిజమైన సమాచారం మాత్రమే ప్రజలకు చేరాలని కోరారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే ఆధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్లను ప్రత్యేక బృందాలు ప్రదర్శించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి, రెస్క్యూ కార్యకలాపాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ డిజి విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డిఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్ సుధీర్ బెల్‌తో పాటు పోలీస్, ఫైర్, ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జిహెచ్‌ఎంసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com